సాహితీ గవాక్షం ... ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

8-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 308, పేజీలు : 10+6 వెల : 6.50

**పూతలపట్టు వద్ద ట్రాక్టర్ బోల్తా ఆరుగురు మృతి, 19మందికి గాయాలు** 2లో

**రాష్ట్రానికి అందని కేంద్ర నిధులు!** 3లో



ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు అనంతరం అభివాదం చేస్తున్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ తదితరులు

# ఢిల్లీ 'ఆప్' దే

## కార్పొరేషన్ ఎన్నికల్లో విజయఢంకా

## 250లో134 వార్డులు కైవసం

## 103కే పరిమితమైన బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** న్యూఢిల్లీ మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ సత్తాచూపించింది. 250 స్థానాల్లో 134 స్థానాలు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అంతేకాకుండా 15 ఏళ్ల బిజెపి పాలనకు గండికొట్టింది. కాషాయం పార్టీ బిజెపికి 104 స్థానాలు లభించాయి. 2017లో ఈ పార్టీకి 181 స్థానాలురాగా భారీగా ఈసారి తగ్గాయి. కాంగ్రెస్ ఈసారి కూడా ఎన్నికల్లో తన ప్రాభవం చూపించలేకపోయింది. 2017 ఎన్నికల్లోను, 2012 ఎన్నికల్లోను కూడా ఇదే తీరుచూపించింది. కాంగ్రెస్ ≫2

**గుజరాత్, హిమాచల్ ఫలితాలు నేడే** 3లో

# బిసిలకు చేయూత

## సామాజిక న్యాయానికి ప్రభుత్వం నిలువెత్తు నిదర్శనం

## 70% మేరకు పాలనలో బిసిలకు భాగస్వామ్యం

## వచ్చే ఎన్నికల్లో మారీచులకు, మంచితనానికి మధ్య పోటీ

## విజయవాడ 'జయహో బిసి' సభలో సిఎం జగన్ ఉద్వేగభరిత ప్రసంగం



బుధవారం విజయవాడలో జరిగిన జయహో బిసి సభలో అభివాదం చేస్తున్న సీఎం జగన్, హాజరైన బిసి ప్రతినిధులు, కార్యకర్తలు

**విజయవాడ,డిసెంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** బీసీలకు రాజ్యాధికారం గత ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యతను ఇవ్వలేదని, తమ ప్రభుత్వం వారికి అన్ని విధాలుగాను అండగా ఉండటమే కాకుండా సామాజిక న్యాయాన్ని అందిస్తోందని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. బుధవారం విజయవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన తరగతుల విభాగం ఆధ్వర్యంలో బీసీ జయహో మహాసభ జరిగింది. అనుహ్యాంగా బీసీ వర్గాలకు చెందిన అన్ని స్థాయిల ప్రజాప్రతిని ధులు, నామిటేడ్ పదవుల బాధ్యులతోను,బిసి వర్గాలకు చెందిన వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సభ పోటెత్తింది. అదరహో అనే రీతిలో జరిగిన జయహో బీసీ మహాసభలో సీఎం జగన్మోహనరెడ్డి ఉద్వేగభరిత ప్రసంగం చేస్తూ బీసీలంటే అణచివేత వర్గాలని గత ప్రభుత్వాలు భావించాయన్నారు.తోకలు కత్తిరిస్తాం అంటూ బీసీలను గత ప్రభుత్వ నేత బెదిరించిన ఘటనలు, ఎవ్వరు ఎస్సీలు లాగా పుట్టాలని కోరు కోరంటూ హీనంగా మాట్లాడిన చంద్రబాబు వ్యాఖ్యలు ఎన్నటికి మరిచి పోలేమన్నారు.టీడీపీహాయంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. మన పాలనలో 70శాతానికిపైగా బీసీలు భాగస్వామ్యం అయ్యారన్నారు. ఖబడ్దార్ మీ అంతు చూస్తానంటూ బీసీలను చంద్రబాబు బెదిరించడాన్నారు.బీసీలంటే ఎన్నికల ముందు అమలు కాని వాగ్దానాలతో ఆకట్టుకునే ప్రయత్నాలు గత ప్రభుత్వాలు చేసాయన్నారు. తమ ప్రభుత్వం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శన మన్నారు. మానవతావాదానికి ప్రతీకన్నారు.వచ్చే ఎన్నికల్లో నిజాయితీకి వెన్నుపోటుకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. పెత్తందారీతనానికి, ఆత్మగౌరవానికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతాయన్నారు.ఈ ఎన్నికల్లో మారీచులకు, మంచి తనానికి నడుమ పోరు సాగుతుందన్నారు.ఈ ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు 175 అసెంబ్లీ స్థానాలు సాధించి తీరుతామన్నారు. 2024 ఎన్నికలు కచ్చితంగా చం ద్రబాబుకు చివరి ఎన్నికలేనన్నారు. మనమంతా మారీచులు,పెత్తందారులతో యుద్ధం చేయకతప్పదన్నారు. చంద్రబాబు,ఆయన అనుకూల మాధ్యమాలు, బాబు దత్తపుత్రుడు ఏ సామాజిక వర్గానికి ప్రతినిధులో ఆలోచన చేయాలన్నారు. మొదటి విడత కేబినెట్‌లో 56శాతం ≫2



# సభకు ఆటంకం కలిగించొద్దు

## రాజకీయ పార్టీలకు ప్రధాని మోడీ సూచన

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** బుధవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మీడియాతో మాట్లాడుతూ జి20కి భారత్ అధ్యక్షత వహించిన వేళ ఈ సమావేశాలు జరుగుతుండడం ప్రాధాన్యమన్నారు. చర్చలు సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రధాని ప్రతిపక్షా లను కోరారు. కొత్త ఎంపిలకు సభలో అవకా శాలు కల్పించాలని అన్నారు. శీతాకాల సమా వేశాలకు నేడు తొలిరోజు. ఈ యేడాది ఆగస్టు 15తో స్వతంత్ర భారతావనికి 75 యేళ్లు పూర్త య్యాయి. ఇక మనముందు ఉన్నది ఆజాదీకా అమృత్‌కాల్. జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తున్న వేళ ఈ పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ సమావేశంలో భారత్ ఘనమైన చోటు దక్కించుకుంటోంది. మనదేశంపై అంచనాలు పెరుగుతున్నాయి.ప్రపంచవేదికలపై మన భాగస్వామ్యంపెరుగుతోంది.ఇప్పుడు జి20సదస్సుకు అధ్యక్షతవహించే అదృష్టం లభించింది. జి20కేవలం దౌత్యసమావేశం ≫2

# భారీగా లొంగుబాట్లు

## పెదబయలు దళం సభ్యురాలితో పాటు 34 మంది మిలీషియా సభ్యులు అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఎదుట లొంగుబాటు

## మావోయిస్టులు, మిలీషియా సభ్యులు లొంగిపోతే ప్రభుత్వ రాయితీలు కల్పిస్తామన్న పోలీసులు

**పాడేరు, డిసెంబరు 7,ప్రభాతవార్త:** సిపిఐ మావోయిస్టు పార్టీ పెదబయిలు ఏరియా కమిటీ చెందిన దళసభ్యురాలు కిల్లో ఇందు, అలియాస్ భారతి, గెమ్మిలి భారతితో పాటు మరో 34 మంది అర్మడ్ మిలీషియా సభ్యులు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, సిఆర్‌పిఎఫ్-198 బెటాలియన్ సెకెండ్ కమాన్డెంట్ నోవెల్‌కిశోర్ చౌదరి, సిఆర్‌పిఎఫ్ 234 బెటాలియన్ డిప్యూటీ కామెన్డెంట్ ఎడిజె రాజేష్‌తి, పాడేరు ఎఎస్పీ తుహిన్ సిన్హా వారి ఎదుట బుధవారం స్వచ్ఛంగా లొంగిపోయారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సతీష్‌కుమార్ లొంగిపోయిన దళసభ్యులు, అర్మడ్ మిలీషియా సభ్యుల వివరాలను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను వెల్లడించారు. పెదబయిలు దళం మావోయిస్టు సభ్యురాలుగా పనిచేస్తున్న కిల్లో ఇందు అలియాస్ భారతి, గెమ్మిలి భారతి పిటిజి సామాజిక వర్గానికి చెందిన ఇందు పెదబయిలు మండలం జామిగూడ పంచాయితీ బడిగూడ గ్రామానికి చెందిన వ్యక్తి. ఈమెను పెదబయిలు ఏరియా కమిటీకి చెందిన చిక్కుడు చిన్నారావు అలియాస్ సుధీర్(డిసిఎం) మిలిషియా సభ్యుడైన నాంగి కామేష్, పాంగి రింగు, పాంగి సుబ్బారావుల ప్రోద్భలంతో 2014లో మావోయిస్టు పార్టీ పెదబయిలు దళం మిలీషియా సభ్యురాలిగా మరియు జననాట్యమండలి ప్రోద్భలంతో పార్టీలో చేరారని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. దళంలో చేరినప్పటి నుంచి మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ 2017 సంవత్సరంలో సుధీర్ డిసిఎం ప్రోద్భలంతో పెదబయిలు దళం సభ్యురాలుగా చేరింది. అప్పటినుంచి ఇప్పటివరకూ పెదబయిలు దళం సుధీర్ టీమ్‌లో చురుగ్గా పనిచేస్తూ మావోయిస్టులతో కలిసి గిరిజనులను పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యలు చేయడం, పోలీసులపై ఎదురుకాల్పులు, బ్లాస్టింగ్‌లు చేయడం తదితర మావోయిస్టుల కార్యకలాపాల్లో పాల్గొంటూ వస్తున్నారని ఇందుపై రూ/- 1 లక్షల రూపాయలు రివార్డు కూడా ప్రభుత్వం ప్రకటించిందని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. 2017లో అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం బొయితిలి పంచాయితీ మద్దిగరువు గ్రామంలో కొలకాని సూర్యచంద్రబాబు, ముక్కాల కిషోర్‌లను పోలీస్ ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య చేసిన ఘటనలో పాల్గొన్నారని ఎస్పీ తెలిపారు. 2018లో ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా జోడోంబో పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన టికరపడ ప్రాంతం పోలీసులపై జరిగిన ఎదురు కాల్పుల సంఘటనలో ఇందు పాల్గొన్నారని, అలాగే పెదబయిలు మండలంలో జక్కం, ననుబారి గ్రామాల మధ్య పోలీస్ పార్టీలపై జరిపిన మందుపాతర ≫5




ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టుతో 34 మంది మిలీషియా సభ్యులు

# ఎన్ఆర్ఐ అకాడెమీ నుంచి దారి మళ్లిన నిధులు

## ఇడి అధికారిక ప్రకటన

## సోదాల్లో నగదు,పత్రాలు సీజ్ చేసినట్లు వెల్లడి

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, విజయవాడ అక్కినేని మణి మహిళా ఆస్పత్రులపైన, ఇతర సంస్థలపైన ఇటీవల నిర్వహించిన దాడుల వివరాలను బుధవారం ఈడీ అధికారికంగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. రాష్ట్రంలో పోలీసులు నమోదు చేసిన కేసుల ఆధారంగానే ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్(ఈడీ) విజయవాడ, కాకినాడ, గుంటూరు, హైదారాబాద్‌లోని ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు సంబందించిన వ్యక్తులు,ఆస్తులకు సంబంధించి సోదాలు నిర్వహించామని తెలిపారు.

ఈ దాడుల్లో కొంత నగదు,కీలక పత్రాలు సీజ్ చేసినట్లు ఈడీ తెలిపింది.పలువురు కీల వ్యక్తులకు సంబంధించిన కీలక పత్రాలు కుడా అందులో ఉన్నట్లు ఈడీ పేర్కొంది,మెడికల్ కళాశాల సీట్లును అధిక ఫీజులకు అమ్ముకోవడంతో సంపాదించిన సొము మ్మను,కోవిడ్ సమయంలో అధికంగా ఫీజులు వసూలు చేసిన డబ్బును దారి మళ్ళించినందుకు ఆధారాలున్నాయన్నారు.రియల్ ఎస్టేట్ రంగంలోకి, భవనాల నిర్మాణానికి ఇతర అవసరాలకు ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చెందిన నిధులను మళ్ళించినట్లు స్పష్టం చేసారు.ఎన్ఆర్ఐ అకాడమీ వసూళ్ళకు,ఇచ్చిన వివరాలకు ఎటువంటి పొంతన లేదన్నారు. వైద్య విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో వసూళ్ళు చేసి, లెక్కల్లో అకాడమీ చూపించిన దానికి చాలా వ్యత్యాసం ఉందని ఈడి వివరించింది.ఎంబీబీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థు చెల్లించిన మొత్తాలకు,అకౌంట్స్ బుక్స్‌లో పేర్కొన్న లెక్కలు గమనిస్తే ఎంత భారీగా నిధులు మళ్ళింపు జరిగింది స్పష్టమవుతుందని ఈడి వివరించింది. ఎన్ఆర్ఐ ఏఎస్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో మరో కంపెనీని రూపొందించి దాని ద్వారా ఎన్ఆర్ఐ సొసైటీకి చెల్లించాల్సిన నిధులను మళ్ళించినట్లు ఈడీ తెలిపింది. మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు అనుమానిస్తున్న స్థిరాస్తులకు చెందిన 53 డాక్యుమెంట్లును స్వాధీనం చేసుకున్నామని ఈడీ తెలిపింది.నిధుల మళ్ళింపుతో సంబంధం ఉన్న అనేక ఇతర నేరారోపణ ప త్రాలు, ఎలక్ట్రానిక్ పరికాలను స్వాధీనం చేసుకు న్నట్లు తన ప్రకటనలో ఈడీ వివరించింది.



# ముంచుకొస్తున్న పెనుతుఫాను

## వాయుగుండంగా మారిన అల్పపీడనం

## కోస్తాకు భారీ వర్షసూచన

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి పెను తుఫాను ప్రమాదం ముంచుకుని వస్తోందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. అతి భారీ వర్షాలు దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారినట్లు వెల్లడించింది.ఇది ఇవాళ సాయంత్రానికి మాండూస్ తుఫానుగా బలపడనుంది. దీని ప్రభావంతో ఈ నెల 8,9,10 తేదిల్లో ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు.కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాలో భారీనుంచి అతిభారీ వర్షాలు కురవ నున్నాయి. గంటకు 50నుంచి 60కిమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, మత్స్యకారులు ఈనెల 10వ తేదీ వరకు చేపల వేటకు వెళ్ళొద్దని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది. ≫2

# అనస్తీషియా అసిస్టెంట్ అనుమానాస్పద మృతి

## తిరుపతి సంకల్ప ఆస్పత్రిలో విషాదం

## డ్రగ్స్ తీసుకొని మరణించినట్లు ఆస్పత్రివర్గాల వెల్లడి

## ఆస్పత్రి యాజమాన్యమే తమ బిడ్డను చంపిందని తల్లిదండ్రుల ఆరోపణ

## కేసు నమోదు చేసిన పోలీసులు



**తిరుపతి నగరం, డిసెంబరు 7 ప్రభాతవార్త:** తిరుపతి తుడా రోడ్డులోని సంకల్ప ఆస్పత్రిలో అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో పనిచేస్తున్న అనస్తీషియా అసిస్టెంట్ అఖిల్(25) మృతి చెందాడు. డ్రగ్స్ తీసుకుని మృతి చెందినట్లు ఆ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అయితే తమ బిడ్డను ఆస్పత్రి యాజమాన్యమే చంపివేశారని మృతుడి తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.జరిగిన సంఘటనపై పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి తల్లిదండ్రులు, బంధువులు స్థానిక ప్రజలు, ఆస్పత్రి వర్గాల వివరాల మేరకు...నెల్లూరు జిల్లా వెంకటరెడ్డి పల్లికి చెందిన చిన్నయ్య కుమారుడు అఃల్(25) గత ఆరు నెలల క్రితం సంకల్ప ఆస్పత్రిలో అనస్తీషియా అసిస్టెంట్‌గా విధుల్లో చేరాడు. కుటుంబం మొత్తం అఃల్‌పై ఆధారపడి ఉండేది. మంగళవారం రాత్రి ఆస్పత్రి బాత్‌రూంలో అధిక మోతాదులు డ్రగ్స్ తీసుకుని అక్కడిక్కడే మృతి చెందాడని, తెల్లవారి జామున ఆస్పత్రి సిబ్బంది బాత్ రూమ్ తలుపులు పగలగొట్టగా అఖిల్ అప్పటికే మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అయితే తమ కుమారుడు ఎటువంటి మత్తు పదార్థాలను వాడేవాడు కాదని, ఆస్పత్రి యాజమాన్యానికి తన కుమారుడికి మధ్య జరిగిన గొడవ కారణంగా అఃల్‌ను ఆస్పత్రి యాజమాన్యమే చంపి ఉంటారని, అసలు ఆస్పత్రిలో రోజుకు కనీసం దాదాపు పది ఆపరేషన్లు ఉంటాయని, మా కుమారుడు మత్తు పదార్థాలు వాడుతుంటే ఆపరేషన్ల పేషంట్లకు ఏవిధంగా మత్తు ఇవ్వగలడో ఆస్పత్రి యాజమాన్యం సమాధానం చెప్పాలని మృతుడి తల్లిదండ్రులు, బంధువుల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు.

జరిగిన సంఘటనపై పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పత్రికి మృతదేహం తరలించారు. అఖిల్‌ది అసలు హత్యా, ఆత్మహత్యా అనేది ఇంకా తెలియ రావడం లేదు. అఖిల్ మృతి సంఘటనపై ఏది నిజం ఏది అబద్దం అనేది పోస్ట్ మార్టంలో తెలియాల్సి ఉంది.

# తిరుమలలో నకి'లీల'లు

## అధికారులకు తలనొప్పిగా మారిన టిక్కెట్ల మార్ఫింగ్ దళారులు

## రూ.300 టిక్కెట్లకు డూప్లికేట్లు

## అక్రమాలు అరికట్టేందుకు టిటిడి కఠిన చర్యలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాన్ని సామాన్యభక్తులకు సాఫీగా, సంతృప్తికరంగా కల్పించడంలో సఫలీకృతులైన తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు తరచూ దర్శనటిక్కెట్ల మార్ఫింగ్ దళారుల వ్యవహారం తలనొప్పిగా తయారైంది. రోజుకు సరాసరి 90వేలమంది భక్తులకు దేవదేవుడు గోవిందుని దర్శనం కల్పిస్తున్నారు. వీరిలో ఆర్జితసేవల భక్తులు, విఐపి బ్రేక్‌దర్శనాలు, 25వేలవరకు సమయ నిర్దేశిత సర్వదర్శనం, మరో 30వేలవరకు 300 రూపాయల ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రవేశ దర్శనాలు ఇలా అన్నిరకాలుగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు దర్శనం చేయిస్తున్నారు. ఈ దర్శనాలన్నీ పారదర్శకంగా భక్తులు టిక్కెట్లు పొందేలా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి టిటిడి వెబ్‌సైట్‌లో విడుదల చేసి ఎప్పటికప్పుడు భక్తులకు దళారుల బెడద లేకుండా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో అదనపు ఇఒగా బాధ్యతలు చేపట్టిన తరువాత విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి దళారులను గుర్తించి దాదాపు 300మందికిపైగా తిరుమలకు రానీయకుండా పటిష్టంగా చర్యలు తీసుకున్నారు. దర్శన దళారుల ఆగడాలకు చరమ గీతం పాడారు.ఆ తరువాత కొంతవరకు కొందరు అడ్డదారుల్లో సామాన్యభక్తులను 300 రూపాయలు దర్శన టిక్కెట్లు మార్ఫింగ్ చేసి , గడువు ముగిసిన టిక్కెట్లను నకిలీవి సృష్టించి వైకుంఠమ్ మార్గంలో పంపడం, అక్రమాలు వెలుగుచూడటంతో టిటిడి ఇఒగా ఏవి ధర్మారెడ్డి సీరియస్ అయ్యారు. ఈ అక్రమాలపై స్వయంగా దృష్టి పెట్టి విజిలెన్స్ వింగ్‌కు ఆదేశాలిచ్చారు. ఈ నకిలీల వ్యవహారంలో కొందరిని పట్టుకుని ఇంటికి సాగనంపడం, దళారులను అరెస్టు చేయించడం వంటి చర్యలు చేపట్టారు. గత ఆరునెలలుగా ఇలాంటి అక్రమాలు ఏవీ వెలుగుచూడలేదు. తాజాగా తమిళనాడు భక్తులను ఓ దళారి తోమాల సేవ దర్శనం చేయిస్తామని చెప్పి నమ్మించాడు. ఇందుకుగాను 60వేల రూపాయలు నగదు తీసుకుని నకిలీ తోమాల సేవా టిక్కెట్లు నాలుగు మూడురోజుల క్రిందట భక్తులకు అందజేశాడు. ఈ టిక్కెట్లతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌ద్వారా ఆలయంలోనికి వెళ్ళేందుకు వచ్చిన భక్తులను విజిలెన్స్ వింగ్ విభాగం అధికా రులు గమనించి పట్టుకున్నారు. ఆ టిక్కెట్లు నకిలీ విగా గుర్తించారు. భక్తులనుంచి వివరాలు రాబట్టిన విజిలెన్స్ వింగ్ తదుపరి చర్యలుకు తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే నకిలీ టిక్కె ట్లు సృష్టించి అక్రమాలకు పాల్పడుతున్న కొం దరు దళారులు తమచేతివాటం చూపుతున్నారనేది టిటిడి అధికారులు గుర్తించారు. ఆర్జితసేవా టిక్కెట్లలో అక్రమాలు అరికట్టేందుకు టిటిడి ఐటివిభాగం బలోపేతమైమార్పులుచేస్తున్నా దళారులు మాత్రం తమ చేతివాటం చూపుతూనే ఉన్నారు. ≫2

**అధికార భాషా సంఘానికి నూతన కార్యాలయం** 3లో

## బిసిల సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పురందేశ్వరి



**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే ఏపీ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని భారతీయ జనతాపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి పురంద్రేశ్వరి డిమాండ్ చేసారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏపీలో బీసీ సంక్షేమానికి కార్యచరణ చేపట్టిన ఘనత తమ తండ్రి, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దన్నారు. బీసీల సంక్షేమపట్ల అధికార వైకాంగ్రెస్ పార్టీ ఏమాత్రం ఆసక్తి లేదన్నారు.బీసీ కులాల నడుమ ప్రత్యేక కార్పొరేషన్లు పేరుతో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం చిచ్చుపెట్టిం దన్నారు. బీసీలకు గౌరవం ఇచ్చిన ఖ్యాతి భారతీయ జనతాపార్టీకే దక్కుతుం దన్నారు.బీసీ వర్గానికి చెందిన నరేంద్రమోడీని ప్రధానిని చేసిన ఘనత బిజెపికే దక్కుతుం దన్నారు. సీఎం జగన్ తన మాయమాటలతో బీసీలను మరోసారి మోసం చేశాం న్నారు.బీసీలంటే ఆయన కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు.బీ సీలకు నిజంగా ఆయన ఏమీ చేసారో చెప్పాలని పురంద్రేశ్వరి ప్రశ్నించారు. రాష్ట్రంలోని బీసీలం దరికి సమన్యాయం జరగాలంటే అదొక్క బిజెపి వలనే జరుగుతుందన్నారు.

## పసికూనలను కాల్చి చంపిన కసాయితల్లి

### కన్నవారు, కట్టుకొన్న వాడు దూరమయ్యారన్న ఆవేదన



**రామసముద్రం, డిసెంబరు 7 ప్రభాతవార్త:** రామసముద్రం మండలంలోని కుర ప్పల్లె గ్రామానికి చెందిన జ్యోతి తన పిల్లలను తానే కాల్చి, తాను కాల్చుకోవాలన్న ఉద్దేశ్యంతో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోబోయిన సంఘటన బుధవారం కర్ణాటక బోర్డర్‌లో జరిగింది. కర్ణాటక పోలీసుల కథనం మేరకు పుంగనూరు మండ లంలోని బట్టందొడ్డి గ్రామానికి చెందిన లలితమ్మ, శంకరప్పల కుమార్తె జ్యోతి. అయితే జ్యోతి విద్యాభ్యాసం తన అవ్వతాతల వద్ద జరిగింది. ఈ నేపథ్యంలో కర్ణాటక బోర్డర్‌కు చెందిన ఓ వ్యక్తితో కులాంతర వివాహం చేసుకొంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. కొంతకాలం వీరి సంసారం సజావుగా సాగింది. అయితే ఇటీవల జ్యోతిని భర్త వదిలివేశాడు. పుట్టింటివారు కులాంతర వివాహం సాకుతో ఇంటికి రానివ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తాను కన్న పిల్లలను తాను తనువు చాలించాలన్న ఉద్దేశ్యంతో కోలార్ జిల్లా ముళబాగల్ పట్టణంకు చెందిన హనుమాన్ బెట్ట బండమీద ఇద్దరి పిల్లలను కిరోసిన్ పోసి నిప్పుపెట్టింది. తరువాత తానుకూడా నిప్పు పెట్టుకునే లోపు స్థానికులు పల్లిపాల్యం వాసులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి కర్ణాటక పోలీసులు వచ్చేలోపు ఇద్దరు పిల్లల్లో ఒకరు మృతిచెందారు. మరొకరు కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సంఘ టనపై కర్ణాటక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




కృష్ణా విశ్వవిద్యాలయం అంతర మహిళా కబడ్డీ టోర్నమెంట్ విన్నర్,రన్నరప్‌గా నిలిచిన టీమ్‌లు

## అంతర మహిళా కబడ్డీ టోర్నీ విజేత అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి కళాశాల

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాలల్లో గత రెండు రోజులుగా జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర కళాశాల మహిళా కబడ్డీ టోర్నమెంట్ ముగిసింది.నాకావుట్ కమ్ లీగ్ విధానంలో జరిగిన ఈ పోటీల్లో 12 కళాశాలకు చెందిన మహిళా టీమ్‌లు పాల్గొన్నాయి. ఫైనల్ పోటీల్లో విజేతగా ఎస్‌విఎల్ క్రాంతి కళాశాల అవనిగడ్డ విద్యార్థినీలు నిలిచారు. రన్నరప్ టీమ్‌గా జగ్గయ్యపేట ఎస్‌జిఎస్ కళాశాల కళాశాల టీమ్ నిలిచింది. తృతీయ,చతుర్ధ స్థానాల్లో వికాస్ కళాశాల నున్న,ఏజీఎస్ కళాశాల విద్యార్థినిలు ఉయ్యూరు సాధించాయి.పోటీల్లో విజేతలకు ముగింపు సభాకార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు,సుప్రసిద్ధ శ్వాసకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగన్ మాట్లాడుతూ తాను పూర్వవిద్యార్థిగా ఉన్న కళాశాల్లో విశ్వవిద్యాలయం అంతర కళాశాల మహిళా కబడ్డీ పోటీలు పెట్టడం సంతోషంగా ఉంది.వ్యక్తుల్లో మానసిక వికాసానికి క్రీడలు అత్యంత దోహదం చేస్తాయన్నారు.క్రీడా ప్రతిభ ఆరోగ్యానికి అండగా ఉంటుందన్నారు.ఆటల్లో గెలిచిన వారు తప్ప మిగిలిన సమర్ధలైన ఆటగాళ్ళు కాదనుకోకూడదన్నారు.ఆట,నడక మంచి శారీరకారోగ్యాన్ని, మెదడుకు ఆలోచనా శక్తిని ఉంచడానికి సహకరిస్తాయన్నారు.ఒక వైద్యునిగా కాక,శరీరాన్ని నిరంతరం వ్యాయపరంగా ఆరోగ్యపరంగా ఉంచుకునేందుకు తాను చేస్తున్న పనులు సహకరిస్తున్నాయన్నారు.జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గ్రామీణ ఆటల్లో క్రీడాకరునిగా, కోచ్‌గా ఉన్న వాసిరెడ్డి నాగేశ్వరరావు క్రీడా విద్యలో పిహెచ్‌డీ సాధించడాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల పాలక వర్గ అధ్యక్షులు యర్రంరెడ్డి బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కళాశాల పాలక వర్గ ఉపాధ్యక్షులు వెచ్చా ఉమామహేశ్వర గుప్తా. నందిగామ, ఉయ్యూరు కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి. రాయప్ప, సుశీల్‌కుమార్‌లు ప్రసంగించారు.

## ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం నూతన కార్యాలయం ప్రారంభం

**మంగళగిరి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** మంగళగిరి డిజిపి ఆఫీస్ పక్కన ఉన్న ప్రైమ్ హిల్ క్రెస్ట్ భవన్ సముదాయంలోని రెండవ అంతస్తులోని 201లో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం నూతన కార్యాలయాన్ని బుధవారం శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు,ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు,రాష్ట్ర తెలుగు అకాడమీ అధ్యక్షురాలు ఎన్.లక్ష్మీపార్వతితో కలసి ప్రారంభించారు.అనంతరం సంఘ అధ్యక్షులు విజయబాబు మాట్లాడుతూ అధికార భాషా సంఘం కార్యాలయం ఇప్పటిరకు సచివాలయంలోనే ఉంటూ వచ్చిందని, వాస్తవానికి రచయితలు,భాషా సాహిత్యవేత్తలు వయోభారంతో ఉంటారు.వారు సచివాలయానికి రావడానికి సంక్లిష్టంగా ఉంటుందన్నారు.నేను బాధ్యతలు స్వీకరించే రోజే సంబంధిత అధికారులకు,సాహితీవేత్తలకు,రచియితలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాన్ని విజయవాడ-గుంటూరు మధ్యలో ఏర్పాటు చేయాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు.ఇక్కడినుండి తెలుగు భాషను వ్యాప్తి చేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. తెలుగుభాషను ప్రపంచవ్యాప్తంగా పరిపక్వం చేసే విషయంలో రచయితలు సూచనలు, విమర్శలు, సద్విమర్శలు చేయవచ్చని అందరూ సమిష్టి కృషితో పనిచేయాలన్నారు.తెలుగు భాషా భివృద్ధికి గతంలో నాకు ఉన్న జర్నలిజం అనుభవం గాని,తెలుగు భాషపై ఉన్న అభిమానం గానీ,మంచి రచయితలతో నాకున్న ప్రత్యక్ష పరిచయాలను వినియో గించు కుంటా న్నారు. అధికార భాషా కార్యక్రమా లంటే కేవలం కవి సమ్మేళనాలు, ఉగాది పంచాం గాలు కాదన్నారు.తెలుగుభాషకు చేయాల్సింది చాలా ఉందని, ముఖ్యం గా ఎలక్ట్రా నిక్ మీడియా వచ్చిన తర్వాత పత్రికా భాష చాలా ఇబ్బంది కరంగా తయారైందని పత్రికా భాషలో సంస్క రణలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని,శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం, సీనియర్ పాత్రికేయులతో తం గతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే న్యాయస్థానాల్లో తెలుగు అమలు చేయడానికి కృషి చేస్తామన్నారు.కొన్ని రాష్ట్రాల్లో వాదోపవాదాలు స్థానిక భాషలోనే జరుగుతు న్నాయన్నారు. కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, సెక్రటరీ బాలగంగాధర్ తిలక్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మల్లి కార్జునరావు, సీనియర్ జర్నలిస్టు,విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు,సీనియర్ జర్నలిస్టులు,కార్యాలయఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.



# బిసిలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత సిఎం జగన్‌దే!

## శాసనసభా స్పీకరు తమ్మినేని సీతారామ్



**విజయవాడ,డిసెండరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని బీసీ కులాల కోసం కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్లను నియమిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులు అవహేళన చేస్తున్నారని ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ అన్నారు.బీసీల పట్ల వారికింత చులనన భావన ఉండటం క్షమించరాని విషయమన్నారు.బీసీల ఓట్ల కోసం టీడీపీ నేతలు ముసుగులు వేస్తూ వస్తున్నారని దుయ్యబట్టారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జయహో బీసీ మహాసభలో స్పీకర్ తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ బీసీల కోసం సీఎం జగన్ నేరుగా బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.చంద్రబాబు అధికారంలో ఉన్న అయిదేళ్ళలో బీసీలకు చంద్రబాబు రూ.964కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు.సీఎం జగన్ తన మూడేళ్ళ పరిపాలనలో రూ.90,415కోట్లు అందించారన్నారు. రాబోయే సార్వత్రిక కురుక్షేత్రానికి తాము సంసిద్దంగా ఉన్నామన్నారు. బీసీలంతా సంఘటితంగా జగన్‌ను వెన్నంటి ఉండాలన్నారు.సీఎం జగన్‌ను తిరిగి వచ్చే ఎన్నికల్లోను గెలిపిస్తేనే జయహో బీసీ సభకు సార్ధకత అన్నారు.మనం వార్ జోన్‌లో అడుగులు పెట్టామన్నారు.శత్రు సంహారం చేసి జగన్ మళ్లీ సీఎంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లోను మన పార్టీ అభ్యర్థులే గెలవాలన్నారు.బీసీలకు సమున్నత స్థానం కల్పించి,సమాజంలో తలెత్తుకుని జీవించేలా చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు సభకు హాజరైన అందరి తరుపునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.బీసీల పట్ల విపక్షనేత చంద్రబాబు చులకనగా మాట్లాడుతున్నారన్నారు.బీసీలు జడ్జిలుగా పనికి రారా అని ప్రశ్నించారు.మేం పనికిరామన లేఖలు రాస్తారా?అని ప్రశ్నించారు.మాకు తెలివితేటలు లేవా? అని చంద్రబాబును స్పీకర్ తమ్మినేని ప్రశ్నించారు. దామాషా పద్దతిలో బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత సీఎం జగన్‌దన్నారు.

## ప్రకాశం పశ్చిమప్రాంతాన్ని వెంటాడుతున్న సాగునీటి కష్టాలు

### పంటలను కాపాడుకునేందుకు రైతుల భగీరథ యత్నాలు, లారీలు, ట్రాక్టర్ల ట్యాంకర్లతో రూ.లక్షలతో నీరు కొనుగోలు





నీటికోసం వెళుతున్న మహిళలు, ట్రాక్టర్లు, లారీలతో మిర్చికి నీరు పెడుతున్న దృశ్యం

**యర్రగొండపాలెం, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పశ్చిమ ప్రాంతాన్ని సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రజలకే కాదు.. పంటలకు కూడా ట్యాంకర్ల ద్వారా నీరందించే దుస్థితి ఏర్పడింది. యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో కొన్ని గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది, అదే విధంగా బోర్లు అడుగంటాయి. కొత దశలో ఉన్న మిరపను కాపాడుకునేందుకు రైతులు ఖర్చుకు వెనుకాడకుండా కష్టపడుతున్నారు. కరువు నేపథ్యంలో ఖరీఫ్ పంటలను కాపాడుకునేందుకు రైతులు భగీరద ప్రయత్నమే చేస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో మిర్చి తోటలకు ట్యాంకర్లతో నీటి తడులు అందిస్తూ కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. యర్రగొండపాలెం మండలంలోని పందివానిపల్లె, వెంకటాద్రిపాలెం, కొలుకుల, గుర్రపుశాల తదితర ప్రాంతాల్లో రైతులు ట్యాంకర్లతో తెచ్చి బిందు సేద్యం పరికాల సాయంతో తడులు అందిస్తున్నారు.ఎకరాకు ఒక తడి అందించాలంటే దాదాపు రూ.20వేలు ఖర్చువుతోంది. కళ్లముందే పంట ఎండిపోవడం చూడలేక ట్యాంకర్లు ఏర్పాటు చేసుకుంటున్నారు.యర్రగొండపాలెం మండలంలో 1,200 అడుగుల లోతు బోర్లు తవ్వుతున్నా వంద మందిలో పది మందికి సైతం నీటి జాడ కనిపించడం లేదు. ఒక్కో బోరు వేసేందుకు రూ. 1.50 లక్షలు ఖర్చవుతోంది. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అమానిగుడి పాడు, గోళ్లవిడిపి, బోయలపల్లె, గురిజేపల్లె, మురారిపల్లె,మిట్టపాలెం, చాపలమడుగు, రామసముద్రం, మిట్టపాలెం తదితర ప్రాంతల్లో నీటి జాడ కోసం వందల సంఖ్యలో బోర్లు వేసిన ప్రయోజనం శున్యం, సూమారు 900 అడుగులు వేసినా నీటి చుక్క పడలేదని రైతులు వాపోతున్నారు. 20వేల లీటర్ల లారీ ట్యాంకరుకు నెలకు రూ.1.30లక్షల బాడుగ చెల్లిస్తున్నారు. సన్నకారు, రైతులు మాత్రం ఒక్కో ట్రాక్టరు ట్యాంకరుకు రూ.600 పెట్టి నీరు తెచ్చుకుంటున్నారు. యర్రగొండపాలెం మండలంలో రోజూ 30 లారీ ట్యాంకర్లు, 60 ట్రాక్టర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయని రైతులు తెలిపారు. పిందె వేయక ముందు సమస్య వచ్చినా వదిలేసే వాళ్లం చూస్తూ చూస్తు వదులుకోలేక ట్యాంకర్లతో నీరు తెచ్చుకుంటున్నాం అని రైతులు తెలిపారు. వెలి గొండ ప్రాజెక్టు పూర్తయితే ఈ నియోజకవర్గం సస్య శామలమవుతుందన్నారు.

## జ్వాలాతోరణంలో సమన్వయ లోపం: భక్తులకు శాపం

### సిబ్బందికి ప్రాణ సంకటం

### చొక్కాణిలో అపశృతి



భక్తుల తోపులాటలో గాయపడిన మహిళా సెక్యూరిటీ

**శ్రీకాళహస్తి,డిసెంబరు 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో అధికారుల ఉదాసీనత, అర్చకులు వాస్తవాలు చెప్పకపోవటం, ఆచారాలకు తిలోదకాలివ్వటం, సంప్రదాయాలను ఆచరించకపోవటంతో మంగళవారం రాత్రి జరిగిన చొక్కాణి ఉత్సవంలో అపశీతి చోటు చేసుకుంది. ఆచార వ్యవహారాలను పాలకులకు చెప్పాల్సిన స్థానిక అర్చకులు నిక్కచ్చిగా వ్యవహరించకపోవటంతో పవిత్ర ఉత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. కొందరు పొట్టకూటి కోసం సెక్యూరిటిగా చేరిన మహిళా ఉద్యోగులు ఆసుపత్రి పాలయ్యారు. ఉద్యోగులు కూడా గాయపడ్డారు. వివరాలు పరిశీలిస్తే శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాత్రి జరిగిన చొక్కాణి ఉత్సవంలో పలు అపశృతులు చోటు చేసుకున్నాయి.తమిళ కార్తీక మాసం పౌర్ణమి రోజు శివుని అగ్నితో పూజించటం ఓ సంప్రదాయం.స్థానిక స్థల పురాణం మేరకు ఇద్దరు రాక్షసులు తాటాకు రూపంలో వచ్చి ఉంటారు. వారు శివయ్య ఆగ్రహానికి గురౌతారు. అగ్నికి ఆహుతౌతారనే అంశాన్ని ఇక్కడి ఆచార్యులు చెబుతారు. వారు శాపంతో అలా అయి శివయ్య ఆగ్రహానికి గురై ఆహుతి కావటం శివయ్యచే మోక్షం పొందారు కాబట్టి చొక్కాణి ఉత్సవం జరుపుతారనే కథ ప్రచారంలో ఉంది. అయితే ఇక్కడి ఆలయంలో తమిళ సంప్రదాయాలు సంస్కృతి అమలు చేస్తారు. ఈ నేపద్యంలో తమిళ కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా తిరువన్నాణమలై'లో జ్వాలా తోరణం నిర్వహించే రోజే శ్రీకాళహస్తీశ్వరాలయంలో చొక్కాణి ఉత్సవం నిర్వహిస్తారని చెబుతారు.

**ఏం జరిగిందంటే:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి ఏడాది చొక్కాణి రోజు ముందు రోజు ఆలయంలోని దేవేరి జ్ఞానప్రసూనాంబ ఆలయంలో ఏర్పాటు చేసిన బాల దీపాలను తీసుకొచ్చి నంది విగ్రహం ఎదురుగా ఏర్పాటు చేసిన తాటి మానుకు పై భాగాన ప్రతిష్ఠించటం తరువాత కిందకు దిగిన తరు వాత తాటాకుల చెట్టును తగుల బెట్టి ఆరాదించటం జరుగుతుంది. అయితే మంగళవారం రాత్రి తద్విరుద్ధంగా జరిగినట్లు సమాచారం. ప్రస్తుత పాలనలో ఉత్సవాలకు అతిధుల తాకిడి పెరిగింది. అంతేకాక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం రాత్రి కకూడా ఉత్సవానికి అతిధులు పెచ్చుపెరిగారు. విశాఖ శారద పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి ముఖ్య అతిధిగా వచ్చారు. ఆయనకు ముందు వరుసలో కూర్చొబెట్టారు.ఇక ధర్మకర్తల మండలి చైర్మెన్, సభ్యులు కూర్చొన్నారు. సంప్రదాయాలకు తిలోద కాలిస్తూ ఒక్కొక్క సభ్యుడు కర్పూరం గడ్డలను ఒక్కొక్క మెట్టు వద్ద పెట్టారు.ఇక తాటాకులను కుట్టి కాల్చేవారు. కానీ మంగళవారం అలా జరగలేదని తెలిసింది.తాటాకులు కుట్టలేదు. ఇక కింద నుంచి కాల్చాల్సిన చెట్టును పైనుంచి వెలిగించినట్లు చెబుతున్నారు. తాటాకులు కట్టకపోవటంతో కాలినపుడు గాలికి ఎగిరింది. అంతేకాక పాలకుల సిఫార్సులతో వచ్చిన వారిని సిబ్బంది దూరం పెట్టలేక పోయారు. ఎవరిని పక్కన వెళ్ళమంటే ఏ ముప్పు ముంచుకొస్తుందో అనిసిబ్బంది మౌనం వహించారు. దాంతో మంటలకు దగ్గరగా ఉండటం తో మంటలు ఎగిసి పడినపుడు తట్టుకోలేక పరుగు లు తీసారు. మండుతున్న తాటాకులు ఎగిరిమండపాలపై పడగా అక్కడ కట్టిన అరటి చెట్లతో ఆర్పాల్సి వచ్చింది.

**ఆసుపత్రికి తరలింపు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాత్రి జరిగిన చొక్కాణి ఉత్సవంలో చోటు చేసుకున్న అపశీతిలో గాయపడ్డ సెక్యూరిటి సుజాత, శ్రీదేవి, స్వీపర్ లక్ష్మీలును ఓ ప్రైవేటు ఆసు పత్రికి తరలించారు. సంఘటనతో కలత చెందిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆసుపత్రికి పరుగులు తీసారు. బాధితులకు వైద్యసదుపాయాలు అందించారు. అయితే ఇక్కడ ఆచార వ్యవహారాలను పాలకులకు అర్చకులు వివరించి నిర్వహించి ఉంటే ఈ అపశృతి జరిగేది కాదన్నది జగమెరిగిన సత్యం. పాలకుల అనాలోచిత విధానాలకు జీ హుజూర్ అనటంతో ఈ అపశృతి చోటు చేసుకుంది.

# గుజరాత్, హిమాచల్ ఫలితాలు నేడే



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** పోలింగ్‌ముగిసిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓట్లలెక్కింపు షురూ అవుతోంది. అభ్యర్థుల జాతకాలు మరో 24 గంటల్లో తేటతెల్లం అవుతాయి. గురువారం ఉదయంనుంచి నిర్దేశించిన లెక్కింపు కేంద్రాల్లో ఇప్పటివరకూ స్ట్రాంగ్‌రూమ్‌ల్లో భద్రపరిచిన ఇవిఎంలు తెరుచుకోనున్నాయి. 182 నియోజకవర్గాల గుజరాత్‌లోను, 68 నియోజకవర్గాల హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఓట్లలెక్కింపునకు అధికారులు విస్తృత ఏర్పాట్లుచేసారు. వీటితోపాటే యుపిలోనిమెయిన్‌పురి లోకసభస్థానం, ఐదురాష్ట్రాల్లోని ఆరు అసెంబ్లీస్థానాల ఓట్లలెక్కింపు కూడా గురువారమే నిర్వహిస్తారు. రామ్‌పూర్, ఖతౌలి, పదమ్‌పూర్, రాజస్థాన్‌లోని సర్దార్‌శహర్, బీహార్‌లోని కుర్హని, ఛత్తీస్‌ఘర్‌లోని భానుప్రతాప్పూర్‌లలో ఉప ఎన్నికలు జరిగాయి. గుజరాత్‌లోని 182 నియోజకవర్గాలకు 37 లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేసారు. అహ్మదాబాద్‌లలో మూడు లెక్కింపుకేంద్రాలు, సూరత్, ఆనంద్‌జిల్లాల్లో రెండేసి చొప్పున కేంద్రాలుంటాయి. గుజరాత్ ముఖ్య ఎన్నికల అధికారి పి.భారతి మాట్లాడుతూ ఇవిఎంలు, పోస్టల్ బ్యాలట్లను ఒకేసారి లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఇక హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా ఓట్లలెక్కింపుకోసం విస్తృత ఏర్పాట్లుచేసారు. మొబైల్‌ఫోన్లు, ఐపాడ్, లాప్‌టాప్ ఇతర రికార్డింగ్ ఉత్పత్తులను ఉపకరణాలను లోపలికి నిషేధించారు. గుజరాత్‌లో తొలివిడత 788 మంది అభ్యర్థులు పోటీచేయగా రెండో విడతగాజరిగిన ఎన్నికల్లో 833మంది అభ్యర్థులు మొత్తంగాపోటీచేసారు. అలాగే హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో 68 నియోజకవర్గాలకుగాను మొత్తం 412 మంది అభ్యర్థులు పోటీచేసారు. గెలుపు ఓటములు మరో 24 గంటల్లో వెల్లడి అవుతాయి. పోటీచేసిన అభ్యర్థులంతా కూడా తీవ్ర ఉత్కంఠతో ఫలితాలకోసం ఎదురుచూస్తున్నారు.

# రాష్ట్రానికి అందని కేంద్ర నిధులు!

### కేటాయించిన రూ.982కోట్లు పాత బకాయిల కింద జమచేసుకున్న కేంద్రం

### నిధులు వెనక్కి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది.ఇటీవలే జీఎస్టీ వాటాగా ఇచ్చి నిధులతో పాటు,వివిధ హెడ్‌ల కింద మంజూరు చేసిన రూ.982కోట్లు నిధులను పాత బకాయిల కింద జమచేసుకున్నట్లు సమాచారం ప్రయారంలోకి వచ్చింది.అసలేఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రభుత్వానికి నిధులు వస్తాయని ఎదురు చూసిన నిధులు ఆగిపోవడం ఇబ్బందికరంగానే మారింది. కేంద్రం ఇటీవల అని న్ని రాష్ట్రాలకు కలిపి జీఎస్టీ వాటా నిధుల్లో ఏపీకి రూ.682కోట్లు రావాల్సి ఉంది.వీటితో పాటుగా వివిధ పద్దుల కింద ఏపీకి రూ.300కోట్లు రాష్ట్రానికి వస్తున్నట్లు కేంద్రం సమాచారం అందించింది.అయితే నిధుల విడుదల తీవ్ర జాప్యం ఎదురవుతున్న తరుణంలో రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు ఆరా తీసారు.రాష్ట్రానికి రావాల్సిన నిధులను పాత బకాయిల కింద సమాచారం అందినట్లు సమాచారం. రాష్ట్ర ఖజానాకు ఏ రోజు మొత్తం ఏ రూపంలో వచ్చిందో ప్రతి రోజు రిజర్వు బ్యాంకు నుంచి ప్రభుత్వానికి సమాచారం అందుతుంది.

అందులో రాష్ట్ర ఆదాయం, అప్పులు,చెల్లింపులు, కేంద్రం నుంచి రూపంలో ఎంత మొత్తం చేరిందో వివరంగా ఉంటుంది. ఆర్థిక శాఖలోని ఒకరిద్దరు ఉన్నతాధికారులకు మాత్రమే సమాచారం తెలుస్తుంది.కేంద్రం నిధులు విడుదల చేసినట్లు ఉత్తర్వులు వెల్లవడినా,ఆ మొత్తాలు ఎందుకు జమ కాలేదని గమనించిన ఉన్నతాధికారులు కేంద్రాధికారులను అడిగినప్పుడు జరిగిన వాస్తవం వెలుగులోకి వచ్చిందంటున్నారు.ఈ నేపథ్యంలో పాతబకాయిలకు జమ అయిన నిధులను వెనక్కి రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.



షార్‌లో బుధవారం నూతన స్ట్రాపాన్ బూస్టర్‌కు స్థిర పరీక్ష

## పిఎస్ఎల్‌వి రాకెట్ల తయారీలో సరికొత్త స్ట్రాపాన్ బూస్టర్

### షార్‌లో విజయవంతంగా భూస్థిర పరీక్ష

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 7 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో బుధవారం సరికొత్త మోటారు స్థిర పరీక్ష విజయవంతమైంది. షార్‌లోని స్టాటిక్ టెస్ట్ ఫిసిలిటీలో మధ్యాహ్నం 1.45 గంటలకు ఈ మోటారు పరీక్షను నిర్వహించారు. శ్రీహరికోట నుంచి పదేపదే ప్రయోగిస్తున్న పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్ల తయారీలో ఈ బూస్టర్లను వినియోగిస్తారు. నాగపూర్‌కు చెందిన ఎకనామిక్ ఎక్స్‌ప్లోజివ్ లిమిటెడ్ కంపెనీ వారు కొత్తగా ఈ బూస్టర్లను రూపొందించారు. ఇందుకు సంబంధించి ఘన ఇంధన పరీక్ష షార్‌లో విజయవంతంగా పూర్తి చేయడంతో శాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు వేరే కంపెనీ రూపొందించే బూస్టర్లను పిఎస్ఎల్‌విలలో ఉపయోగించేవారు. ప్రస్తుతం కొత్త కంపెనీ తయారు చేసినవి కూడా విజయవంతంగా పనితీరు కనబరచడంతో ఇకపై పిఎస్ఎల్‌వి రాకెట్ల తయారీ మరింత వేగం పుంజుకుంటుందని నమ్ముతున్నారు. పిఎస్ఓఎం-ఎక్స్ ఎల్ ఎస్‌టి11 పేరుతో ఈ మోటార్లను రూపొందించి స్థిరపరీక్షలు నిర్వహించినట్లు షార్ వర్గాలు వెల్లడించాయి.



## దేదీప్యం..కార్తీకపర్వ దీపోత్సవం

### నేతి దీపాల వెలుగుల్లో ఏడుకొండల కాంతులు

**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై ప్రతిరోజూ ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో సప్తగిరులు కాంతులీనుతుంది. అలాంటిది ఈ దీపాల వెలుగులకు కొండంతా నేతిదీపాలు వెలిగించి ఉంచితే ఆ సహజసిద్ధమైన కాంతుల్లో కొండలరాయుడు వెంకన్న ఆలయం మరింత దేదీప్యమానంగా శోభను సంతరించుకుంది. మంగళవారం కార్తీక కృత్తిక దీపోత్సవ వేళ సాలకట్ల కార్తీక దీపోత్సవం తిరుమలేశుని ఆలయంలోపల, వెలుపల, పరిసరాల్లో నేతితో దీపాలు వెలిగించారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసిన తరువాత సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర,మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమానప్రదక్షణం చేస్తూ, ఆనందనిలయంలో గోవిందునికి హారతి ఇచ్చారు. ఆ తరువాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామిసన్నిధి, వకుళమాత,బంగారుబావి, కల్యాణమండపం, సభ అర,తాళ్ళపాక అర, భాష్యకార్ల సన్నిధి, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి,వరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి ఇలా వరుసగా నేతి దీపాలను వెలి గించి ఏడుకొండల్లో కార్తీకదీపశోభ నెలకొల్పారు. ఈ సందర్భంగా ఆలయంలో జరగాల్సిన సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. ఈ వేడుకల్లో పెద్దజీయంగారు, చిన్నజీయం గారు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, కిరణ్ దీక్షితులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే విద్యుత్ అధికారుల పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 7 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పలువురు అధికారులకు పదోన్నతులు కల్పించడంతో పాటు, ఖాళీల ప్రాతిపదికన తాజాగా పోస్టింగ్‌లు కల్పిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఇఇ (టిఆర్ డి)గా పనిచేస్తున్న రాజీవ్‌కుమార్, నేషనల్ హై స్పీడ్ రైల్ కో-ఆర్డినేషన్ లిమిటెడ్ (ఎల్‌హెచ్‌ఎస్‌ఆర్‌సిఎల్)కు డిప్యూటేషన్‌పై వెళ్తుండటంతో, ఆయన స్థానంలో ఖాజీపేట విద్యుత్ లోకో షెడ్‌లో సీనియర్ డిఇఇగా పనిచేస్తున్న ప్రశాంత్ క్రిష్ణసాయికి జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి సయ్యద్ వశీం పాషా స్థానంలో సీనియర్ డిఇఇ గా పదోన్నతి కల్పించి ఖాజీ పేట విద్యుత్ లోకో షెడ్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో (టిఆర్‌ఎస్‌ఓ) గుంతకల్లు, ఎడిఈఈగా పనిచేస్తున్న ఆర్.నాగేశ్వర్‌రావును సీనియర్ స్కేల్‌లోపదోన్నతి కల్పించి గుంతకల్లు డిఇఇ(టిఆర్‌ఎస్‌ఓ)గా సర్దుబాటు చేశారు. విజయవాడ విద్యుత్ లోకో షెడ్డులో-2 ఎడిఇఇగా పనిచేస్తున్న దిపేంద్ర మార్వార్‌ను, గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న డిఇఇ( సీనియర్ స్కేల్) క్యాడర్‌లో పదోన్నతి కల్పించి విజయవాడ విద్యుత్ లోకో షెడ్డు డిఇఇగా నియమించారు.

## రైల్వే బోర్డు విద్యుత్ అదనపు సభ్యుడిగా బసుదేవ్ పాండా

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 7 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు విద్యుత్ విభాగం ట్రాక్షన్ అదనపు సభ్యుడిగా బసుదేవ్ పాండాను నియమిస్తూ కేంద్రప్రభుత్వ పంపిణీ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. భారతీయ రైల్వే ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సర్వీసు క్యాడర్ చెందిన బసుదేవ్ పాండా ప్రస్తుతం తూర్పు తీర రైల్వే జోన్‌లో ప్రిన్సిపాల్ చీఫ్‌ఎలక్ట్రికల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. తాజాగా రైల్వే బోర్డు జారీ చేసిన ఆదేశాల మేరకు ఆయన రైల్వే బోర్డుకు ట్రాక్షన్ అదనపు సభ్యుడిగా బదిలీ అయ్యారు.

## ఉండవల్లి నివాసంలో లోకేష్‌తో అచ్చెన్నాయుడు భేటీ



**తాడేపల్లి, డిసెంబరు 7, ప్రభాతవార్త :** తాడేపల్లి పరిధిలోని ఉండవల్లి నివాసంలో బుధవారం జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు కలిశారు.ఈ సందర్భంగా త్వరలో జరగనున్న లోకేష్ పాదయాత్ర పలు రాజకీయ అంశాలపైన వారిద్దరి మధ్య చర్చ జరి గింది. అలాగే పార్టీ అధినేత నారా చంద్రబాబు మూడు రోజుల గుంటూరు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. అనం తరం నారా లోకేష మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని నిడమర్రు గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు.

**AP CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
NIT No. 06/MAU61-USI0HB(BG)/21/2022-HB Dt. 01.12.2022
**E PROCUREMENT TENDER NOTICE**
**TENDER CUM- REVERSE AUCTIONING OR REVERSE TENDERING**
**Name of Work: "Providing External Electrical works and other essential items to the 14 additional court halls of the AP High Court, Nelapadu"** - Tender cum reverse Auction/Reverse Tendering – Estimate Amount of **Rs. 4,65,00,000/-**
The bid can be downloaded on AP e-procurement portal from **12.12.2022 to 27.12.2022 up to 14.00 Hrs.** Due date for submission of Bid **27.12.2022 up to 15.00 Hrs**, Technical bid opening **27.12.2022 @16.00Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**
**Sd/- Commissioner, APCRDA, Vijayawada.**

8-12Pg4 :Layout 1 12/8/22 11:47 PM Page 1



వార్త

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.

-శామ్యూల్ జాన్సన్

# కొండెక్కుతున్న బతుకులు!

గిరిజన సంక్షేమం,అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాదిమంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం అటుంచి కడుపునిండా తిండిలేక పౌష్టికాహారం లోపించి గిరిపుత్రులు కంటి వ్యాధులతోసహా అనేక రోగాలకు గురవుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన లక్షలాదిమంది గిరి బాలబాలికలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో క్రమేపీ అంధులుగా మారుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అనేక గిరిజన ప్రాంతాలు అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్య్రం ప్రకృతితోపాటు తోటిమానవుడు చేస్తున్న దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి.గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదు.గిరిజనుల కోసం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు లభించడం లేదు. ఇప్పటికీ వేలాది గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని ఈ గ్రామాలు ఎన్నో ఉన్నాయి. ఎర్రబస్సు ఎక్కనివారే కాదు చూడని వారు కూడా ఎందరో ఉన్నారు. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. అడవులతో వారి జీవనం పెనవేసుకొని ఉంటుంది.2001 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో ఎనిమిదిన్నర కోట్ల మంది ఆదివాసీ జనాభా ఉన్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఆ జనాభాలో 460కిపైగా ఆదివాసీ తెగలు ఉండగా 90శాతంపైగా అటవీ ప్రాంతాల్లో వ్యవసాయం, వేట,అటవీ ఉత్పత్తులతోపాటు పోడువ్యవసాయంపైకూడా జీవనం సాగిస్తున్నారు. ఆదివాసీ జనాభా మిగిలిన దేశాలతో పోలిస్తే భారతదేశంలోనే ఎక్కువగా ఉంది.రాజ్యాంగం 10వ భాగంలోని 6,5 షెడ్యూల్ ప్రత్యేకంగా గిరిజన ప్రాంతాల సంరక్షణ కోసం నిర్దేశించబడ్డాయి. ఐదోవ షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర, ఒడిశా,రాజస్థాన్, బీహార్,తదితర ఎనిమిది రాష్ట్రాల్లో గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్నారు.మేఘాలయ, మిజోరం, నాగాలాండ్ తదితర ఈశాన్య రాష్ట్రాలు ఆరో షెడ్యూల్‌లో ఉన్నాయి. గిరిజనులకు గతం నుంచి ఉన్న సంప్రదాయ హక్కులను భవిష్యత్తులో స్వేచ్ఛగా అనుభవించడానికి షెడ్యూల్ తెగలు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేసి గిరిజనుల ఆర్థిక,విద్య, సామాజికప్రగతిపై ప్రత్యేక శ్రద్ధచూపడానికి ఈప్రాంతాలనుషెడ్యూల్ ప్రాంతాలుగా ప్రకటించారు.ఇలాఎన్నో ప్రత్యేక చట్టాలు, లక్ష్యాలు నిర్ణయించినా అమలులోకి వచ్చేసరికి ఆదివాసులకుఅన్యాయమే జరుగుతున్నది.అన్నింటికంటేముఖ్యంగా వైద్యం, విద్య విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. ఇతర విషయాలు ఎలాఉన్నా వైద్యసేవలు నిర్లక్ష్యం చేయడం మాత్రం క్షమార్హం కాదు.వైద్యం, విద్య విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి వారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడడంలో కూడా పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే గిరిజనులకు కేటాయించిన నిధులు ఇతరప్రాంతాలకు తరలిస్తున్నారనేఆరోపణలు రావడంతో 1970లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీంరావును తొలిగిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు.ఆయన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హైమండర్ఫ్ నివేదికను అమలుచేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏలు ఏర్పాటుచేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఆ ఐటిడిఏల ద్వారా యేటా వందలాది కోట్లు ఖర్చుపెడుతున్నారు. భవనాలు నిర్మిస్తున్నారు. డాక్టర్లను, కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తున్నారు.కానీ వారిని అక్కడికి పంపి గిరిజనులకు వైద్యసేవలు అందించేలా చేయడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. గిరిజనులకు అందుబాటులో ఉంచలేకపోతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు, నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకాలు సన్నగిల్లి గిరిజనులు నాటువైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. మొన్న కరోనా సమయంలో గిరిజన ప్రాంతాల్లో ఎంతమందిని ఈ వ్యాధి పొట్టన పెట్టుకున్నదో నేటికీ లెక్కలు లేవని చెప్పొచ్చు. మౌలిక వసతులు అందుబాటులోకి వస్తేనే తప్ప గిరిజనుల ఆరోగ్య స్థితిగతుల్లో మార్పులు రావని స్పష్టంగా తెలిసినా పాలకులు ఆ కోణంలో అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. గిరిజనులకు ఆరోగ్యపరంగా కనీస సౌకర్యాలు అందించాలంటే వైద్యసేవలను విస్తరించాల్సిన అవసరం ఉంది. దానితోపాటు గ్రామస్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందితో గిరిజన ఆరోగ్య కమిటీలను నియమించి ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రయత్నం నిరంతరం జరగాలి.అన్నింటికంటే ముఖ్యంగా ప్రభుత్వం నియమించే వైద్యులనుకిందిస్థాయి సిబ్బందినిఅందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి. గిరిజనుల సామాజిక,ఆర్థిక జీవనయానం సాఫీగాసాగాలంటే మౌలిక వసతులు, ఆరోగ్యసేవలు, అక్షరాస్యత అత్యవసరమనేది పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

> ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

> రాజకీయవేత్త ఎప్పుడూ ప్రజల ముందు, ప్రాత్రికేయుల ముందు సహనం కోల్పోకూడదు.



క్రిస్టబెల్ పాంక్రస్ట్

## ప్రజావాక్కు



### డ్రగ్స్ స్మగ్లింగ్‌కు అడ్డుకట్ట పడాలి

డ్రగ్స్, గంజాయి, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌లో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో ఉన్నట్లు స్మగ్లింగ్ ఇన్ ఇండియా నివేదికలో వెల్లడి కావడం ఆందోళన కలిగిస్తుంది. మత్తుతో జీవితాలు చిత్తవుతాయనితెలిసినా యువతమత్తుకు బానిసలవుతున్నారు. ఒకప్పుడు ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్,చెన్నై, బెంగళూరు వంటి మహానగరాలకే పరిమితమైన డ్రగ్స్ వ్యాపారం నేడు నగరాలకు పాకింది. విశాఖ, గుంటూరు మొదలైన నగరాలలో కూడా పోలీసుల దాడులలో డ్రగ్స్ పట్టుబడుతున్నది. సులభంగా డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు ఈ వ్యాపారంలో దిగుతున్నారు.కళాశాల విద్యార్థులే లక్ష్యంగా మత్తు మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం జరుగుతుందని దర్యాప్తు అధికారులు తెలుపుతున్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను పాఠశాల, కళాశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రాయలసీమ ద్రోహులా?

కర్నూల్‌లో నిర్వహించిన గర్జన సభకు రానివారంతా రాయలసీమ ద్రోహులేనని మంత్రి బుగ్గన సెలవిచ్చారు. రాయలసీమ జనాభా సుమారు రెండు కోట్లమంది.సభకు వచ్చింది పట్టుమని పదిహేను వేలమంది కూడాలేరు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రితోసహా చాలా మంది వైకాపా నేతలు సభకురాలేదు. మరి వారంతా రాయలసీమ ద్రోహులేనా? లేక సభకు రాని వారంతా కర్నూలుకు హైకోర్టును తరలించాలని కోరుకోవడం లేదా? ప్రజలు మిమ్మల్ని నమ్మడం లేదా?

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సంకల్పసిద్ధి మరో అగ్రిగోల్డ్?

విజయవాడకు చెందిన సంకల్పసిద్ధి మోసాలు రోజూ పత్రికల్లో వస్తున్నాయి. సంస్థ లావాదేవీలు వందలకోట్ల రూపాయలుగా వార్తలు వస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించాలి. చట్టాలను, రిజర్వుబ్యాంక్ నిబంధనలు ఉల్లంఘించి పెద్దఎత్తున డిపాజిట్లు సేకరించినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయం పన్నుశాఖ, కేంద్ర నేర పరిశోధన సంస్థ సి.బి.ఐ.లు రంగంలోకి దిగి పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలి. ప్రజల ఆస్తులకు కాపలా ఉంటామన్న కుహనా మేధావులు ఇటువంటి కుంభకోణాలపై పెదవి విప్పరు.ప్రజల సంపాదనంతా వృధా అవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్య నగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాల్లో ఢిల్లీ,పూణె,అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి. ఏళ్ల తరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కని వ్యాధులుపట్టుకొస్తున్నాయి.అభివృద్ధిఅనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమి మీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా ప్రజల ఉసురుతీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి. పరిశ్రమలు కాలుష్యాన్ని బయటికి వదలకుండా ఈటిపిలను ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధనలు ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పాలకపక్షాలను విమర్శించడమే పని

పాలక పక్షాలు ఏం చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రతినిత్యం అవి తు.చ తప్పకుండా పనిచేస్తున్నాయి. అయితే అధికార పార్టీని తిడుతూ కూర్చోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగదుపైగా వారికి రాజకీయ నాయకులపై చులకనభావం కలుగుతుంది.వారిని అసహ్యించుకుంటారు. అయితే వారు ఏవీ పట్టించుకోరు. అధికార పక్షాన్ని విమర్శించటమే తమ పని అన్నట్టుగా ప్రవర్తిస్తారు. తమలో మార్పు తెచ్చుకునే ప్రయత్నంచేయరు. రాష్ట్రంలోను,దేశంలోను ఉన్న ప్రతి పక్షాల లక్ష్యంఒక్కటే పాలకపక్షాలను విమర్శించి, గద్దెదించడమే.

-మిథునం, హైదరాబాద్

### నిరుపయోగంగా స్టేషన్లలోని వసతులు

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అన్ని వసతులతో నిర్మించినప్రయాణికులు వేచిఉండే గది,మరుగుదొడ్లు 24 గంటలు తాళాల వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాము ఎక్కాల్సిన రైలు కొరకు ప్రయాణికులు లగేజీలతో ప్లాట్ ఫారాలపైనే నిరీక్షించాల్సి వస్తుంది. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీ ఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

-ఎం.రాజేష్, నెల్లూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉక్కు పరిశ్రమలపై ఉక్కుపాదమెందుకు?

**బయ్యారానికి 20 కి.మీ సమీపంలోనే సింగరేణి బొగ్గు గనులున్నాయి. బయ్యారానికి 4.కిమీ సమీపంలో దక్షిణమధ్య రైల్వే లైనుఉంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కానున్న బయ్యారం పెద్ద చెరువు ద్వారా పరిశ్రమకు కావలసిన నీటి అవసరం తీరుతుంది. వేల ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు ఉక్కు పరిశ్రమకు కావలసిన ఖనిజాలు, వనరులన్నీ బయ్యారానికి అందుబాటులో ఉన్నాయి. నీళ్ల తప్ప ఏ వనరులూ ఖనిజాలు అందుబాటులో లేని విశాఖ స్టీల్స్ పెద్దఎత్తున లాభాలు గడిస్తుంటే అన్నీ ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమపెడితే విశాఖకంటే ఎక్కువ లాభాలు రావాలి కాని నష్టాలు ఎలావస్తాయి.**

గౌని ఐలయ్య

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యంకాదని, పరిశ్రమకు అవసరమైనంత ఖనిజ నిల్వలు లేకపోవడం, ఉన్న ఖనిజం కూడా అంత నాణ్యమైనది కాకపోవడం వలన ఇక్కడ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం లేదని కేంద్రపెద్దలు సెలవిచ్చారు. విభజన చట్టంలో సెయిల్ ఆధ్వర్యంలో 30వేల కోట్లతో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేస్తామని, ఆరు నెలల్లో ప్రక్రియ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని కేంద్రం అమలు చేయకుండా ఎనిమిది సంవత్సరాలు సాగదీసి ఇప్పుడు సాధ్యంకాదంటున్నది. బయ్యారం స్టీల్‌ప్లాంట్ ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ. 1969లో రష్యా భాగస్వామ్యంతో బయ్యారంలో పరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ కొందరు ఇక్కడ నక్సలైట్ల ప్రభావాన్ని సాకుగా చూపి వెనక్కి కొచ్చారనే చర్చ కూడా ఉంది. 1954 నుండి బయ్యారం ప్రాంతంలో ఇనుప ఖనిజం మైనింగ్ జరుగుతుంది. కొన్ని మైనింగ్ కంపెనీలు ఇక్కడ ఇనుప ఖనిజాన్ని వెలికి తీసి విదేశాలకు కూడా ఎగుమతి చేశాయి. ఆ తర్వాత 2005లో ఒక మైనింగ్ కంపెనీ 60 ఎకరాలలో లీజు పొంది 2010 వరకు మైనింగ్ నిర్వహించింది. అధికారిక లెక్కల ప్రకారమే నాలుగు లక్షల టన్నుల ముడి ఖనిజాన్ని వీరు వెలికి తీసి తరలించుకుపోయారు. ఈ క్రమంలోనే ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి బయ్యారంతోపాటు గార్ల, నేలకొండపల్లి మండలాల పరిధిలోని మొత్తం ఒక లక్షా41 వేల ఎకరాల పరిధిలోని ఇనుప ఖనిజాన్ని రక్షణ స్టీల్స్‌కు కేటాయిస్తూ 2010 జీవో నెం.69ని విడుదల చేశారు. బయ్యారం ఉక్కును ప్రైవేట్ పరిశ్రమకు కేటాయించడానికి వ్యతిరేకంగా వివిధ పార్టీలు, సంస్థలు పెద్దఎత్తున ఆందోళన సాగించిన ఫలితంగా వైఎస్సార్ మరణానంతరం వచ్చిన రోశయ్యగారు ప్రభుత్వం రక్షణస్టీల్స్ ఒప్పందాన్ని రద్దు చేశారు. 2005 నుండి బయ్యారంలో కొనసాగుతున్న మైనింగ్ లీజులను రద్దు చేయాలని, బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమలను ఏర్పాటుచేయాలనే ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా కొనసాగింది. 2014 ఫిబ్రవరి 18న ఆమోదించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రబిల్లులోని 13షెడ్యూల్‌లో బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేస్తామని కేంద్రప్రభుత్వం పేర్కొంది. ఆంధ్రాకు పోలవరం ప్రాజెక్టు హామీ ఇవ్వడం వలన ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలు ముంపునకు గురవుతున్న నేపథ్యంలో ఊరడింపుగా నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఉక్కు పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందనే విషయాన్ని కూడా గమనంలో ఉంచుకోవాలి. విభజన హామీ అయిన బయ్యారం ఉక్కుపై ప్రజా ఉద్యమాలు జరిగిన సందర్భంలో కంటి తుడుపుగా టాస్క్‌ఫోర్స్ కమిటీలు వేయడం, సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేస్తున్నామని చెప్పడం చేస్తూ వచ్చారు. పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన వనరులను రాష్ట్రం సమకూర్చటం లేదని కొంతకాలం చెప్పారు. సెయిల్ బృందం బయ్యారంతో సహా



ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించింది. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మైనింగ్ శాఖ వాళ్ల జాయింట్‌గా సుదీర్ఘ కాలం సర్వే నిర్వహించారు. ఈ సర్వే అంతా ఇక్కడి ఖనిజం ఎంత ఉంది? దాని నాణ్యతా ప్రమాణాలేంటి? అనే దాని చుట్టూ జరిగాయి. చిట్టచివరకు ఇప్పుడు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైనంత ఇనుప ఖనిజం బయ్యారంలో లేదని,ఉన్న ఖనిజంలో కూడా తగినంత నాణ్యత లేదని తేల్చి ఇక బయ్యారంలో ఉక్కు పరిశ్రమ సాధ్యంకాదని ప్రకటించారు. బయ్యారం ఖనిజంలో నాణ్యత లేదనే వాదన కేంద్రం పదేపదే చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ ఉక్కుపరిశ్రమ దేశానికే తలమానికమైనది. నవరత్న హోదాతోపాటు లక్ష కోట్లకుపైగా ఆస్తులను,వివిధ రాష్ట్రాలలో శాఖలను కలిగిఉన్నది. స్టీల్ పరిశ్రమకు అవసరమైన ఇనుప ఖనిజం, డోలమైట్, బొగ్గు లాంటి ఖనిజాలేవి విశాఖకు అందుబాటులో లేవు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 23 ఇనుప గనులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించిన ప్రభుత్వాలు విశాఖ స్టీల్స్‌కు ఒక్కటంటే ఒక్క క్యాప్టివ్‌మైన్‌ను కూడా కేటాయించలేదు. 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఛత్తీస్‌గడ్, ఒడిశా, రాష్ట్రాల నుండి ఇనుప ఖనిజాన్ని విశాఖస్టీల్స్ తెచ్చుకొంటున్నది. నాలుగైదు వందల కిలోమీటర్ల దూరం నుండి ముడి ఖనిజాలను తీసుకువెళ్తున్న విశాఖస్టీల్స్ లాభాలలో ఎలా నడుస్తుంది? ఒకవేళ వాదన కోసం ఇక్కడి ఇనుప ఖనిజంలో నాణ్యత లేదని అంగీకరించినా బయ్యారానికి 150 కి.మీ దూరం మాత్రమే గల ఛత్తీస్‌గఢ్ నుండి నాణ్యత కలిగిన ఇనుప ఖనిజాన్ని తెచ్చుకోవడానికి ఇబ్బందేమి ఉండదు కదా? విశాఖ స్టీల్స్‌కు వెళ్లే మాదారం డోలమైట్‌గని బయ్యారానికి 10 కి.మీదూరంలోనే ఉంటుంది. బయ్యారానికి 20 కి.మీ సమీపంలోనే సింగరేణి బొగ్గు గనులున్నాయి. బయ్యారానికి 4.కిమీ సమీపంలో దక్షిణమధ్య రైల్వే లైనుఉంది. సీతారామ ప్రాజెక్టు ద్వారా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కానున్న బయ్యారం పెద్ద చెరువు ద్వారా పరిశ్రమకు కావలసిన నీటి అవసరం తీరుతుంది. వేల ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు ఉక్కు పరిశ్రమకు కావలసిన ఖనిజాలు, వనరులన్నీ బయ్యారానికి అందుబాటులో ఉన్నాయి. నీళ్ల తప్ప ఏ వనరులూ ఖనిజాలు అందుబాటులో లేని విశాఖ స్టీల్స్ పెద్దఎత్తున లాభాలు గడిస్తుంటే అన్నీ ఉన్న బయ్యారంలో ఉక్కు పరిశ్రమపెడితే విశాఖకంటే ఎక్కువ లాభాలు రావాలి కాని నష్టాలు ఎలావస్తాయి. పరిశ్రమ ఏర్పాటు సాధ్యాసాధ్యాల గురించి ఇప్పుడు మాట్లాడుకోవాల్సిన సందర్భంకాదు. సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించిన తర్వాతనే 30వేల కోట్లతో సెయిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ పరిశ్రమగా బయ్యారం స్టీల్స్‌ను ఏర్పాటుచేస్తామని విభజన చట్టంలోని 13న పేరాలో పొందుపరిచింది. విభజన చట్టం ఇచ్చిన హామీగా బయ్యారం స్టీల్స్‌ను నిర్మించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. సాధ్యాసాధ్యాలంటే ఇక్కడ ఆదివాసీ చట్టాలకు భంగం కలగకుండా, నిర్వాసిత సమస్యను కనిష్టస్థాయికి తగ్గించి, నిర్వాసితులతోపాటు గిరిజనులకు, స్థానికయువతకు లబ్ధిచేకూరేలా పరిశ్రమ నిర్మాణం చేపట్టడం తప్ప పెట్టాలా వద్దాఅనేదికాదు.విభజన చట్టంలో చేర్చినప్పుడే బయ్యారం ఉక్కుపరిశ్రమ నిర్మాణం ఖరారు చట్టబద్ధంగా నిర్ణయం జరిగిపోయింది. తిరిగి దానిపై చర్చ చేయడంలో అర్థంలేదు. ●

# రష్యా యుద్ధం ఇంకా ఎంత కాలం?

కనుమ ఎల్లారెడ్డి

ఒక అగ్రదేశం చిన్న దేశంతో ఇంతకాలం యుద్ధం చేయడం అందరిని నివ్వెరపరుస్తోంది. దాదాపు తొమ్మిది నెలల నుంచి సాగుతున్న రష్యా,ఉక్రెయిన్ యుద్ధంలో గెలుపెవరిదో, ఎవరి చెప్పుచేతుల్లో ఎవరు ఉండాలి అని తెలియని సందిగ్ధంలో ఇరు దేశాలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇరు దేశాలు పట్టువీడటం లేదు.రాజ్యాల సయోధ్య ఫలించడంలేదు.రాజ్యాలు కూడా కేవలం సానుభూతి చూపిస్తున్నాయే కాని సరైన ప్రణాళికతో వ్యవహరించలేదనిపిస్తోంది. సాక్షాత్తు ఐక్యరాజ్యసమితి చెప్పినా ఫలితం లేకుండా పోయింది. నేటి ఆధునిక యుగంలో యుద్ధం ఇంత దీర్ఘకాలం జరగడం ఇదే ప్రథమం. అదీ ఓ చిన్న దేశంతో. ఇక్కడ ఎవరి బలాలు ఎంత అని బేరీజు వేసుకుంటే రష్యాకే ఎక్కువ బలం ఉందని స్పష్టమవుతోంది. అయితే ఉక్రెయిన్ ధీటుగా ఎదుర్కొంటోంది. అదే ఇప్పటికీ రష్యాకు అంతుపట్టకుండా ఉంది. పశ్చిమ దేశాలు ఎన్ని ఆయుధాలు ఇచ్చినా ఉక్రెయిన్ పోరాట పటిమ కొనియాడదగ్గది. ఇవన్నీ బాగానే ఉన్నాయి. కాని ఇరువైపులా పౌరుల,సైనికుల ప్రాణనష్టం ఎంతో బాధకు గురిచేస్తుంది. సైనికులు అంటే దేశ రక్షణకొరకు ప్రాణాలు సైతం ఇచ్చేవారు. అయినా అనవసరంగా కాలు దువ్వి సైనికుల మరణాలకు ఇరుదేశాలు కారణం అవుతున్నాయి. పాపం రష్యా, ఉక్రెయిన్‌లలో కేవలం సైనికుల మరణం చాలా బాధ కలిగిస్తుంది. దాదాపు పదమూడు వేల మందికిపైగా సైనికులను పోగొట్టుకున్నాం అని ఉక్రెయిన్ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయంలో మాకు ఎటువంటి దాపరికాలు లేవని మా సైనికుల మృతులు వాస్తవంగా పదమూడువేల మంది ఉన్నారని ఇది కచ్చితమైన పారదర్శకతతో చెబుతున్నదని ఉక్రెయిన్ చెప్పడం గమనార్హం. అయితే అమెరికా ఈ విషయంలో రష్యానే ఎక్కువ సంఖ్యలో అంటే లక్షదాక సైనికులను కోల్పోయి ఉండవచ్చునిఇది కచ్చితమైన ఆధారమని అమెరికా ఆర్మీ అధికారులువెల్లడించారు. అయితే యూరోపియన్ అధిపతి ఉర్సులా వొన్డెర్ లెయన్ వాదన మరో రకంగా ఉంది. ఆయన లక్షవరకు ఉక్రెయిన్ సైనికులు మరణించి ఉండవచ్చని చెప్పారు. అయితే ఇది ఇరువైపు



లా ఉండవచ్చని చెప్పారు. ఇదిలా ఉండగా బ్రిటన్‌కు చెందిన ప్రముఖ టివి ప్రెజెంటర్ బేర్ గ్రిల్స్ ఉక్రెయిన్‌లో పర్యటించారు. ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడితో భేటి అయ్యారు. ఉక్రెయిన్‌లో చాలా తీవ్రమైన చలి ఉంది. ప్రజలు చలికి వణికిపోతున్నారు. చాలాచోట్ల మంచుపడటం జరుగుతోంది. ఇదంతా ఒక ఎత్తైతే రష్యా, ఉక్రెయిన్ పౌరుల మౌలికవసతులపై దాడులు జరపడం ప్రజలు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. ఉక్రెయిన్‌కు ప్రతి రోజు గండమే. ప్రతిరోజు వారికి పోరాటమే అయినా ఉక్రెయిన్ ఏ మాత్రం బెదరడం లేదు. ప్రస్తుతం ప్రపంచం ఇప్పటివరకు చూడని ఓ కొత్త జెలెన్స్కీని చూస్తోంది అని గ్రిల్స్ పేర్కొన్నారు. గ్రిల్స్ మాట అటుంచితే రెండు దేశాలు శాంతికోసం ప్రయత్నాలు జరిపితే బాగుండు. ఇప్పటికే యుద్ధం భయానక వాతావరణం ఇరు దేశాల పౌరులు చూశారు. చూస్తున్నారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో పౌరులు, పసిబిడ్డలు, గర్భవతులు మొదలైన వాళ్లగురించి ఎవరు ఆలోచిస్తున్నారు? కనీసం వీరినైన ఈ దేశాలు చూడవా? కరుణించవా? పౌరుల సంక్షేమమే లక్ష్యం అనేవి ఉట్టి మాటలేనా? పౌరులు ఎదుర్కొనే కడగండ్లు వారికి పట్టవా?వారి కళ్లల్లో దైన్యం చూడరా? వారి కోసమైనా మీరు యుద్ధం విరమించలేరా? మీ పట్టుదల పోకడలు ఎంతకాలం? ఎన్నాళ్లు ఈ నరమేధం? శాంతి కోసం ఎందుకు ప్రయత్నాలు చేయరు? మేము అది కూలదోశాము,మా దాడిలో అవి ధ్వంసం అయినాయి అని గొప్పలు చెప్పుకుంటున్నా మిగతా దేశాలు ఎందుకు గట్టిగా పెదవి విప్పడం లేదు. శాంతికోసం దేశాలు ఏకమై ఎందుకు ప్రయత్నాలు చేయవు? ఇదేనా అంతర్జాతీయ సహాయ సహకారం, దేశ భద్రత, పౌరుల సంక్షేమం వీరికి పట్టదా అని సామాన్య పౌరులు నేడు రెండు దేశాలను ప్రశ్నిస్తున్నారు. దేశాలు ఎందుకు బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రతి దేశం శాంతి కోసమే కదా ఉండేది అని పలువురిని వేధిస్తున్న ప్రశ్న. ఒకదేశ పౌరుడిగా, ప్రజల సంక్షేమం, దేశాల ప్రగతి, సుస్థిర అభివృద్ధి సాధించాలంటే రెండు దేశాలు పట్టు వీడాలి. పౌరులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలి. ఏదేశం పైచేయి సాధించామని విర్రవీగరాదు. పౌరుల కోసం ఈ యుద్ధం విరమిస్తున్నామని అని రష్యా, ఉక్రెయిన్‌లు ప్రకటించాలి. ఈ ప్రకటనతో ప్రపంచం సంతోషిస్తుంది. కీవ్, మాస్కో ప్రజలు కూడా హర్షిస్తారు. ●

# సచివాలయాలు గ్రామస్వరాజ్యానికి సోపానాలు

రమాప్రసాద్ ఆదిభట్ల

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనా సంస్కరణల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గ్రామ,వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ఓ పెద్ద మార్పుకు బీజం వేసింది. సచివాలయ వాలంటీర్ వ్యవస్థల ఆలోచన, ప్రజల మేధావుల మన్ననలను అందుకుంటోంది. మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం సాకారమయ్యేందుకు బీజం పడిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అన్ని రాష్ట్రాలూ మన రాష్ట్రంవైపు చూసే విప్లవాత్మక మంచి మార్పు సచివాలయం/ వలంటీర్ వ్యవస్థలని నిపుణులు చెబుతున్నారు. నిజానికి ఏ నూతన వ్యవస్థ వచ్చినా ఆచరణలో కొత్తలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. ప్రతి ఇబ్బందినీ అనుభవజ్ఞుల సూచనలతో సరిదిద్దుకునే ప్రయత్నాలు చేయాలి. లేకపోతే మొత్తానికే ప్రమాదం వచ్చే అవకాశం లేకపోలేదు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పనులన్నీ పారదర్శకంగా జరిగేలా, అంతా ఆన్‌లైన్ చేసేరు. అయితే ఉద్యోగులందరికీ సరిపోయే కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, డివైజర్లు సచివాలయాలకు సమకూరాయా? ఇచ్చిన పరికరాలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయి? నెట్‌వర్క్ సదుపాయం నిరంతరాయంగా అందుతోందా? అరకొర సదుపాయాలతోనే నెట్టుకొస్తున్నారా? ఇత్యాది విషయాలపై అధికార యంత్రాంగం నిశిత దృష్టిపెట్టాలి. విధి నిర్వహణకు, జవాబుదారీతనానికి పటిష్టమైన ప్రోటోకాల్ సచివాలయ వ్యవస్థలో అమలవుతోందా అనేది మరో ప్రశ్న. తర్వాత సచివాలయంలో ఉండే ఉద్యోగులందరూ సమానస్థాయి ఉద్యోగులే. అలాంటప్పుడు సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, సచివాలయంలోనే ఉండే ఏ ఉద్యోగికి రిపోర్ట్ చేయాలి? అందరినీ అజమాయిషీ చేయగలిగే, అధికారులు ఉండే మరో ఉద్యోగి సచివాలయంలో ఉన్నాడా? అనే ప్రశ్నలు రాకమానవు. అయితే సచివాలయాలలో ఏ విభాగానికి సంబంధించిన పని ఆ విభాగం సెక్రటరీదే. అంటే ఎవరి దారి వారిదే. ఒకరు చేసే పనిమీద మరొకరికి కనీస ఆసక్తి, అవగాహన బాధ్యత ఉండదు. ఏదైనా పని అవకపోతే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో, ఎవరికి చెప్పుకుంటే పెండింగ్ పడినపని అవుతుందో తెలీదు. కనీసం ఎవరికి ఫిర్యాదు చేసుకోవాలో కూడా తెలీని పరిస్థితి. అసలు ఫిర్యాదు చేసుకోవడానికి సౌలభ్యమైన ఓ మార్గం సచివాలయాలలో కానీ లేకపోతే కొన్ని సచివాలయాలను కలిపిన ఓ సెంట్రలైజ్డ్ వ్యవస్థ ద్వారా కానీ ఇప్పటివరకు లేనేలేదు. పోనీ 1902 కాల్ సెంటర్ నెంబరుకు ఫోను చేసి ఫలానా పని కాలేదనే ఫిర్యాదుని నమోదు చేయమంటే ఆ ఆప్షన్ మాకు లేదు. ఆ సౌలభ్యం ఇక్కడ లేదనే సమాధానం అట్నుంచి వినిపిస్తుంది. పైగా ఫిర్యాదు అంతా విని ఈ విషయాన్ని మీ సచివాలయంలో చెప్పండి అనే ఉచిత సలహా అట్నుంచి వినబడుతుంది. ఉద్యోగులు చేయాల్సిన పనుల మీద పూర్తి అవగాహన కోసం, క్రమం తప్పని వ్యవస్థాపరమైన నిరంతర శిక్షణా వ్యవస్థ, శిక్షణాతరగతులు ఉండాలి. పైగా ఏవిభాగానికి సంబంధించిన సచివాలయ ఉద్యోగి,ప్రభుత్వంలోని ఆ ప్రధాన విభాగానికి అనుసంధానింపబడి ఉంటాడు. ఉదాహరణకు ఆరోగ్య





కార్యదర్శి ప్రభుత్వ ఆరోగ్యశాఖకు అనుసంధానింపబడి ఉంటాడు. ఆ ఉద్యోగి ఆరోగ్యశాఖ నియమాలకు, పద్ధతులకు అనుగుణంగా పనిచేయాలి. అలాగే తక్కిన ఉద్యోగులు వారికి సంబంధించిన శాఖా నియమాలను ఆచరించాలి. దీని కారణంగా అందరు ఉద్యోగులకు, అన్ని పనుల మీద కనీస అవగాహన ఉండని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక పైస్థాయి అధికారుల క్రమం తప్పని నిరంతర తనిఖీలు, సమీక్షలు, జవాబుదారీ తనం ఖచ్చితంగా ఉండాలి. ముఖ్యమంత్రి ఆ మధ్యకాలంలో వెలిబుచ్చిన అసంతృప్తి, తనిఖీలు నిర్దేశించిన స్థాయిలో జరగడం లేదనే విషయాన్ని చెప్పకనే చెబుతాయి. రెండు సంవత్సరాల కోవిడ్ మహమ్మారి పరిస్థితుల కారణంగా అధికారులకు ఉండే పనిభారం, కొందరి అధికారులకు ఉండే సహజ సిద్ధమైన నిర్లక్ష్యం, అలసత్వం, చిత్తశుద్ధిలోపించడం ఈ పరిస్థితికి కారణాలు కావొచ్చు. ఇక నగరాలు, పెద్ద పట్టణాల సంగతి అలాఉంచుదాం.గ్రామాల్లోని సచివాలయాల్లో పది మంది కార్యదర్శులు అవసరమా? పదిమందికీ సరిపడే పని గ్రామాలలో ఉంటుందా? ఒకవేళ ఉంటే ఎంతకాలం ఉంటుంది? అనేవి మరికొన్ని సందేహాలు. ఉదాహరణకు సర్వేయర్ ఉద్యోగం. ఓ గ్రామానికి సంబంధించి సర్వేయింగ్ పని ఎంతకాలం ఆగ్రామంలో ఉంటుంది? సర్వేయింగ్ పని అయిపోయేక, ఆ ఉద్యోగి ఏ పని చేయాలి? అనే దానిమీద స్పష్టత ఇంకా లేదు. ఇక శాశ్వత సచివాలయం ఉద్యోగులు పదిమందితోపాటు మరో ఇరవైమంది వలంటీర్లు ఉండనే ఉన్నారు. విధులు,విధానాల నిర్వహణలో వలంటీర్లు ఎవరికి జవాబుదారీ అనే విషయంలో పూర్తి స్పష్టత లేదు. అలాగే వలంటీర్లను అజమాయిషీ, నియంత్రణ చేసేది ఎవరనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం లేదు. ఇలాంటి చిన్న సమస్యలు ఎన్నో. ఇలా వ్యవస్థాపరమైన సందేహాలు ఇంకెన్నో. ఇక సచివాలయాలకు అనుసంధానం చేసిన ఐదు వందల పైచిలుకు సేవలలో మెజారిటీ సేవల మీద సచివాలయ సిబ్బందికి అవగాహన లేకపోవడమేమరో సమస్య. విషయాలు తెలుసుకుందామనే చిత్తశుద్ధి గల ఉద్యోగులకు, విషయాలు నేర్చుకునేందుకు నిర్దిష్టమైన సరైన ఓఛానలైజ్ మార్గం లేకపోవడం మరో సమస్య. కొందరు ఉద్యోగులకు విషయాలు తెలుసుకునే ఆసక్తి అంతగాలేకపోవడమూ ఇంకో సమస్య. ఇక ఉద్యోగుల సర్వీసు, ప్రమోషన్ కోణం. కొత్తగా వచ్చిన వ్యవస్థ కాబట్టి ఇంతకుముందున్న వ్యవస్థలకు సంబంధించి అమలులో ఉన్న నియమాలు, నిర్దిష్టమైన నిబంధనలు కారణంగా సంస్థాగతమైన, విభాగపరమైన, న్యాయపరమైన, అర్హతలపరమైన, వ్యక్తిగతమైన ఇబ్బందులు, చిక్కులు లిటిగేషన్లు ఎన్నో ఉండనే ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూపోతే జవాబులు తెలియని ప్రశ్నలు, చిన్న చిన్న సమస్యలు ఎన్నెన్నో. వీటన్నింటికీ ఊపిరి సలుపుకోవడానికి కూడా వీలు కుదరనంత వేగంగా, వ్యవస్థలలో తీసుకొస్తున్న సంస్కరణలూ, కొవిడ్ సృష్టించిన అసాధారణ పరిస్థితులూ కారణాలు. అయితే ఇప్పటికైనా మించి పోయిందేమీలేదు. వీటన్నింటినీ ఓ క్రమమార్గంలో పెట్టేందుకు బాధ్యతయుతమైన కొన్ని పద్ధతులు, చర్యలు చేపట్టాలి. అవసరమైతే ఓ నిపుణుల కమిటీ వేసి లోపాలు సరిదిద్దేందుకు ఏం చేయాలో, సలహాలు సూచనలు తీసుకోవాలి. సానుకూల దృక్పథంతో పాలకులు తలుచుకుంటే ఇవేవీ సరి దిద్దలేనంతటి, ఆచరణ సాధ్యం కానంతటి పెద్ద సమస్యలు కానేకావు. ఇలాంటి చిన్న చిన్న లోపాలు సరిదిద్దిననాడు, పటిష్టమైన మంచి వ్యవస్థలుగా, సచివాలయ వ్యవస్థలు తయారవుతాయి. అందుకు కొంత సమయం కూడా పడుతుంది. ఆశావాహ సానుకూల దృక్పథంతో లోపాలన్నీ సరిచేయబడతాయని ఆశించడం ఏమాత్రం తప్పు కాదు. ●

8-12Pg6exHMNWJQE:Layout 1 12/8/22 12:05 AM Page 1



# రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం మంలం గురవాయిగూడెం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులు మృతి చెందిన విషాద సంఘటన జరిగింది. పుట్లగట్లగూడెం గ్రామానికి చెందిన ఘంటా వెంకన్న, అతని కుమారుడు తేజ (14) ద్విచక్రవాహణంపై మంగళవారం మధ్యాహ్నం జంగారెడ్డిగూడెం వస్తుండగా మార్గమధ్యలో గుర్వాయిగూడెంలో ఆగిఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టి పడిపోయారు. ఆ సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ట్రాక్టర్ వారిపై నుంచి దూసుకుపోయింది. దీంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం తొలుత జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి, అనంతరం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కుమారుడు తేజ మృతి చెందాడు. వెంకన్న పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో గుంటూరు తీసుకెళ్ళారు. గుంటూరు ఆసుపత్రి తండ్రి వెంకన్న బుధవారం మృతి చెందాడు. దీంతో పుట్లగట్లగూడెంలో బుధవారం రాత్రి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు రోడ్లపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# శివయ్య సేవలో విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి



విశాఖ ఉత్తరాధికారికి దారుశిల్ప కళాఖండాన్ని అందిస్తున్న ఎంఎల్ఏ, చైర్మెన్, ఇఓ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని బుధవారం విశాఖ శారద పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం ఏర్పాటు చేసారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు స్వాగతం పలికారు. బ్రహ్మగుడివద్ద స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వామి ఆశీర్వచనాలు తీసుకున్నారు. స్వామి రెండు రోజుల పర్యటనలో బాగంగా మంగళవారం సాయంత్రం ఇక్కడకు వచ్చారు. ఇక్కడి బ్రహ్మగుడి వద్ద పీఠం దేవేరి రాజరాజేశ్వరి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి అభిషేకాలు పూజలు నిర్వహించారు. స్వామి రాక సందర్బంగా స్థానిక దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసారు. ఆయనకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసి పూల ముస్తాబులు చేసారు.

ఉదయం స్వామి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. స్వామి వారు అంతరాలయంలో స్వామి అమ్మవార్లను ఏకాంతంగా దర్శించుకున్నారు. తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఉత్తరాధికారికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేకంగా సత్కరించారు. వేదపండితులచే సత్కరించి స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందించారు. ఏర్పాట్లను ఇఓ వికెసాగర్‌బాబు ఆదేశాలతో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, దేవాదాయశాఖ డెప్యూటీ కమిషనర్ రాణా ప్రతాప్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ హరియాదవ్, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, వేదపండితులు మారుతీశర్మ, శ్రీనివాశర్మలు పాల్గొన్నారు.

# ప్రపంచం నీటి కొరతను ఎదుర్కోబోతోంది నీటిని పొదుపుగా వాడుకోవాలి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** రాబోవు రోజుల్లో ప్రపంచం నీటి కొరతను ఎదుర్కోబోతుందని, విపత్తును ముందుగానే గమనించి నీటిని పొదుపుగా వాడుకోకుంటే సమస్త జీవరాశికి ముప్పు వాటిల్లుతుందని మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ హాలులో యూనిసెఫ్, సార్ద్స్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత ఒక రోజు శిక్షణాతరగతుల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రజలు పారిశుధ్యం, నీటి వాడకం విషయాల్లో మరింత బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. మానవ మనుగడకు ఆరోగ్యకరమైన వాతావరణం అవసరమని, సహజ వనరులను కలుషితం చేసుకుంటే రోగాలు ప్రాప్తిస్తాయని ఆందోళన వ్యక్తంచేశారు. భావి తరాలకు నీటి విలువను తెలిజెప్పాలని కోరారు. మరొక వైస్‌చైర మన్ హఫీజున్నీసా మాట్లాడుతూ సమాజంలో సుస్థిత అభివృద్ధికి మార్పు మన నుండే ప్రారంభం కావాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసర మని, కరోనా నేర్పిన పాఠాలను మర్చిపోకూడదని అన్నారు. సమావేశంలో మెప్మా సిఎంఎం సుజాత, శానిటరీ అధికారి కొండూరి దుర్గాప్రసాదు, సార్ద్స్ సంస్థ అర్బన్ వాష్ ప్రాజెక్టు స్టేట్ కో-ఆర్డినేటర్ బివి రావు, ఆర్‌హెడ్స్ డైరెక్టర్ శ్రీరామకృష్ణ, ఎన్‌టిఆర్‌జిల్లా ఎస్‌బిబిసి సెల్ కోఆర్డినేటర్ శాంతి, రిసోర్స్ పర్సన్ గోవిందరాజులు, ఫెసిలిటేటర్ స్వర్ణ పాల్గొన్నారు.



మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన నీరు పారిశుధ్యం, పరిశుభ్రత ఒక రోజు శిక్షణాతరగతుల్లో పాల్గొని ప్రసంగిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు

# 9న సోనియాగాంధీ జన్మదినోత్సవం రక్తదాన శిబిరం నిర్వహణ

### భారీగా తరలిరావాలి: మల్లు రవి పిలుపు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా డిసెంబరు 9న పెద్ద ఎత్తున రక్తదాని శిబిరం నిర్వహిస్తున్నామని మాజీ ఎంపి మల్లు రవి పిలుపునిచ్చారు. బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో పెద్ద ఎత్తున రక్త దాన శిబిరం ఉందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ శిబిరం లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు వచ్చి పాల్గొనాలన్నారు. రాజీవ్‌గాంధీ కింద ఏదైనా ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ సభ్యులకు చెక్‌లు పంపిణీ మధ్యాహ్నం బోజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.



# ధరణి వల్ల భూములు మళ్లీ దొరల వైపే!

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ధరణి వల్ల భూములు మళ్లీ దొరల వైపు వెళుతున్నాయని మాజీ మంత్రి వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయని, రాజ్యాంగం రాసిన అంబేద్కర్ వల్లనే బలహీన వర్గాలకు మంచి జరిగింద న్నారు. పంజగుట్ట దగ్గర జైభీం కార్యకర్తలను పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో దానకిషోన్ విగ్రహం ధ్వంసం చేయించారన్నార. వైఎస్ విగ్రహం పక్కన అంబేద్కర్ విగ్రహం ఉంటే ఇబ్బంది ఏమిటన్నారు. వైఎస్ షర్మిలకు మోడి ఫోన్ చేశారని, అంటే షర్మిల ఎవరు వదిలిన బాణం అనేది అర్థం అయిందన్నారు. షర్మిల మీద టిఆర్ఎస్ దౌర్జన్యం చేస్తే మోడి ఫోన్ చేశారన్నారు. కానీ అంబేద్కర్ విగ్రహం గురించి అందుకే మాట్లాడారు. ఇందిరాగాంధీ అందరికి సమాన హక్కు కల్పించాలి అని భూములు పంపిణీ చేశారు. ధరణి వల్ల మళ్లీ దొరల వైపు వెళుతున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకువస్తామని, వైఎస్ విగ్రహం ఉండోచ్చుకానీ అంబేద్కర్ విగ్రహం ఉండవద్దా అంటూ ప్రశ్నించారు.

# వీఆర్‌ఒల సాధక బాధకాలను గాలికొదిలేసిన ప్రభుత్వం

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** గ్రామరెవెన్యూ వ్యవస్థకు వీఆర్‌ఓలు పట్టుకొమ్మలని, వారితో గొడ్డు ప్రభుత్వం గొడ్డు చాకిరి చేయించుకుంటుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వారి సాధక బాధకాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిఎం హామీలు గాలి మాటలుగా మిగిలాయని ట్వీట్ చేశారు. వీఆర్‌ఏల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 7:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,157 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5175 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,54,043 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,978మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం నలుగురు కోలుకున్నారు.

మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 68కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో7 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# వ్యవసాయ మంత్రి పేరిట సైబర్ నేరగాళ్ల వాట్సాప్ సందేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** వ్యవసాయ మంత్రి ఎస్ నిరం జన్‌రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు వాట్సాప్ సందేశాలు పంపుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా మంత్రి నిరంజన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు తన ఫొటోను డిపిగా పెట్టుకుని 9353849489 నంబర్‌తో వాట్సాప్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నా రన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఎవరూ ఇటువంటి వాటికి స్పందించవద్దని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో డబ్బులు ఈ నెంబరుకు పంపించవద్దని విజ్ఞప్తి చేశారు.

# గురుద్వారాను సందర్శించిన ప్రిన్స్‌ఛార్లెస్

**లండన్, డిసెంబరు 7:** బ్రిటన్ రాజధాని లండన్‌కు కొద్దిదూరంలో లూటన్‌లో కొత్తగా నిర్మించిన గురునానక్ గురుద్వారాను ప్రిన్స్ ఛార్లెస్ సందర్శించారు. అక్కడప్రత్యేక పూజలునిర్వహించారు. అక్కడ ప్రజల్లో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కిచెన్ వలంటీర్లను కలుసుకున్నారు. సిక్కుపాఠశాలను నిర్వహిస్తున్న వారిని కూడా కలుసుకున్నారు. అనంతరం పంజాబీ, సాంప్రదాయ సంగీతంనేర్చుకుంటున్న విద్యార్థులతో ముచ్చటించారు. ప్రిన్స్ ఛార్లెస్‌కు ఇతర మతాల పిల్లలు ఘనస్వాగతం పలికారు. అక్కడివారికి ప్రిన్స్ భారతీయ సాంప్రదాయం ప్రకారం నమస్తే పెట్టారు. నేలపై కూర్చున్నారు. గురుద్వారాలోని ఏడాదిలో 365 రోజులు శాఖాహారభోజనాన్ని వేడివేడిగా అందిస్తుంది. కరోనవైరస్ చెలరేగిన సమయంలోకూడా గురుద్వారా కోవిడ్ వ్యాక్సిన్ క్లినిక్‌ని కూడా నిర్వహించింది. యూకెలోనే ఇది మొదటిది వ్యాక్సిన్లకు తప్పుడు సమాచారాన్ని నియంత్రించడం కొవిడ్ టీకాలు వేసుకునేలా ే పనిచేసింది.

# ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసే విధంగా అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు

### -ఆర్థిక మంత్రి బుగ్గన, ఐటి మంత్రి గుడివాడ



**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చేసే విధంగా అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును నిర్వహించాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పరిశ్రమలశాఖ ఉన్నతాధికారుల ఆదేశించారు. మార్చి 3,4తేదిల్లో విశాఖలో నిర్వహించే ఈ సదస్సు విదేశియులకు వారు పెట్టుబడులకు ముందుకు వసే రాష్ట్రం ఇచ్చే సహకారాన్ని వివరిం చేదిగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకత, అపార వనరులు, అనుకూల పరిస్థితుల సదస్సులో ప్రతి బిం చించాలన్నారు. గ్లోబల్ సమ్మిటలో పారి శ్రామి కవేత్తలు, పెట్టు బడిదారులు ప్రభా వితం చెందేలా సదస్సు ఉండాలని ఆయన అధికారులకు మార్గదర్శనం చేసారు. బుధవారం సచివా లయంలో రెండో బ్లాక్‌లోని సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సదస్సుపై మంత్రులు బగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్‌నాథ్‌లు సమావేశాన్ని నిర్వహించారు. సదస్సుకు సన్నాహక ఏర్పాట్లుతో పాటు బ్రాండింగ్‌పైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంలో కుడా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశ మందిరాలు. వేదిక ఏర్పాట్లు సహా సదస్సుకు సంబంధించి ఆర్థిక మంత్రి బుగ్గన పలు కీలకాంశాలను ఆర్థిక మంత్రి అధికారులకు జారీ చేసారు. విశాఖ కేంద్రంగా .జరిగే గ్లోబల్ సమి మ్మట్ అంతరా జతీయంగా వివిధ దేశాల్లో జరిగిన సదస్సుల కన్నా అత్యంత ఆకర్షణీయ అంశాలతో ఉండాలని ఐటి మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేసారు.

ఈ సదస్సు నిర్వహణకు ఆ ం ధ్ర విశ్వవిద్యాలయంలో వేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటికే సమ్మిట్ లోగోను ఇటీవల ముఖ్యమంత్రి జగన్ ఆవిష్కరించారని తెలిపారు. పరిశ్రమలశాఖా మంత్రి కరికాల వలవన్, చేనేత, జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత తదితరులు పాల్గొన్నారు.

# తానా ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో కార్టున్‌ల పోటీ

**విజయవాడ,డిసెంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) అంతరా జతీయ స్థాయిలో వ్యంగ్య చిత్రాల పోటీని నిర్వహిస్తోంది. ప్రపంచంలోని ఏ దేశంలో వున్న తెలుగువారు ఈ వ్యంగ్యచిత్రాల పోటీలో పాల్గొన్న వచ్చునన్నారు. సామాజిక, ఆర్థిక, కుటుంబ, హాస్యం కీలకంశాలు వ్యంగ్య చిత్ర రచన ఉండాలి. ఈ కార్టునులను 300 డిపిఐ రిజుల్యూషన్ సైజులో ఉండాలి. కలర్‌లేదా బ్లాక్ అండ్ వైట్‌లో వ్యంగ్యచిత్రాలు ఉండవచ్చును. తానా కార్టూన్ కంటెస్ట్23ఎట్‌దారేట్ ఆఫ్ జిమెయిల్, కాంకు(ఆంగ్లంలో ఈమెయిల్ చిన్న అక్షరాలతో ముద్రించాలి), కార్టునులను పంపడానికి చివరి తేది డిసెంబరు 26వ తేదిలోగా పంపాలి, ఫలితాలు జనవరి12న విడుదల చేస్తారు. పోటీలో 12 అత్యుత్తమ కార్టూనులకు రూ.5వేల చొప్పున, ఉత్తమ కారూ టనులకు 13 మందికి రూ.3వేల చొప్పున ఇస్తారు. ఈ పోటీలకు సంబంధించిన ప్రచార పత్రాన్ని విజయవాడలో తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వహకులు తోటకూర రఘు, ఏపీ కార్టూనిష్టు అసోషియేషన్ ప్రతినిధులు కళాసాగర్, కలిమిశ్రీ, జాకీర్లుతో కలిసి ఆవిష్కరించారు.



తానా కార్టునుల పోటీ ప్రచారపత్రాన్ని ఆవిష్కరిస్తున్న తోటకూర రఘు తదితరులు

# భారీగా లొంగుబాట్లు

≫ బ్లాస్టింగ్‌లో ఇందు పాల్గొన్నారని ఆయన తెలిపారు. 2017 సంవత్సర ంలో ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా లుక్కపాని గ్రామంలో కిల్లో దాసు కు వ్యతిరేకంగా ప్రజా కోర్టు పెట్టి అతని ఇంటిపై కరువుదాడి చేసిన సంఘటనలో మావోయిస్టు కిల్లో ఇందు పాల్గొన్నారని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఈమెతో పాటు స్వచ్ఛంధంగా మరో 34 మంది మిలీషియా సభ్యులు లొంగిపోయారని ఆయన తెలిపారు. లొంగిపోయిన 34 మంది మిలీషియా సభ్యులు కూడా ఎదురుకాల్పులు, ఆస్తుల ధ్వంసం, హత్యలు, ప్రజా కోర్టులు, నేరాలు, ల్యాండ్ మైన్‌లు ఏర్పాటు చేయడం తదితర నేరాల్లో పాల్గొంలూ మావోయిస్టులకు సహకరించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటూ వస్తున్నారని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఎస్పీ ఎదుట లొంగిపోయిన మిలీషియా సభ్యులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పాంగి పూలు, పోత్రంగి ప్రసాద్, బొరిబొరి కృష్ణారావు, బొరిబొరి లక్ష్మయ్య, గొల్లూరి సుందరరావు, కొర్రా అప్పారావు, కిల్లో కృష్ణారావు, పాంగి సత్తిబాబు, వంతల కంగు, వంతలకస్తూ, కిల్లో బిర్సు, వంతల కోమిటి, కొర్రా వీరన్న, వంతల లక్కు, కిల్లో బంగ్రూ, కిల్లో అద్దు, కొర్రసీతు, వంతల సత్తిబాబు, పాంగి కాంగు, పాంగి సన్ను, కొర్రా రంజు, వంతల సన్ను, పాంగి బుచ్చ, కొర్రా మల్కీ, కొర్రా సన్యాసిరావు, గొల్లూరి కృష్ణ, కిల్లో వెంకటరావు, గొల్లూరి లక్ష్మయ్యగొల్లూరి గాసు, పాంగి రాంబాబు, పాంగి శ్రీను, కిల్లో హరిప్రసాద్‌పాంగి కామేశ్వరరావులు ఉన్నారని ఎస్పీ సతీష్‌కుమార్ వివరించారు. లొంగిపోయిన మిలీషియా సభ్యులంతా మావోయిస్టులు చేపట్టె హింసాత్మక సంఘటనల్లో, హత్యల్లో, ప్రజా కోర్టులు నిర్వాహణలో మావోయిస్టుల సమావేశాలకు జనసమీకరణ, భోజనాలు ఏర్పాటు చేయడం, సెంట్రీ మరియు పెట్రోలింగ్ విధులు నిర్వహించడంచేస్తూ ఉండేవారని ఎస్పీ తెలిపారు. పెదబయిలు మండలం కోరుకొండ కట్‌ఆఫ్ ప్రాంతాలలో అత్యంత మారుమూల మావోయిస్టు ప్రాబల్యంగల గిరిజన గ్రామాలైన ఇంజరి, జామిగూడ, గబ్జేడు, గబ్బరమామిడి, మాలసీతకోట, తరాబు, సుల్తాన్‌పుట్టు, జాజిపాలెం, డబల్‌పహడ్, చీకటిపల్లి, కొక్కులగెడ్డ, రోళ్లగెడ్డ, గాజులమామిడి గ్రామాలకు చెందిన వారన్నారు. వీరంతా మావోయిస్టు పార్టీ బెదిరింపులకు భయపడి మిలీషియా సభ్యులుగా నరిచేస్తూ వచ్చారన్నారు. వీరిలో పాంగి నరేష్, అలియాస్ పూలు, పోత్రంగి ప్రసాద్, కిల్లో కిషన్‌జీ అలియాస్ రోశయ్య గొల్లూరి సుందరరావు, కొర్రా సీతు వంటి వారు మావోయిస్టు పార్టీతో తిరుగుతూ కూంబింగ్‌లకు వచ్చే పోలీసులపై మాటు వేసి మందుపాతరలు పేల్చడం, రోడ్లు పనులు చేస్తున్న యంత్రాలను తగులబెట్టడం, పోలీస్ ఇన్‌ఫార్మర్ అనే నెపంతో అమాయక గిరిజనులను ప్రజా కోర్టులు నిర్వహించి హతమార్చడం, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం పోలీసుల సమాచారం ఎప్పటి కప్పుడు మావోయిస్టులకు చేరవేయడం మొదలగు అనేక నేరాల్లో పాలొ గ్నారని ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించారు.

**స్వాధీనం చేసుకున్న ఆయుధాలు**

పెదబయిలు దళం సభ్యరాలు, మిలీషియా సభ్యులను నుంచి కొన్ని ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. వాటిలో మావోయిస్టులు వాడే బయోఫింగ్ కంపెనీ 6 న్యూస్ ప్యాక్‌సెట్‌లు, 5చార్జర్లు, ఒక కంట్రీమేడ్ ఎయిర్ ఫిస్టల్, ఐదు కేజీలు ల్యాండ్ మైన్ ఒకటి, ఐదు కేజీలు కారె డ్క్స్, మూడు క్లైమోర్ మైన్స్(ఒక్కొక్కటీ రెండు కేజీలు), ఒక సిఫ్టీ ఫ్యూస్ కట్ట, ఎలక్ట్రికల్ వైర్ 100 మీటర్లు, పవర్ సప్లై అడాప్టర్, మావోలు వేసుకునే ఆలీవ్ గ్రీన్ యూనిఫాం షర్ట్, మావోయిస్టు బ్యాగులకు పాడ్‌లకు వాడే హుక్ రోల్స్ స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. వీరంతా లొంగిపోవడానికి మావోయిస్టు నాయకులు మహేంద్ర, అశోక్ , రాగేష్, సుందరరావు, అరెస్టు కావడం, సుధీర్, శ్రీకాంత్, శ్రీను వంటి నాయకులు సరెండర్ కావడంతో మొత్తం కొంద్రూమ్ పాకెట్‌కు చెందిన మిలీషియా సభ్యులు జుమడాం, ననుబారి, ఇంజరి, తగ్గుపాలు, బంగారు కొండ వంటి గ్రామాల నుంచి లొంగిపోయామని మిలీషియా సభ్యులు పేర్కొన్నారు. మావోయిస్టులు, మిలీషియా సభ్యుల సమాచారం మా వద్ద ఉన్నాయని స్వచ్ఛంధంగా లొంగిపోతే ప్రభుత్వం తరుపున అన్ని సదుపాయలు పోలీస్ శాఖ ద్వారా అందజేస్తామని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాడేరు సిఐ బి.సుధాకర్, ఎస్ఐ రంజిత్ పాల్గొన్నారు.

# ఎసిబి కోర్టు మెమో కొట్టివేతపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సిట్

**హైదరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసుకు సంబంధించి సిట్‌లో భాగంగా వున్న మొయినాబాద్ పోలీసులు దాఖలు చేసిన మెమోను ఎసిబి కోర్టు కొట్టివేయ డాన్ని సవాల్ చేస్తూ సిట్ అధికారులు హైకోర్టులో బుధవారం నాడు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయగా దీనిపై విచారణ గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భం గా అటు సిట్ తరపు న్యాయవాది, అటు నలుగురు నిందితుల తరపు న్యాయవాది హైకోర్టులో తమ తమ వాదనలు గట్టిగానే వినిపించారు. మొదట దీని పై సిట్ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ ఫాం హౌస్ కుట్రకేసులో సిట్ పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేసిన తరువాతే సంతోష్, జగ్గుస్వామి, తుషార్, శ్రీనివాస్‌లను అనుమానితుల నుంచి నిందితులుగా చేర్చారని తెలిపారు. ఇందులో సిట్ పోలీసులకు ఎవరిపైనా కక్షలేదని, చట్టప్రకారం లభించిన ఆధారాలతోనే నలుగు రిని నిందితులుగా చేర్చారని ఆయన తెలిపారు.

### విచారణ నేటికి వాయిదా

ఇందులో భాగంగా ఈ కేసును విచారిస్తున్న ఎసిబి కోర్టులో మెమో దాఖలు చేశారని, అయితే ఎసిబి కోర్టు తన పరిధిని దాటి ఈ పిటిషన్‌ను కొట్టి వేసిందని, ఇది సరైనది కాదని ఆయన వాదించారు. సిట్ తరపు న్యాయవాది వాదనలను డిఫెన్స్ న్యాయవాది తోసిపుచ్చారు. అసలు ఫాం హౌస్ కేసే అమాంబాపతుగా ఆయన అభివర్ణించారు.

కేవలం రాజకీయ కోణంలో భాగంగానే ఈ కేసును నమోదు చేశారని, సిట్ పోలీసులు చెబుతున్నదంతా కల్పిత కథనాలేనని, ఈ కేసులో అసలు డబ్బేలేదని, అటువంటపుడు కేసు ఎలా నమోదు చేస్తారని ఆయన వాదిం చారు.

మొదట సిట్ అధికారులు ఉదయం దాఖలు చేసిన లం చ్‌మోషన్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించి మధ్యాహ్నం విచారణ చేసింది. అనంతరం దీనిపై ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో నిందితుల తరపున వాదిస్తున్న న్యాయవాదికి ఎసిబి కోర్టు నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. ఎసిబి కోర్టు సిట్ దాఖలు చేసిన మెమోను ఏ పరిస్థితుల్లో కొట్టి వేసిందనే విషయాన్ని, పరిధి దాటి వ్యవహారిం చిందనే అంశాన్ని తాము స్వయంగా పరిశీలిస్తామని హైకోర్టు పేర్కొంటూ అనంతరం దీనిపై విచారణను గురువారం నాటికి వాయిదా వేసింది.

# పసికూనలను కాల్చి చంపిన కసాయితల్లి

### కన్నవారు, కట్టుకొన్న వాడు దూరమయ్యాడన్న ఆవేదన

**రామసముద్రం, డిసెంబరు 7 ప్రభాతవార్త:** రామసముద్రం మండలంలోని కుర ప్పల్లె గ్రామానికి చెందిన జ్యోతి తన పిల్లలను తానే కాల్చి, తాను కాల్చుకోవాలన్న ఉద్దేశ్యంతో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోబోయిన సంఘటన బుధవారం కర్ణాటక బోర్డర్‌లో జరిగింది. కర్ణాటక పోలీసుల కథనం మేరకు పుంగనూరు మండ లంలోని బట్టందొడ్డి గ్రామానికి చెందిన లలితమ్మ, శంకరప్పల కుమార్తె జ్యోతి. అయితే జ్యోతి విద్యాభ్యాసం తన అవ్వతాతల వద్ద జరిగింది. ఈ నేపథ్యంలో కర్ణాటక బోర్డర్‌కు చెందిన ఓ వ్యక్తితో కులాంతర వివాహం చేసుకొంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కలిగారు. కొంతకాలం వీరి సంసారం సజావుగా సాగింది. అయితే ఇటీవల జ్యోతిని భర్త వదిలివేశాడు. పుట్టింటివారు కులాంతర వివాహం సాకుతో ఇంటికి రానివ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది తాను కన్న పిల్లలను తాను తనువు చాలించాలన్న ఉద్దేశ్యంతో కోలార్ జిల్లా ముళబాగల్ పట్టణంకు చెందిన హనుమాన్ బెట్ట బండమీద ఇద్దరి పిల్లలను కిరోసిన్ పోసి నిప్పుపెట్టింది.

తరువాత తానుకూడా నిప్పు పెట్టుకునే లోపు స్థానికులు పల్లిపాల్యం వాసులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి కర్ణాటక పోలీసులు వచ్చేలోపు ఇద్దరు పిల్లల్లో ఒకరు మృతిచెందారు. మరొకరు కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘ టనపై కర్ణాటక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



విజయవాడలో బుధవారం జరిగిన 'జయహో బీసీ... జయ జయహో జగన్' కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తనయ కె.కోటపాడు జడ్పీటీసీ ఈర్లె అనురాధ, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 8 డిసెంబర్ 2022



## వైద్యం కోసం వచ్చే వారికి కనీస సౌకర్యాలు మెరుగుపర్చాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రముఖ వైద్య శాలైన కేజీహెచ్‌కు ప్రతిరోజు అనేకమంది రోగులు వైద్యం కోసం వస్తుంటారని వారికి కనీస సౌకర్యాలు అందేటట్టు వైద్య సిబ్బంది చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కేజీహెచ్ ఆసుపత్రిలో ఓపి స్లిప్, కేస్ షీట్లు మంజూరు చేసే గదిని, క్యూలైన్లను పార్కింగ్ ప్రదేశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేస్ షీట్లు మంజూరు చేసే గదికి మరమ్మతులు చేయాలని అదే విధంగా రోగులు ఒపి స్లిప్‌లు పొందేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రోగులతో పాటు వచ్చే వారికి కూడా మరుగు దొడ్లు ఇబ్బంది లేకుండా నిర్మించాలన్నారు. పార్కింగ్ సదుపాయాన్ని మెరుగుపర్చాలన్నారు. ఓపి గేటు ఎదురుగా ఉన్న మినీ పార్కును సుందరీకరించాలని ఆదేశించారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో కేజీహెచ్ సూపరింటెండ్ మైథిలీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెదబయిలు దళం సభ్యురాలితో పాటు 34 మంది మిలీషియా సభ్యులు

**అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఎదుట లొంగుబాటు- మావోయిస్టులు, మిలీషియా సభ్యులు లొంగిపోతే ప్రభుత్వ రాయితీలు కల్పిస్తాం-అల్లూరి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ వెల్లడి**

పాడేరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త

సిపిఐ మావోయిస్టు పార్టీ పెదబయిలు ఏరియా కమిటీ చెందిన దళసభ్యురాలు కిల్లో ఇందు, అలియాస్ భారతి, గెమ్మిలి భారతితో పాటు మరో 34 మంది అర్మడ్ మిలీషియా సభ్యులు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, సిఆర్‌పిఎఫ్-198 బెటాలియన్ సెకెండ్ కమాన్డెంట్ నోవెల్‌కిశోర్ చౌదరి, సిఆర్‌పిఎఫ్ 234 బెటాలియన్ డిప్యూటీ కామెన్డెంట్ ఎడిజె రాజేష్‌తి, పాడేరు ఎఎస్పీ తుహిన్ సిన్హా వారి ఎదుట బుధవారం స్వచ్ఛంగా లొంగిపోయారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ సతీష్‌కుమార్ లొంగిపోయిన దళసభ్యులు, అర్మడ్ మిలీషియా సభ్యుల వివరాలను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను వెల్లడించారు. పెదబయిలు దళం మావోయిస్టు సభ్యురాలుగా పనిచేస్తున్న కిల్లో ఇందు అలియాస్ భారతి, గెమ్మిలి భారతి పిటిజి సామాజిక వర్గానికి చెందిన ఇందు పెదబయిలు మండలం జామిగూడ పంచాయితీ బడిగూడ గ్రామానికి చెందిన వ్యక్తి. ఈమెను పెదబయిలు ఏరియా కమిటీకి చెందిన చిక్కుడు చిన్నారావు అలియాస్ సుధీర్(డిసిఎం) మిలిషియా సభ్యుడైన నాంగి కామేష్, పాంగి రింగు, పాంగి సుబ్బారావుల ప్రోద్బలంతో 2014లో మావోయిస్టు పార్టీ పెదబయిలు దళం మిలీషియా సభ్యురాలిగా మరియు జననాట్యమండలి ప్రోద్బలంతో పార్టీలో చేరారని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. దళంలో చేరినప్పటి నుంచి మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ 2017 సంవత్సరంలో సుధీర్ డిసిఎం ప్రోద్బలంతో పెదబయిలు దళం సభ్యురాలుగా చేరింది. అప్పటినుంచి ఇప్పటివరకూ పెదబయిలు దళం సుధీర్ టీమ్‌లో మిగతా11లో





## గాజువాకలో సీఐటీఎస్ నైపుణ్య శిక్షణ

**రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మహిళలకు నైపుణ్య శిక్షణ కోసం దేశంలో ప్రత్యేకంగా 19 జాతీయ మహిళా నైపుణ్య శిక్షణా సంస్థలు(ఎన్ఎస్టీఐ) పనిచేస్తున్నట్టు స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ సహాయ మంత్రిమిగతా11లో

## విధుల్లో నిర్లక్ష్యం వహించిన గాజువాక వీఆర్ఓ సస్పెన్షన్

**మరో ఎనిమిది మంది ఏఈఆర్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ**
**ఉత్తర్వులు జారీచేసిన జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున**

విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

ఓటర్ల నమోదు, సవరణ విధుల్లో నిర్లక్ష్యం వహించిన గాజువాక వీఆర్ఓను సస్పెండ్ చేయడంతో పాటు రోల్ అబ్జర్వర్ సమావేశానికి గైర్హాజరైన మరో ఎనిమిది మంది మిగతా11లో

## పిఆర్‌పి చికిత్సతో దీర్ఘకాలిక నొప్పులకు చెక్

**పీఆర్‌పి కలిగిన మొదటి ప్రభుత్వ ఆసుపత్రిగా విమ్స్**
**ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స**



9లో

## బీచ్ సాండ్ బందోబస్తు విధులు భేష్

**క్షణికావేశానికి గురై ఆత్మహత్య నిర్ణయాలు తీసుకొన్న మహిళలను రక్షించిన వైనం**

విశాఖ క్రైం - ప్రభాతవార్త

బీచ్ సాండ్ బందోబస్త్ నిర్వహించే సిబ్బంది ఎంతో అప్రమత్తంగా వ్యవహరిస్తూ పనిచేస్తున్నారు. ఆపదలోనూ, క్షణికావేశానికి గురై ఆత్మహత్య నిర్ణయాలు తీసుకునే వారిని రక్షిస్తూ ప్రశంసలు అధికారులు అందుకొంటున్నారు. బీచ్ సాండ్ బందో బస్త్ డ్యూటీలో ఏఆర్ ఎస్సై శివసీతారామ్ ఒక మహిళ అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో గమనించి అడిగారు. సదరు మహిళ దారి తప్పానని బదులివ్వగా ఏఆర్ ఎస్సైకి అనుమానం వచ్చి అక్కడే విధుల్లో ఉన్న హోం గార్డ్ సహాయంతో సదరు మహిళ దగ్గరికి తిరిగి వెళ్లి మహిళా కుటుంబ సభ్యుల వివరాలు ఆరా తీసి ఫోన్ చేశారు. దీంతో సదరు మహిళ కుటుంబ సభ్యులు మందలించారని బీచ్ రోడ్డులో నడుచుకుంటూ జూ వద్దక వెళుతున్నట్లు తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులకు తిరిగి అప్పగించారు.

**వేరొక సంఘటనలో....**భర్త తాగి కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని ఓ మహిళ ఒత్తిడికి లోనై ఆత్మహత్య ఉద్దేశ్యంతో నేవల్ క్యాంటీన్ మిగతా11లో



## వార్షిక ఆదాయం ఖరారులో రాష్ట్రానిది సవతి ప్రేమ

**గ్రామీణంలో పది వేలు, అర్బన్‌లో 12వేలు నిబంధన దారుణం-పాన్ కార్డు దరఖాస్తు చేస్తే రేషన్ కార్డు గల్లంతు-పేదలపై వైసీపీ సర్కార్ నిబంధనల కత్తి-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు**

ప్రభాతవార్త, విశాఖపట్నం




దారిద్రరేఖకు దిగువనున్న వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు రూపకల్పన చేస్తున్నా వాటిని పేదలకు చేరవేయ డంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవడమే కాకుండా పేదలకు ప్రభుత్వానికి మధ్య నిబంధనల కత్తి వేలాడదీస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్‌రాజు ఆరోపించారు. బుధవారం మిగతా11లో

## చోడవరం మండలంలో కలెక్టర్ పర్యటన

చోడవరం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి బుధవారం చోడవరం మండలం జుత్తాడ లక్కవరం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత జుత్తాడ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనాన్ని పరిశీలించి ఇంకా ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారని ప్రశ్నించారు. 15 రోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవం సిద్ధం చేస్తామని ఎండిఓ శ్యాంసుందర్ తెలిపారు. అనంతరం లక్కవరం గ్రామంలో విస్తృత పర్యటన చేశారు. ఇక్కడ అంగన్వాడీ కేంద్రాన్ని ఉన్నత పాఠశాలను రైతు భరోసా కేంద్రాన్ని మిగతా11లో





## గిరిజన ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**వైద్యాధికారులు స్థానికంగా నివాసం ఉండాలి**
**మాతా శిశు మరణాలు ఏర్పడకుండా మెరుగైన వైద్యం**
**ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ**



9లో

## లక్ష్యాలను చేరుకోండి - లేకపోతే చర్యలు తప్పవు

**- జగనన్న హౌసింగ్‌పై సమీక్ష అధికారుల తీరుపై అసంతృప్తి**
**- ట్రాన్స్‌కో ఏ.ఈ సోకాజ్ నోటీస్**

నక్కపల్లి, డిసెంబర్7,ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగన్న గృహ నిర్మాణాల విషయంలో సకాలంలో పూర్తిచేసేందుకు లబ్దిదారులను ఎందుకు సమన్వయం చేసుకోవడం లేదని, ఆ విధంగా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, అనుకున్న సమయానికి లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి సూచించారు. స్థానిక తహశీల్దార్‌కార్యాలయంలో బుధవారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గ స్థాయి గృహనిర్మాణాల విషయమై గ్రామాల వారీగా సమీక్ష చేశారు. ఈ సమీక్షకు ముందు నక్కపల్లి మండలంలో జగనన్న గృహ నిర్మాణాల మిగతా11లో






## ఘనంగా 60వ సివిల్ డిఫెన్స్ జెండా ఆవిర్భావ దినోత్సవం



విశాఖపట్నం, డిసెంబర్ 7, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని జోనల్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో 60వ సివిల్ డిఫెన్స్ జెండా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజినల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి, ఏడిఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తా, సీనియర్ డివిజినల్ సేఫ్టీ ఆఫీసర్, సివిల్ డిఫెన్స్ ఆఫీసర్ ప్రవీణ్ భాటి, ఇతర శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్తేర్ డివిజన్‌కు చెందిన సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ అన్ని సందర్భాలలో రెస్క్యూ ఆపరేషన్‌ల కోసం ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని భద్రతా ప్రచారాలను నిర్వహించడం ద్వారా మిగతా11లో

## తగ్గిన క్రైం రేట్, రోడ్డు ప్రమాదాలు

**- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి**
**- సిబ్బంది పనితీరును మెరుగు పరుచుకోవాలి -రికార్డులను సక్రమంగా నిర్వహించాలి : ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ తనిఖీలో డిఐజీ హరికృష్ణ**



విశాఖ క్రైం/ఎస్.రాయవరం, ప్రభాతవార్త

మండలంలోని నక్కపల్లి సర్కిల్‌లోని ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌ను డిఐజీ ఎస్.హరికృష్ణ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డిఐజీ రాకతో అధికారులు సిబ్బంది ఘన స్వాగతం మిగతా11లో



## ప్రభుత్వం అప్పులతో ప్రజలకు తిప్పలు : సంధ్యారాణి



**సాలూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వంలో సీఎం జగన్ రెడ్డి పాలన చేతకాక చేస్తున్న అప్పులతో రాష్ట్రంలో అభివృద్ధి లేకపోవడమే కాక నిత్యవసర ధరలు పెరిగి ప్రజల జీవితం అస్తవ్యస్తమై నానా ఇబ్బందులు పడుతున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యరాణి అన్నారు. బుధవారం ఉదయం సాలూరు మండలంలో ఉన్న కొట్టుపరువు గిరిజన పంచాయతీలలో ఆమె ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి" ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " అనే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగం గ ఎరగడవలస, బూర్జి, కొత్తవలస, చింతలవలస గిరిజ న గ్రామాల్లో పర్యటించి వైకాపా ప్రభుత్వం చేస్తున్న అప్పుల గురించి ప్రజలు పడుతున్న తిప్పల గురించి గిరిజన ప్రజలకు వివరించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాలకు చేరుకున్న సంధ్యారాణికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికి హారతులు పట్టారు. ఆమె సంతోషంతో గిరిజన సాంప్రదాయ నృత్యమైన థింసా డాన్స్ గిరిజన మహిళలతో కలిసి చేసి వారిలో ఉత్సాహం నింపారు.

## హిందుస్తాన్ రోవర్స్ శిక్షణ కేంద్రంగా అవంతీస్ కళాశాల



**గరివిడి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల హిందుస్తాన్ రోవర్స్ అండ్ ట్రైనింగ్ కేంద్రంగా ఎంపికైంది. ఈ మేరకు హిందుస్థాన రోవర్స్ రేంజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నట్లు ధృవపరిచారు. మినిస్టరీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ సంస్థ ద్వారా గుర్తింపబడిన హిందుస్థాన్ రోవర్స్ అండ్ రేంజర్స్ అసోసియేషన్ రిసోర్స్ పర్సన్ రామకృష్ణ, సమన్వయకర్త శ్రీనివాస్ చౌదరిలు స్థానిక కళాశాలను సందర్శించి శిక్షణా కేంద్రంగా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రినిసపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ మాట్లాడుతూ శిక్షణ కేంద్రంగా కళాశాల ఎంపికవ్వడం శుభపరిణామమన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా ద్రోణాచార్య అవార్డు బహూకరిస్తారన్నారు. 50 శాతం బస్సు రాయితీతో పాటు అనేక సౌకర్యాలు పొందే అవకాశం ఉందని ఎంతో ఉత్కృష్టత కలిగిన శిక్షణ అవంతీస్ వేదికగా పొందడం ముదావహమన్నారు. విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్దే కేంద్రంగా కళాశాల నిలవడం శుభపరిణామమన్నారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో పంట కోత ప్రయోగం నిర్వహించిన అధికారులు



**దత్తిరాజేరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల వి.కృష్ణాపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో కోమటిపల్లి గ్రామంలో బుధవారం పిరిడి అప్పలనాయుడు అనే రైతు పొలంలో ఐదు మీటర్లు, ఐదు మీటర్లు విస్తీర్ణంలో వరి పంట కోతపై దిగుబడి ప్రయోగం చేసి అంచనా వేయడం జరిగింది వ్యవసాయ విస్తరణ అధికారి నేల కృష్ణ రైతులకు ఐదు ఇంటూ ఐదు విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం జరిపిన తరువాత 15 కేజీల 650 గ్రాములు రావడం జరిగింది ఈ లెక్కన సుమారు ఎకరాకు 25 బస్తాలు దిగుబడి వస్తుందని అంచనా వేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ



**పార్వతీపురం, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** అంటరానితనం, షెడ్యూలు కులాలు, జాతుల వారిపై దాడులను నివారించుటకు జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమర్ధ వంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ అంటరానితనం, అత్యాచారం, దాడులకు గురయిన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించాలన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు సేవాభావంతో పనిచేయాలని తెలిపారు. కేసులు నమోదులో జాప్యం ఉండ కూడదని, కేసు నమోదుకు అవసరమైన ధృవపత్రాలు వెంటనే భాదితులకు అందించాలని అధికారులను ఆదేశించారు. కేసు చార్జిషీటు ఉన్నతాధికారులకు వెంటనే పంపించాలన్నారు. డివిజినల్ స్థాయి సమావేశాలు నిర్వహించి కేసులపై సమీక్ష నిర్వహించాలన్నారు. సరైన సెక్షన్ల ప్రకారం కేసునమోదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పరిహారం తో పాటు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డా.అంబేద్కర్ సహాయ నిధినుండి కూడా పరిహారం అందించుటకు ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. నెలలో ఆఖరి వారంలో ఒకరోజు తహశీల్దార్లు ఒక గ్రామాన్ని సందర్శించి అంటరానితనంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలతో మాట్లాడి వారికి సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు. బాధితులు మైనర్లయితే బాలల సంక్షేమ కమిటీ వారిని పరామర్శించాలని, తరచు వారిని కలుసుకొని వారికి మనోధైర్యాన్ని కలిగించాలని తెలిపారు. అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డా. ఒ.దిలీప్ కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చార్జిషీటు కాపీలను కలెక్టరు కార్యాలయంనకు మరియు సంబందిత అదికారులకు వెంటనే పంపించాలని తెలిపారు. రిపోర్టును పంపిన పిదప రశీదులను తీసుకొని రికార్డులలో పొందుపరచాలన్నారు. కుల దృవీకరణ సర్టిఫికెట్ నిర్ణీత ప్రొఫార్మా 3 ద్వారా తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టరు నూరుల్ కమర్, ఆర్.డి.ఒ. కె.హేమలత, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, సబ్ డివిజినల్ పోలీసు అదికారులు ఎ. సుబాష్, జి.వి.కృష్ణారావు, మురళీధర్, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎ. ఈశ్వరరావు, జిల్లా అగ్నిమాపకఅదికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సచివాలయ స్థలాన్ని పరిశీన

**వంగర, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** వంగర మండలం గ్రామపంచాయతీ పరిధిలోగల సచివాలయం నూతన భవనం నిర్మాణం కొరకు బుధవారం స్థలాన్ని ఆ గ్రామ పంచాయితీ సర్పంచ్ బత్తిని గురువు, ఆ గ్రామ పెద్ద మరి శర్ల. గంగారావుమాస్టరు, ఎంపీటీసీ బంగారు కాంతారావులు స్థలాన్ని పరిశీలించారు.

## ఎవర్ ఇన్.. ఇంకెవరు ఔట్..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** 2024...లేక అంతకు ముందేనా.. సరే.. తేదీ విషయం అటుంచితే ఎప్పుడు ఎన్నికలు జరిగినా గాని ఉమ్మడి విజయనగరం జిల్లాలోని తొమ్మిది నియోజకవర్గా ల్లో ఎన్ని వైసిపి పరం కాబోతున్నాయి..

సిట్టింగులలో ఎవరు మరోసారి సభకు వెళ్ళబోతున్నారు.. అసలు వారిలో ఎంత మందికి టికెట్ రాబోతుంది..!?!? ఇప్పటి పరిస్థితులను బట్టి అంచనా వేస్తే ఉమ్మడి విజయనగరం జిల్లాలో కనీసం నాలుగు స్థానాలు ఈసారి వైసిపికి హుష్ కాకి అయిపోయేట్టు ఉన్నాయని పెద్ద అంచనా..!

ఆ నాలుగు స్థానాలు ఏవి.. ఎవరు ఆ సిట్టింగులు..
ఈ వివరాలతో కూడిన సమగ్ర కథనాలు.. రేపటి నుంచి..

## ఆర్చరీ పోటీలకు వ్యాయామ విద్యార్థులు ఎంపిక



**శృంగవరపుకోట డిసెంబర్ 7 ప్రభాతవార్త :** పంజాబ్ రాష్ట్రంలో ఈనెల 23వ తేదీన జరగనున్న అంతర్ విశ్వ విద్యాలయ ఆర్చరీ పోటీలకు మండలంలోని భవానీ నగర్ గ్రామంలోనున్న డాక్టర్ వరలక్ష్మి వ్యాయమ కళాశాలకు చెందిన ఇద్దరు విధ్యార్దులు ఎంపికైయ్యారు. ఈనెల అయిదువ తేదీన ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అంతర్ కళాశాల ఆర్చరీ పోటీల్లో వ్యాయామం కళాశాలకు చెందిన ఎస్. సాంబశివరావు, ఐ.సాయికిరణ్‌కుమార్ నాయుడులు ఎంపికైయ్యాయారు. ఈమేరకు పంజాబ్‌లోని జరగనున్న అంతర్ విశ్వవిధ్యాలయ ఆర్చరీ పోటీల్లో ఆంధ్రా యూనివర్సిటీ తరుపున ఈ ఇద్దరు పాల్గొననున్నారు. అంతర్ విశ్వ విధ్యాలయ ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఈ ఇద్దరు వ్యాయమ విద్యార్దులను ఆంధ్రా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫసర్ ఎన్.విజయ మోహన్ రావు ,డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల అధిపతి డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి,పొట్నూరు రాజేంద్రప్రసాద్,వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భార్గవ రామ్ ,డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్,బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరమణ తదితరులు అభినందనలు తెలిపారు.

## నంద్యాల సంతలో అన్నా క్యాంటీన్ ప్రారంభం



**పాచిపెంట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** దేశం పార్టీ మండల కార్యదర్శి కోరిపిల్లి సురేష్ ఆర్థిక సాయంతో మండలంలో కేరంగి పంచాయతీ నందేడవలస సంతలో బుధవారం అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు మైదాన ప్రాంతమైన నంద్యాడ వలస సంతలో అన్నా క్యాంటీన్ ఎంతోమంది గిరిజనులకు ఆకలి మంటలు తీరుస్తుందని ఆయన అన్నారు. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఆయన అన్నారు. దేశం పార్టీ అయామ్ లో నియోజకవర్గ స్థాయిలో అన్నా క్యాంటీన్ ఐదు రూపాయలకు భోజనం పెట్టారని ఆయన అన్నారు. పాచిపెంట మండలంలో దేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పాచిపెంటలో కొన్నినెలలు క్రితం తమ పార్టీ నాయకులు ప్రారంభించారని ఆయన అన్నారు. అదేవిధంగా మారుమూల గిరిజన గ్రామాలు గిరిజనులు సౌకర్యం కొరకు ఈ అన్నా క్యాంటీన్ ప్రతి బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిరుపేదల ఆకలి తీర్చడమే దేశం పార్టీ దేయమని ఆయన తెలిపారు. ఈ సంతకు సుమారుగా 30 గిరిజన గ్రామాలు గిరిజనులు తమ నిత్యవసర సరుకు లు కొనుగోలు చేసుకునేందుకు వస్తుంటారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్ పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

**– టిడిపి మహిళా అధ్యక్షురాలు వనజాక్షి**



**నెల్లిమర్ల, డిసెంబరు 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని విస్మరించిందని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆరోపించారు. మండలంలోని పారసాం గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన 'మాటా–మంతి' కార్యక్రమంలో ఆమె పాల్గొని మహిళల సమస్యలు తెలుసుకున్నారు. పలు సమస్యలపై మహిళలు ఆమె వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పింఛను నిలుపుదల, రేషన్ కార్డులు మంజూరు కాకపోవడం తదితర సమస్యలు ఉన్నప్పటికి అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు మహిళలు వనజాక్షి ముందు ఏకరువు పెట్టారు. ప్రభుత్వ తీరుపై ఆ మహిళలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా అధ్యక్షురాలు వనజాక్షి మాట్లాడుతూ మహిళలకు సంక్షేమ పథకాలు అమలుకు సవాలక్ష నిబంధనలు, ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. అర్హులైన వారికి సైతం పథకాలు అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనూరాధ బేగం, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, నెల్లిమర్ల నియోజకవర్గ మహిళా కమిటి అధ్యక్షురాలు చిల్లా పద్మావతి, చీకటి సుహాసిని, కుమారి పాల్గొన్నారు.

## 9వ తేదీలోగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలి




**విజయనగరం, డిసెంబరు 7 ప్రభాతవార్త :** పట్టభద్రులు తమ ఎంఎల్‌సి ఓటును 9వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం వైస్‌చాన్సలర్ జిఎస్ఎన్ రాజుపిలుపు నిచ్చారు. బుధవారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశాలలో ఓటు అనేది వజ్రాయుధం వంటిదన్నారు. ఓటు హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అన్నారు. ఎన్నికల్లో మంచి విజ్ఞత ఉన్న వ్యక్తిని ఎన్నుకునేందుకు మనకున్న ఏకైక ఆయుధం ఓటు అనే విషయం తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్ధి సమయం హేమంత్ కుమార్, ఏయు ఐక్య విద్యార్థి ఫ్రెండ్‌చైర్మన్ గవర జగన్మోహన్, రూప రాంబాబు, గురవయ్య, అల్లిపల్లి గురుమూర్తు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 08 డిసెంబర్ 2022

## రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై విజిలెన్ కొరడా!



**గరుగుబిల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** రేషన్ బియ్యం అక్రమ నిల్వలపై విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. ఉల్లిభద్ర సమీపంలోని కోళ్ళఫాంలో 89.5 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరిసర ప్రాంతాల్లో కార్డుదారుల నుంచి రేషన్ బియ్యం కొనుగోలు చేసి, ప్రదాన రహదారిని ఆనుకుని నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు దాడులు జరిపామని విజిలెన్స్ సిఐ బి.సింహచలం, పౌరసరఫరాలు ఉప తహశీల్దార్ రమణరావు తెలిపారు. మొత్తంగా 177 బియ్యం బస్తాలతో ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించామన్నారు. దీనిపై గరుగుబిల్లి, ఎస్ఐ రాజేష్‌కు ఫిర్యాదు చేశామని చెప్పారు. రేషన్ బియ్యం కొనుగోలు చేసిన వారు వంగర మండలానికి చెందిన వండాన బాస్కరరావు, మోనంగి చంద్రమౌళి, పార్వతీపురంనకు చెందిన మహ్మద్ ఇర్ఫాన్‌ను అదుపులోకి తీసుకున్నామని వారిపై కేసు నమోదు చేయనున్నామని చెప్పారు.

## రోడ్డు విస్తరణతో ఆందోళనలో చిరు వ్యాపారులు



**మక్కువ, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మక్కువ మక్కువ ప్రధాన రహదారి ఇరు వైపులా వెడల్పు చేయడానికి కొలతలు బుధవారం తీయడంతో చిరు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు సాలూరు నుండి మక్కువ మండల కేంద్రానికి రోడ్డు విస్తీర్ణంలోఈ పనులు చేపడుతున్నారు మండల కేంద్రమైన మక్కువ ప్రదాన రహదారిలో ఇరువైపులా ఉన్న దుకాణాలు ఈ రహదారి నిర్మాణం వలన పూర్తిగా తొలగించ వలసి వస్తుందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. కిలోమీటర్ ఈ రహదారి నిర్మాణ కోసం రహదారి ఇరువైపులా సుమారు 50 అడుగులు వెడల్పు చేయడంతో రహ దారి ఇరువైపులా దుకాణాలు తొలగించవలసి వస్తుందని వ్యాపారస్తులు లబోదిబోమంటు న్నారు. సంబంధిత ప్రజా ప్రతినిధులు అధికారులు మానవతా దృక్పథంతో చిరు వ్యాపారస్తులు నడుచుకోవాలని కోరుతున్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి



**కురుపాం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో 13, 14 తేదీల్లో జరుగుతున్నటువంటి సిఐటియు జిల్లా మహాసభలకు మండలంలో అన్ని సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.మన్మథరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కాంప్లెక్స్ వద్ద సిఐటియు మండల నాయకులు ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగినటువంటి ఆశ, వీఆర్ఏ అన్ని అవుట్ సోర్స్, కాంట్రాక్టు ఉద్యోగ సంఘాల అధ్యక్షులతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ అంగన్వాడీ, ఎండిఎం, ఐకెపి తదితర స్కీం వర్కర్లతో గొడ్డు చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వారిని కార్మికులుగా మాత్రం గుర్తించడం లేదన్నారు.కార్మిక వర్గ విముక్తి కోసం పోరాటమే శరణమన్నారు. జిల్లా మహాసభలకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు వస్తు న్నారని పెద్ద ఎత్తున సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘ జిల్లా అధ్యక్షుడు జి. ఈశ్వరరావు , సిఐటియు జిల్లా నాయకులు కోలక అవినాష్, సిఐటియు శ్రామిక మహిళ సంఘాల జిల్లా కార్యదర్శి ఇందిరా, ఆశా వర్కర్ల మండల నాయకులు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్.. పోపులు బిల్లుపై పర్సంటేజీలు వసూలు

**బొబ్బిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ఐసిడిఎస్ పరిధిలోగ్యాస్, పోపుల బిల్లు పెట్టాడానికి అంగన్వాడీ సూపర్‌వైజర్లుకు , పిఓలకు ఎస్‌టిఓలకు 10 శాతం కమిషన్ వసూళ్ళ చేస్తున్నారని వీటిని సిఐటియు తీవ్రంగా ఖండించారు. గ్యాస్, పోపులు, కారం కాయకూరలు, చింతపండుల్లిపాయలువంటకు కావలసిన వస్తువులు ప్రభుత్వం ఒక్కొక్కరికి బాలింతలు, గర్భినీలకు 4.50, 2 రూపాయులు 75 పైసలు చెల్లిస్తున్నది. వీటిని చెల్లిస్తారని వీటిపై బిల్లువస్కూ చేయడం మంచిది కాదని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, సిఐటియూ జిల్లాకమిటీ సభ్యులు ఎ.సురేష్ ఎస్.గోపాల్ అన్నారు.

## రక్షిత మంచినీరు ప్రజలకు దూరం

**– ఎక్కడికక్కడే లీకులు – తాగునీటికి తిప్పలు**









**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో మంచినీటి సరఫరా నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైంది. ఎక్కడికక్కడే పైపులైన్లు లీకులు ఉండటంతో రంగుమారిన నీరు సరఫరా జరుగుతోంది. ఫలితంగా తాగునీటి కోసం ప్రజలు నరకయాతన పడుతు న్నారు. నగరంలో మంచినీటి సరఫరాపై అక్టోబర్‌లో జరిగిన నగరపాలక సంస్థ పాలకవర్గ సమావేశంలో అధికారపార్టీకి చెందిన వార్డు సభ్యులే ఆందోళన వ్యక్తం చేశారు. దీనినిబట్టి నగరంలో మంచినీటి సరఫరా ఏమేరకు జరుగుతోందో అవగతం చేసుకోవచ్చు. ముఖ్యంగా ముషిడిపల్లి వాటర్‌వర్క్స నుంచి వచ్చే ప్రధాన పైపులైన్లు లీకులు అవడంతో బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతోంది. ఈ వాటర్‌వర్క్స ను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు సందర్శించారు. అయినప్పటికీ మంచినీటి సరఫరాలో ఏ మాత్రం ఫలితం కనిపించడం లేదు.

గత రెండు నెలల నుంచి రంగుమారిన నీరుసరఫరా కావడంతో కంటోన్మెంట్ వాటర్‌ట్యాంకు పరిధిలో ఉన్న సుమారు రెండు లక్షల మంది జనాభా తాగునీటి కోసం నానా తిప్పలు పడుతున్నారు. అదేవిధంగా నెల్లిమర్ల, రామతీర్థం వాటర్‌వర్క్స పరిధిలో కూడా ప్రధాన పైపులైన్లు లీకు అవుతున్నాయి. కారణంగా లక్షలాది గ్యాలన్ల నీరు వృధాగా పోతోంది. పైపులైన్ లీకులను అరికట్టడంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ప్రధాన కేంద్రంలో మంచినీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులను పట్టించు కోవడం అనేక విమర్శలకు దారితీ స్తోంది. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నగరంలో మంచినీటి సరఫరా మెరుగుపరిచామని, తెలుగు దేశం పాలనలో నాలుగైదు రోజులకొకసారి నగర ప్రజానీకానికి మంచినీటి సరఫరా చేసేవారని ప్రతీ సమావేశంలోను విమర్శలు చేస్తున్నారు. అయితే ఇప్పుడు బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతున్నా డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి పట్టించుకోవడం లేదని నగర ప్రజలు వాపోతున్నారు. నగరంలో 32,106 కుళాయి కనెక్షన్లు ఉండగా, నెల్లిమర్ల, రామతీర్థాలు వాటర్ వర్క్స నుంచి 11.59 ఎం.ఎల్.డి, ముషిడిపల్లి వాటర్‌వర్క్స నుంచి 10.51 ఎం.ఎల్.డి మంచినీటి సరఫరా జరుగుతోంది. ముషిడిపల్లి వాటర్‌వర్క్స నుంచి గ్రావెటీ పద్దతిలో మంచినీటి సరఫరా జరగడంతో లీకులు అవుతున్నాయి. ఈ కారణంగా మంచినీరు వృధాగా పోవడమే కాకుండా బురదనీరు సరఫరా జరుగుతోంది. ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న గంటస్తంభం రోడ్డులో ప్రధాన పైపులైను లీకు అవడంతో లక్షలాది గ్యాలన్ల నీరు వృధా పోయింది. ఇప్పటికైనా మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించి పైపులైను లీకును అరికట్టి పూర్తిస్థాయిలో రక్షితమంచినీరును సరఫరా చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

# దళారులను ఆశ్రయించ వద్దు : క్రేన్ కమిషనర్



**బొబ్బిలి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** దళారులను ఆశ్రయించవద్దని డిప్యూటి క్రేన్ కమిషనర్ జి.వి.వి సత్యానారాయణ అన్నారు. సంకిలి సుగర్ ప్యాక్టరీద్వారా 51,417 టన్నులు గానుగ చేసామని ఎన్‌సిఎస్ 10,128 టన్నులు చెరుకు ఫ్యాక్టరీకి పంచామని అన్నారు. బీమసింగి 286 టన్నులు, ఇంతవరకు 81 లక్షలు సొమ్ము రైతులు ఖాతాలలో జమైయిందని అన్నారు.రైతులు ముందు అధికార్లువద్ద అగ్రిమెంటు చేసుకొవాలని అన్నారు.అలా చేసుకొంటే కటింగ్ అర్డర్ వస్తుందని అన్నారు. డబ్బుచెల్లించడం కూడా నేరుగా జరుగుతుందని అన్నారు.ఎన్‌సిఎస్ పరిధిలో ఎనిమిది కాటాలు ఉన్నాయని అన్నారు. ఒక టన్నుకు 117 లోడింగుకుఅందజేస్తారని అన్నారు.ఈసంవత్సరం రికవరీ 8.28 వచ్చిందని అన్నా గత సంవత్సరం కంటే పెరిగిందన్నారు. కాటాలు భూర్జి, నిడగల్లు, లక్ష్మిపురం, ఏగోటివలస, రంగరాయిపురం, పక్కి కారాడ, సంకిలిలో 9 కాటాలు ఉన్నాయన్నారు. భీమ సింగ్ 2 కాటాలు ఉన్నాయన్నారు.

**ఎన్‌సిఎస్ సుగర్ ప్యాక్టరీ వేలంకు సిద్ధం :**

ఎన్‌సిఎస్ ప్యాక్టరీద్వారా చెరకు రైతులకు తీవ్ర అన్యాయమే జరిగింది . వేలాది మంది రైతులు నిరంతరం 10సంవత్సరాల నుంచి చెరుకు తీపి పోయి చేదే మిగిల్చారు. ప్యాక్టరీ అనేక అడ్డు మార్గాలతో రైతులకు తీవ్ర అన్యాయంకు గురుచేసి అధికార్లు ప్రజా ప్రతినిధులు యాజమాన్యనికివస్తాను పలికారు. .కోట్లు రూపాయులు సొమ్ము దిగమింగి రైతుల కష్టాన్ని పునాదులు వేసుకొన్నారు. ఆరుగాలం పండించే పంట రోడ్డునపడి ఏడవడం కంటే పూర్తి గా పంటపండించక పోవడంమే శరన్యం అయింది. అయిన అధికార్లుతీరులో మార్పులేదు. దళారులు చెంతకు చేరకండి అంటున్నారు. చెరకు పండించిన గ్రామాలలో అవగాహన ఎక్కడలేకపోవడంతో ధళారులులతో అధికార్లు చేయకలిపినట్లు ఆరోపనులు వినిపిస్తున్నాయి. బాడంగి మండలం తెర్లాం మండలాలో ఎక్కడ కాటాలు లేకపోవడంతో ఈ ఆరోపనులకు బలం చేకూరుతుంది.

# ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ గెలుపు పట్ల సంబరాలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం అంచున ఉండడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. బుధవారం ఆ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా కన్వీనర్ కె.దయానంద్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు ఒకరికొకరు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లుగా ఢిల్లీ మున్సిపాలిటీని ఏకధాటిగా ఏలుతున్న బీజేపీ కంచుకోటను ఆమ్ ఆద్మీ పార్టీ బద్ధలు చేసిందని, ఈ ఎన్నికల్లో ఆప్ గెలుపును అడ్డుకునేందుకు బీజేపీ అనేక ప్రయత్నాలు చేసిందన్నారు. ఆప్ మంత్రి సత్యేంద్ర జైన్‌ను తప్పుడు కేసులతో జైలుకు పంపించడమే కాకుండా, లిక్కర్ స్కామ్ జరిగిందంటూ ఆప్‌పై ఆరోపణలు చేసినా ఢిల్లీ ప్రజలు మాత్రం వాటన్నిటిని తిప్పికొట్టి అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. ప్రధాని మోడీ, అమిత్‌షా విస్తృతంగా ప్రచారం చేసినా ఆప్ గెలుపును అడ్డుకోలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పి.సురేష్, సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, యూత్ కన్వీనర్ రఘుమండ శ్రీను, మహమ్మద్ నయీమ్, కిలాని శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**గరివిడి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** గరివిడి, చీపురుపల్లి జంట పట్టణ కళాశాలలకు చెందిన నలుగురు విద్యార్థులు జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 18న హర్యానాలో జరగనున్న జాతీయ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొననున్నారు. శ్రీరాంనగర్ శ్రీరాంజూనియర్ కళాశాలకు చెందిన వి.లావణ్య, వి.మురళీ కృష్ణలు అండర్ -19 కుస్తీ విభాగంలో రాష్ట్రస్థాయిలో స్వర్ణ పతకాలు సాధించగా చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలకు చెందిన బి.సుభద్ర, లోకేష్‌లు కాంస్య పతకాలు సాదిం చారు. ఈ నలుగురు జాతీయసాథయికి ఎంపికవడం పట్ల ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం.బాస్కరరావు, వృత్తివిద్యా అధికారి ఆర్.సురేష్ బాబు, హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యాపీఠ్ కార్యదర్శి టి.కమలాకరరావు, ఎస్‌డిఎస్, ఎస్.ఆర్.జె కళాశాలల ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, మజ్జి బాస్కరరావు, పి.డి బి.శ్రీనివాస రావులు విద్యార్థులను అబినందించారు. జాతీయ స్థాయి కుస్తీ ఓ.లావణ్య, మురళీకృష్ణ పతకాలు సాదించాలని వారు ఆకాంక్షించారు.

# నల్లబిల్లిలో బుద్ధ మెడిటేషన్ కేంద్రం

**– దేవతామూర్తుల విగ్రహాలు ఏర్పాటు – బుద్ధ పౌర్ణమిసందర్భంగా అన్నసంతర్పణ**



**వేపాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త :** జీవితం ప్రశాంతంగా గడిపేందుకు ధనం కన్నా మంచి గుణం మిన్న.. జీవితంలో ఎంత ధనం సంపాదించామనే దాని కంటే ఎంత ప్రశాంతంగా గడిపామన్నదే ముఖ్యం. అందుకు ఆధ్యాత్మిక చింతన కూడా అంతే ముఖ్యం. ధన సంపాదన కోసం పల్లె వాసులు పట్టణాలకు వలసలు పోతుండగా పట్టణ వాసులు చివరి దశలో ప్రశాంత జీవనం గడిపేందుకు పల్లె బాటలు పడుతున్నారు . ఇదే కోవకు చెందుతారు విశాఖకు చెందిన సీనియర్ సిటిజన్ సత్యప్రసాద్ పరుచూరి. ఆస్తులు అంతస్తులు, కీర్తి ప్రతిష్టలు సంపాదించినప్పటికి మానసిక ప్రశాంతత కోసం ఆయన పల్లె బాటపట్టడం విశేషం. ఈయన తీసుకున్ననిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకం కాగా మరెందరికో ప్రశాంతతను చేకూర్చుతోందని చెప్పవచ్చు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని నల్లబిల్లి గ్రామ సమీపంలో ప్రశాంతతనిచ్చే విధంగా రెండు మూడు ఎకరాల భూమిని కొనుగోలు చేసి చేపట్టిన భవనాల నిర్మాణం, సమకూర్చిన వసతులు మరో ప్రశాంతి నిలయంను గుర్తు చేస్తున్నాయి. ఆ భవనాలు సముదాయంలో ఏర్పాటు చేసిన బుద్ధ మెడిటేషన్ కేంద్రం, ప్రశాంతతకు మారు పేరైన బుద్దుడి విగ్రహం, దేవతా మూర్తులైన శ్రీ షిర్డీసాయిబాబా, గాయిత్రి మాత, దత్తాత్రేయుడు, కృష్ణుడు, వినాయకుడు,ఆంజనేయుడు తదితర విగ్రహాల స్థాపన నిరంతర పూజలు పునస్కరాలను నిర్వహిస్తూ అనేకమందిని భక్తి మార్గం వైపు పయనింప జేస్తు ప్రశాంత జీవనం గడిపేందుకు బాటలు వేశారు. అలాగే పైన పేర్కొన్న విగ్రహాల స్థాపన కోసం 54లక్షల గాయిత్రి నామాలను ప్రతిష్ట చేసి మరో 46లక్షల నామాల లిఖింపులో నిమగ్నమై ఉన్నారు. కాగా ఆశ్రమ వ్యవస్థాపకులు సత్యప్రసాద్ పరుచూరి తనయుడు స్వర్గీయ గౌతమ్ పరుచూరి జయంతినీ పురస్కరించుకొని బుధవారం ఈ మెడిటేషన్ కేంద్రం వద్ద దత్త ??మం నిర్వహించారు. అలాగే ఇక్కడ ప్రతిష్టించిన బుద్ధ పాదాలకు పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలనుండి భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాయవరం నకు చెందిన విశ్రాంత అధికారి నేమాని సన్యాసిరావు, స్థానిక పెద్దలు చిన్నతదితరులు పాల్గొన్నారు.

# బిసి గర్జనకు తరలి వెళ్లిన వంగర వైసీపీ క్యాడర్



**వంగర, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** బుధవారం విజయవాడలో జరిగిన జయహో బీసీగర్జన సభకు వంగర నుంచి ఎంపిపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శనరావు,పటువర్ధనం ఎంపీటిసి ప్రతినిధి తెంటు. జోగి నాయుడు,మండల విప్ ప్రతినిధి తెంటుకుమారి,సాహిత్యాకడమీ డైరెక్టర్ బొంతు వెంకట రావు,మరువాడ సర్పంచు ప్రతినిది మధు,పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు సభలో పాల్గొనుటకు బయలుదేరి వెళ్తున్నారు.

# పాఠశాలను పరిశీలించిన డీఇఓ



**కురుపాం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** కురుపాం మండలం సీతంపేట ప్రాథమిక పాఠశాలను మన్యం జిల్లా విద్యాధికారి ఎస్‌డివి రమణ మూర్తి బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. పాఠశాల పని తీరుపై సంతృప్తి చెందారు. ఆయనతో పాటు ఓపెన్ స్కూల్ డిసి చొక్కాపు శ్రీను పాల్గొన్నారు.

# అడ్డాపు శీల గ్రామంలో సిసిరోడ్డు ప్రారంభం



**పార్వతీపురం రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** అడ్డాపు శీల గ్రామంలో పంచాయతీ నిధులతో గ్రామంలో ఆంజనేయగుడి నుండి మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణం జరుగుతుందని వైఎస్సార్‌సిపి నాయకులు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సహకారంతో ఈ నిర్మాణ కార్యక్రమం జరుగుతుందన్నారు. కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అక్కినేన సుందర్ నాయుడు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ రామోలు పోలమ్మ వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఉంది : సిఐ శ్రీనివాస్



**సాలూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు మీకై మేము, గౌరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక దీప్తి స్కూల్ ఆవరణలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం ఉదయం నిర్వహించారు. దీనికి పట్టణ సీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడు తూ విద్య విద్యార్థులకు జ్ఞానాన్ని సంస్కారాన్ని నేర్పు తోందని, బాగా చదువుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. టీవీ, సెల్ ఫోన్ వల్ల విద్యా ర్థులపై ఎక్కువగా చెడు ప్రభావం పడుతుందని వాటికి దూరంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలన్నారు. విద్యా ర్థినిలు ధైర్యం నింపుకొని సమాజం పట్ల అవగాహన పెంచుకొని ఏ సమస్య వచ్చినా ఎదుర్కోవాలని పలు సూచనలు చేశారు. పట్టణ ఎస్ఐ పాపారావు, మీకై మేము అధ్యక్షుడు దిలీప్ కుమార్, విశ్వానాథం, వెంకటేష్, ఉపాధ్యాయులు కాశీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చురుగ్గా సాగుతున్న సచివాలయ, ఆర్.బి.కె. భవనాల పనులు



**పాచిపెంట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** కేరంగి పంచాయతీ సచివాలయం, ఆర్.బి.కె భవనాలు నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మండలంలో ఏజెన్సీ గిరిజన పంచాయితీ ముఖద్వారమైన నంద్యాడవలస గిరిజన గ్రామంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పనులు చురుగ్గా సాగుతున్నాయి. 41 లక్షల రూపాయలు సచివాలయం భవన నిర్మాణానికి, ఆర్.బి.కె.భవన నిర్మాణానికి 21 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.

# గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం

**– ఐటిడిఎ పీవో నవ్య**



**సీతంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మన్యం ప్రాంతంలో గిరిజన రైతులు పండించే అటవీ ఉత్పత్తులను మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని ఐటిడిఎ పీవో బి నవ్య అన్నారు.బుధవారం గిరిజన ఉత్పత్తులకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు జీడి, పైనాపిల్, పసుపు, కొండచీపుర్లు వంటి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.జీడి మార్కెటింగ్ చేయుటకు వీలుగా ఇటీవల జీడి ప్రొసెసింగ్ యూనిట్లను మంజూరు చేసామన్నారు.వాటిని త్వరితగతిన నిర్వహణలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. జీడి ప్యాకింగ్‌కి అవసరమయ్యే ప్యాకింగ్ వస్తువులు,బార్‌కోడ్,ఐటిడిఎ బ్రాండ్‌తో కూడిన లేబుల్స్ ఇస్తామన్నారు. ఔషధ మొక్కల కోసం ఒక ప్రాజెక్ట్ తయారు చేయాలని సూచించారు.ఇటీవల ఇచ్చిన డికేటి పట్టాలను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసి వారికి 1బి పత్రాలను జారీచేయాలని తహశీల్దార్‌కు సూచించారు.ఈ సమావేశంలో డిహెచ్ఓ సత్యనారాయణరెడ్డి, జీసిసి డిఎం సంధ్యారాణి, పిఏవో హరిక్రిష్ణ, తహశీల్దార్ నర్సింహ మూర్తి, ఎంపిడివో గీతాంజలి,వైకేపి ఏపిడి నారాయణరావు,జీసిసి మేనేజర్ నర్సింహులు, డిటి కుమారి, టిపిఎంయు మండలాల ఏపిఎంలు పాల్గొన్నారు.

# అయ్యప్ప గురుస్వామికి ఘనసన్మానం



**వీరఘట్టం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ఈ ప్రాంతంలో అయ్యప్పస్వామి భక్తులకు గురుస్వామిగా మెలుగుతున్న రాంబాబు స్వామిని విక్రమపురం గ్రామ సర్పంచ్ మాచర్ల మహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. గత కొన్నేళ్లుగా వేలాది మంది భక్తులకు అయ్యప్ప స్వామి మాలధారణ గావించి అందరి మన్ననలు అందుకుంటున్న రాంబాబుస్వామిని సన్మానించేందుకు అనేక ప్రాంతాల నుంచి ఆయన అభిమానులు, భక్తులు తరలివచ్చి పోటీ పడి మరీ సన్మానించి ఆయన ఆశీస్సులను అందుకున్నారు. సర్పంచ్ మహేశ్వరరావు ఆయన సతీమణి ఉదయశ్రీ ముద్దు తనయుడు ఉమేష్ అయ్యప్పస్వామి మాలాధారణ గావించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అయ్యప్పస్వామి పడిపూజతో పాటు ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు శంకరరావు ఎంపిక



**నెల్లిమర్ల, డిసెంబరు 7 ప్రభాతవార్త :** జనవరిలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం సిమ్లాలో జరగనున్న జాతీయ స్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలకు నెల్లిమర్ల నగర పంచాయితీ జరజాపుపేటకు చెందిన కాళ్ల శంకరరావు ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో శంకరరావు చక్కని ప్రతిభ కనబర్చడంతో ఆయనను జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. జాతీయ స్థాయి పోటీల్లో ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. శంకరరావు ప్రస్తుతం దత్తిరాజేరు మండలం గడసాం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. శంకరరావు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు ,జరజాపుపేట గ్రామ పెద్దలు,అధికారులు,కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

# బీసీలే టీడీపీకి వెన్నెముక



**విజయనగరం (ప్రభాత వార్త) :** బీసీలకు జరుగుతున్న అన్యా యంపై ఇదేమి ఖర్మ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా టిడిపి నాయకులు కలెక్టర్ సూర్య కుమారికి కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ బీసీలు అంటేనే టిడిపికి వెన్నుముక వంటి వారని, అటువంటి వారి మధ్య అనేక సమస్యలు సృష్టించి ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కార్పొరేషన్ పేరుతో కుర్చీలు లేని కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు మాట్లాడుతూ బీసీలందరూ కలిసికట్టుగా ఐక్యత ముందుకు వెళ్లి తమ హక్కులను సాధించుకునే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో బీసీలకు ఎప్పుడు ఇటువంటి పరిస్థితి లేదని దుయ్యబట్టారు. జిల్లా పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు మాట్లాడుతూ ఈరోజు రెడ్డిలే అన్నిటికి నాయకులుగా ఉంటూ పెత్తనం చేస్తున్నారన్నారు. మండల అధ్యక్షులు బొద్దుల నర్సింగరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీల మీద అన్యాయాలు అరాచకాలు దారులు జరుగుతున్నాయని మండిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, నగర పార్టీ అధ్యక్షులు ప్రసాద్, కర్రోతు బంగారాజు, జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్



**శృంగవరపుకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ఎస్.కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడమైదానంలో బుధవారం ఉదయం స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి త్రో బాల్ అండ్ 14, 17 బాల బాలికలకు ఎంపిక పోటీలు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగాయి. పోటీల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎల్.వి.రమణ, ప్రధానోపాధ్యాయులు జోగేందర్, జిల్లా వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి కె.సన్యాసినాయుడు, త్రోబాల్ సంఘం కార్యదర్శి లక్ష్మన్ ,పొట్నూరు శ్రీరాములు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు .కిదాకారులనుద్దేశించి సత్యశేకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి క్రీడాకారునికి ఎంతగానో ఉపయోగ పడతాయని క్రీడలు ఆ ద్దం వలన మానసికంగా వారి వారి మేధస్సు పరిపక్వత పొంది బాగా చదువు కలుగుతాడు క్రీడలు చదువులకు అడ్డంకి కావని క్రీడల వలన ఉద్యోగ అవకాశాలు ఉన్నత చదువులకు సర్టిఫికెట్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలియ జేశారు. ఈ పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి గావ్యవహరిస్తున్న ధర్మవరం జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఇక్కడ ఎంపిక అయిన టీములు త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు .ఈ ఎంపిక పోటీలలో 350 మంది క్రీడాకారులు, 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని వీరికి శ్రీ వెంకటేశ్వర మెడికల్ షాప్ యజమాని శ్రీనివాసరాజు సమకూర్చారని తెలిపారు.

# ప్రణాళికలతోనే అభివృద్ధి : డిఎల్‌డివో గోపాలక్రిష్ణ



**సీతంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని డిఎల్‌డివో కె.గోపాలక్రిష్ణ అన్నారు. జిపిడిపి శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజు స్థానిక వైటిసి కేంద్రంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను ఆయన పరిశీ లించి పలు సూచనలు చేసారు.పంచాయతీలు అభివృద్ధి జరగాలంటే ప్రణాళికాబద్దంగా చేయాలన్నారు. ప్రణాళికా తయారీపై మండల స్థాయిలో ఇస్తున్న శిక్షణలను వినియోగించు కోవాలని సూచించారు.ఈ పరిశీలనలో ఆయనతో పాటు ఎంపిడివో గీతాంజలి,ఈఓపిఆర్‌డి సత్యం,సెక్రటరీ ఉన్నారు.

# నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చెయ్యాలి : ఎస్‌ఎఫ్‌ఐ




**విజయనగరం (ప్రభాత వార్త) :** విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మహా సభలు హైదరాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్నా యని, జయప్రదం చేయాలని బుధ వారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు. అనంతరం అఖిల భారత మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులపై నిరంతరం పోరాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మహాసభలు తెలంగాణ గడ్డపై, ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్నాయని, ఈ మహాసభలో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నాశనం చేసే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువస్తుందని, దానిలో భాగంగానే దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో బీజేపీ అనుబంధ అర్‌ఎస్‌ఎస్ భావజాల వైస్ చాన్సలర్‌లని నియమించే ప్రయత్నం చేస్తున్నారని, యూనివర్సిటీ విద్యార్థుల్లో శాస్త్రీయ విద్యను దెబ్బతీసే విధంగా పాఠ్యపుస్తకాల్లో మతభావజాలం ఎక్కించే ప్రయత్నం చేస్తుందని దీన్ని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ విద్యని బలోపేతం చెయ్యాల్సింది పోయి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో టీచర్లుని నియమించి, విద్యార్థులకు పాఠాలు చెప్పించకుండా తక్కువ శాతం గ్రూపుల హాజరు ఉన్న గ్రూప్స్‌ని కాలేజీలలో తీసివేయడం అంటే పేద విద్యార్థులకు విద్యని దూరం చేయడమేనని వెంటనే దీనిని విరామించుకోవాలన్నారు. జిల్లా నుంచి ఐదుగురు ప్రతినిధులు వెళ్తున్నారని, జిల్లాలో ఉన్న సమస్యలని అఖిల భారత మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక రూపొందిస్తామని వీటి జయప్రదం కోసం విద్యారంగ అధికారులు, మేధావులు, శ్రేయోభిలాషులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సీ.హెచ్.వెంకటేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యాదర్శి సీ.హెచ్.రామకృష్ణ పాల్గొన్నారు.

# నేడు జరిగే సమావేశానికి హాజరు కావాలి

**రాజాం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ కోళ్ళ అప్పలనాయుడు అధ్యక్షతన గురువారం ఉదయం 11 గంటలకు సంతకవిటి మండలంలో ఉన్న అన్ని గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపిటిలకు, మాజీ సర్పంచ్‌లకు, మాజీ ఎంపిటిసిలకు, క్లస్టర్ ఇన్‌చార్జిలకు, యూనిట్ ఇన్‌చార్జిలకు, బూత్ ఇన్‌చార్జిలకు, ఇదే ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం సమావేశం నిర్వహించారు. కాబట్టి సంతకవిటి మండల నాయకులు, పెద్దలకు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలకు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు అందరూ తప్పనిసరిగా అందరూ హాజరు కావాల్సిందిగా కోరుతున్నారు.

# సాయిధరమ్‌తేజ్ 'విరూపాక్ష'

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ నటిస్తున్న పాన్‌ఇండియామిస్టిక్ థ్రిల్లర్ చిత్రానికి విరూపాక్ష అనే టైటిల్‌ను నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్‌లో ప్రసాద్ ఐమ్యాక్స్‌లోని బిగ్ స్క్రీన్‌పై ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌ను హీరో సాయిధరమ్‌తేజ్ విడుదలచేశారు.. యంగ్‌టైగర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో ప్రారంబమైన ఈ గ్లింప్స్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. ప్రతిష్టా త్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి సంస్థ, సుకుమార్ రైటింగ్స్‌తోసంయుక్తంగా ఈచిత్రాన్నినిర్మిస్తోంది.. బాపినీడు సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాని నిర్మిస్తున్నారు.. హీరో సాయిధరమ్‌తేజ్ ఈచిత్రం టైటిల్ గ్లింప్స్‌ను విడుదలేచశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా అమ్మకోసం ఈ సినిమా చేశాను అని అన్నారు. ఈసినిమాకు వాయిస్ ఓవర్ ఇచ్చిన ఎన్టీఆర్‌కు థాంక్స్ అన్నారు. ఈచిత్రానికి



సుకుమార్‌గారు స్క్రీన్‌ప్లే అందించటం, నిర్మాణ భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈచిత్ర నిర్మాతలు నాకు ఇచ్చిన సపోర్ట్ మరువలేనిదని అన్నారు..ఈచిత్రంతో దర్శకుడు కార్తీక్ దండును అందరూగుర్తుపెట్టుకుంటారని అన్నారు.. ఈచిత్రం అందరినీ కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుందన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, 1990 బ్యాక్‌డ్రాప్‌లో ఫారెస్ట్ బేస్డ్ విలేజ్‌లో జరిగే కథ ఇది అన్నారు. ఈచిత్రంలో కొత్త సాయిధరమ్‌తేజ్‌ను చూస్తారన్నారు. ఈచిత్రం అందరూతప్పకుండా థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు సతీష్ బీకేఆర్, అశోక్ బండ్రెడ్డి, నటులు శ్యామల, కమలాకర్, రవి, సోనియా ప్రసంగించారు. తెలుగు, తమిళ,కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో వచ్చే ఏడాది ఏప్రిల్ 21న విడుదల అవుతుందన్నారు.

## హిట్ అవ్వాలని కోరుకుంటున్నా: కార్తికేయ

ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ సమర్పణలోయంగ్ హీరో రంజిత్, సౌమ్యమీనన్ జంటగా నటిస్తున్న చిత్రం లెహరాయమి.. డిసెంబర్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. ఇందులో భాగంగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హీరోకార్తికేయ మాట్లాడారు. ఒక మంచి




మూవీని సపోర్ట్‌చేసే అవకాశం వచ్చినందుకు చాలా అనందంగా ఉన్నానని అన్నారు. ఈసినిమాచాలా పెద్దహిట్ అవ్వాలన్నారు. కొత్త సినిమా హిట్ అయితే అంతమంది కొత్తవాళ్లు వస్తారన్నారు. ఎంత మంది కొత్తవాళ్లు వస్తే ఇండస్ట్రీ అంత బాగుంటుందన్నారు.. యూనిట్‌కు అభినందలు అని అన్నారు. కార్యక్రమంలో హీరో రంజిత్, దర్శకుడు రామకృష్ణ, నిర్మాత మద్దిరెడ్డి శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ, సినిమాకు కావాల్సిన అన్నిహంగులు ఈ సినిమాలోఉన్నాయన్నారు.. ఈసినిమాను డిసెంబర్ 9న విడుదల చేస్తున్నామని అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు.

## 'అంతటి మంచి బిగ్ హిట్ అవ్వాలి'

హృషీకేష క్రియేషన్స్, భీష్మా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్, శ్రావ్య(తొలిపరిచయం) జంటగా రాజారెడ్డి పానుగంటి దర్శకత్వంలో వి.సాయిలక్ష్మీ నారాయణ గౌడ్, పి.శ్రవణ్‌కుమార్ సంయుక్తగా నిర్మించిన చిత్రం ఉత్తమ విలన్.. కేరాఫ్ మహాదేవపురం.. అన్ని



కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైన సందర ంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నుఘనంగా జరుపు కుంది.. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు ఆర్జీవీ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్‌ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథ్,దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాజీ ఎమ్మెల్యే నగేష్‌తోపాటుపలువురు యూనిట్ సభ్యులుపాల్గొన్నారు. ఆర్జీవీ మాట్లాడుతూ, ఉత్తమ విలన్ టీజర్ బాగుందన్నారు. లవ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రాన్ని రాజారెడ్డి పానుగంటి , విసాయి లక్ష్మీనారాయణగౌడ , పి.శ్రవణ్‌ఉకుమార్‌లు చాలా చక్కగా తెరకెక్కించారాన్నరు. త్వరలోప్రేక్షకులముందుకు వస్తున్న ఈచిత్రం గొప్ప విజయం సాధించాలని అన్నారు. కార్యక్రమం లోమాజీ ఎమ్మెల్యే ఎల్ఎ నగేష్, ఎసిపి లక్ష్మణ్‌రావు, ప్రముఖ దర్శక, నిర్మాత సత్యారెడ్డి, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాశీ విశ్వనాథ్, చిత్ర నిర్మాత సాయిలక్ష్మీనారయణ గౌడ , చిత్ర దర్శకుడు రాజారెడ్డి పానుగంటి, హరీష్, చిత్ర హీరో విజయ్, హీరోయిన్ శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## దోచేవారెవరురా.. పాట రిలీజ్



ఐక్యూ క్రియేషన్స్ బ్యానర్‌లో బొడ్డు కోటేశ్వరరావు నిర్మాతగా ప్రముఖ దర్శకుడు శివనాగేశ్వరరావు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దోచేవారెవరురా.. ఈ చిత్రం నుంచి కల్లాను అన్ని వగ్రీసూ.. అనే పాటను గుంటూరు మలినేని లక్ష్మయ్య మహిళా కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. యూనిట్ మా కళాశాలకు రావటం సాంగ్ లాంచ్ చేయటం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. కార్య క్రమంలో దర్శకుడు శివనాగేశ్వరరావు, హీరోయిన్ మాళవిక సతీషన్ తదితరులు మాట్లాడారు.



## జనవరి 13న 'వాల్తేరు వీరయ్య' రాక

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి క్రేజీ మెగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ వాల్తేరు వీరయ్య. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. ప్రసుతతం హైదరాబాద్‌లో ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. ఈసినిమా సంక్రాంతికి రానున్న సంగతి తెలిసిందే.. వాల్తేరు వీరయ్య జనవరి13 , 2023 ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ అధికారంగా ప్రకటించారు.. చిరంజీవి సంక్రాంతికి చాలా బ్లాక్‌బస్టర్‌లను అందించారు. పండుగ థియేటర్లలో మాస్ పార్టీని అందించటానికి మరొక బ్లాక్‌బస్టర్ లోడ్ అవుతోంది.. విడుదల తేదీ పోస్టర్‌లో చిరంజీవి వింటేజ్ మాస్ అవతార్‌లో యంగ్, వైబ్రెంట్ షర్ట్, హెడ్ బ్యాండ్‌తో కన్పించారు.. చేతిలో బల్లెం లాంటి ఆయుధం పట్టుకొని వర్షంలో సముద్రంలో పడవ నడుపుతూ పవర్‌ఫుల్‌గా కన్పించారు ఆయన.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మాస్‌మహారాజా రవితేజ కీలకపాత్రలో నటిస్తున్నారు.. మాస్ యాక్షన్‌ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్తాయిలో ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



## @ 'లవ్' చిత్రానికి సెన్సార్ ప్రశంస

టిఎమ్మెస్, ప్రీతమ ఆర్ట్స్ అండ్ ఎస్ఎన్ క్రియేషన్స్ బ్యానర్లపై శ్రీనారాయణ దర్శకత్వంలో విభిన్నమైన కథ, కథనాలతోరాబోతున్న చిత్రం లవ్.. ఈసినిమా డిసెంబర్ 9న విడుదల అవుతుంది.. రామరాజు, సోనాక్షి వర్మ, అభి, ప్రీతి సుందర్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. మహేందర్‌సింగ్, శైలజ తాటిచెర్ల , శ్రీనారాయణ ఈచిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. ఈసినిమాకు యుబైవి సర్టిఫికెట్ అందించారు. సినిమా చాలా బాగుందని సెన్సార్ అభ్యులు అభినందించినట్టు యూనిట్ పేర్కొంది.. చక్కని ఎమోషనల్ థ్రిల్లింగ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈసినిమా సెన్సార్ సభ్యుల నుంచి ప్రశంసలు అందుకుంది.. గిరిజన నేపథ్యంలో స్వచ్ఛమైన ప్రేమకథతోరాబోతున్న ఈసినిమాఎంతగానో ఆకట్టుకుంటుందని అన్నారు. దర్శకుడు శ్రీనారాయణ మాట్లాడుతూ, వైవిధ్యంగా ఉండి, సహజత్వానికి దగ్గరంగా ఉండే చిత్రాలు ఎప్పుడూ విజయాలు సాధిస్తాయని అన్నారు. ఈచిత్రం కూడ ఆ కోవకు చెందినదే అన్నారు. ట్రైబల్ బ్యాక్‌డ్రాప్‌తో రాబోతున్న ఈచిత్రం ఓ కొత్త అనుభూతిని కల్గిస్తుందని అన్నారు.



## 'వీరసింహారెడ్డి' షూటింగ్ కంప్లీట్



నటసింహ నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో భారీ చిత్రం వీరసింహారెడ్డి .. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇటీవల మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రాన్నిదూకుడుగా ప్రమోట్ చేస్తున్నారు నిర్మాతలు.. ఇప్పటికే ప్రతి ప్రమోషన్ మెటీరియల్‌కు భారీ స్పందన రావటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా సినిమా షూటింగ్ పూర్తయింది.. టాకీపార్ట్ మొత్తం పూర్తికాగా, ఒక్క పాట మాత్రమే షూ టింగ్‌కు మిగిలి ఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగు తున్నాయి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తు న్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు యెర్నేని నవీన్, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.

## 'డేంజరస్' హీరోయిన్లు ఎంతో గట్స్‌తో చేశారు: ఆర్జీవీ

ఇద్దరు అమ్మాయిలు ప్రేమించుకుంటే ఎలా ఉంటుందనే కాన్సెప్ట్‌తో డేంజరస్ (మా ఇష్టం) సినిమాను ప్రయోగాత్మకంగా తెరకెక్కించటం జరిగిందని ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ అన్నారు.నైనా గంగూలీ, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో కంపెనీ పతాకంపై ఆయన రూపొందించిన ఈసినిమా ఈనెల9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలోహైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆర్జీవీ మీడియాతో మాట్లాడారు. అబ్బాయిలు, అమ్మాయిలు ప్రేమించుకోవటం అనేది కామన్. ఆ తరహా కథలతోఇప్పటి వరకు వేలాది సినిమాలువచ్చాయి. అయితే దానికి భిన్నంగా ఇద్దరుఅమ్మాయిలు ఎలాంటి పరిస్థితుల్లో ప్రేమలో పడ్డారు.ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు జరిగాయన్న ఆసక్తికరంగా, రసవత్తరంగా సాగే రొమాంటిక్ యాక్షన్ అంశాలు ప్రధానంగా ఈసినిమాను తీశాం.. రెగ్యులర్ కమర్షియల్ అంశాలు ఇందులోఉంటాయని అన్నారు. యూరోపియన్, అమెరికన్ వంటి దేశాల్లో లెస్బియిజమ్ ఉన్నది ఉంది.. కానీ మనదేశంలో 2018లో సుప్రీం కోర్టు కూడ అనుమతి ఇవ్వటంలతో ఈ అంశంతో సినిమా రూపొందించాలన్న అలోచనకు కార్యరూపమే ఇది. లెస్బియిజమ్‌ను సపోర్ట్‌చేస్తూ తీసిన చిత్రం కాదు ఇది.. ఇద్దరు అమ్మాయిలు ఎలాంటి పరిస్థితుల్లో ప్రేమలో పడ్డారు అన్నఅంశాన్ని చూపించాం. ఇద్దఉ అమ్మాయిలు ముద్దుపెట్టుకుంటే చూడాలని చాలామంది మగవాళ్లలో ఉంటుందని ఓసర్వేలో చదివాను.. హీరో డేట్స్ లేకపోయినాఇద్దరు హీరోయిన్లతో కూడ సినిమాలుచేయవచ్చు అన్న ఆలోచన కూడ ఈసినిమాతో మొదలవుతుంది.. ఈసినిమాలోని తమ పాత్రలను ఇద్దరు హీరోయిన్లు ఎంతో ధైర్యంగా చేశారు.. వాస్తవానికి ఇలాంటి పాత్రలు అందరూ చేయలేరు. వారిద్దరు తమ పాత్రల్లో గ్లామర్‌తోపాటుమంచి నటనను కనబరిచారు.. ఇద్దరు అమ్మాయిలతో ఒక డ్యూయెట్ సాంగ్ కూడ పెట్టాం.. ప్రపంచంలోనే ఇలా డ్యూయెట్ సాంగ్ చేయటం ఇదే మొదటిసారి.. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల అవుతున్న ఈసినిమాను తెలుగులో నట్టికుమార్ విడుదల చేస్తున్నారని తెలిపారు.



**రాజకీయ కథతో2 పార్ట్ సినిమాలు వ్యూహం, శపథం..**

ఎపిలో రాజకీయాలు రసవత్తర డ్రామాతో సాగుతున్నాయి.. దీన్ని ఆధారంగా చేసుకుని, వైఎస్ మరణం తర్వాత నుంచి చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలోసాగుతున్న పరిస్థితులను ఎలా తమకు అనుకూలంగా మలచుకున్నారన్న అంశాలతో వ్యూహం సినిమానుతీయబోతున్నాం.. జనవరి నుంచి షూటింగ్ మొదలవుతుంది.. దీనికి పార్ట్2గా శపథం సినిమా చేస్తాను. ఈసినిమాలకు సంబంధించిన ఆర్టిస్టులు, వివరాలను మళ్లీ తెలియజేస్తానని అన్నారు. ఉపేంద్రతో ఒకసినిమా, బిగ్‌బి అమితాబ్‌బచ్చన్‌తో ఒక సినిమాచేయబోతున్నానని అన్నారు.అమితాబ్ సినిమా వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో ఉంటుందని ఆర్జీవీ తెలిపారు.

## మంచి ఎమోషన్స్‌తో 'ఆక్రోశం'

అరుణ్ విజయ్ హీరోగా సిహెచ్ సతీష్‌కుమార్ అసోసియేషన్‌తో శ్రీమతి జగన్మోహిని సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ , మూవీ స్లయిడర్స్ ప్రై.లి బ్యానర్లపై జిఎన్ కుమారవేలన్ దర్శకత్వంలో ఆర్ విజయ్‌కుమార్ నిర్మాతగా రూపొందిన చిత్రం ఆక్రోశం.. యాక్షన్ థ్రిల్లర్ అండ్ ఎమోషనల్ రివేంజ్ డ్రామాగా తెరకెకికన తమిళ చిత్రం సినం నుతెలుగులో ఆక్రోశం పేరుతోడిసెంబర్ 16న భారీగా విడుదల చేస్తున్నారు..ఈమేరకు నిర్మాత విజయ్ కుమార్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ



సందర్భంగా బుధవారం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. నిర్మాత సిహెచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ, ఈచిత్రం తల్లి,తండ్రి, భార్య, కొడుకు ఇలా కుటుంబంలోనిఅన్ని ఎమోషన్స్‌ను బ్యాలెన్స్ చేస్తూ అందరూ కలిసి చూసేవిధంగా ఉంటుందన్నారు. దీంతోపాటు సినిమాలోమంచి యాక్షన్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. డిసెంబర్ 16న ఈచిత్రం విడుదల కానుందని తెలిపారు. కార్యక్రమలో హీరోయిన్ పల్లక్ లల్వాని, హీరో అరుణ్ విజయ్ తదితరులు మాట్లాడారు.

## 'ఓ తండ్రి తీర్పు'

ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్‌పై లయన్ అరిగపూడి విజయ్‌కుమార్ సమర్పణలో లయన్ శ్రీరామ్ దత్తి నిర్మిస్తున్న చిత్రం ఓతండ్రి తీర్పు చిత్రం పోస్టర్ ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ నటుడు నిర్మాత మురళీమోహన్ ఆవిష్కరించారు. రాజేందర్ రాజు కాంచనపల్లి పర్యవేక్షణలో ప్రతాప్ భీమవరపు దర్శకత్వంలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న చిత్రం ఓ తండ్రి తీర్పు. మురళీమోహన్ మాట్లాడుతూ, 1985లో




జయభేరి బ్యానర్‌లో తాను కథానాయకుడిగా నిర్మించిన చిత్రం ఓ తండ్రితీర్పు విజయం సాధించిందన్నారు. నంది అవార్డు కూడ వచ్చిందన్నారు. అది నా జీవితంలో ఒకమైలురాయి అన్నారు. ఇపుడు 37 సంవత్సరాల తర్వాత మళ్లీ అదేపేరుతో వస్తున్న ఈచిత్రం ఘన విజయం సాధించి అవార్డులను అందుకుంటుందన్నారు. ఏవికె ఫిలిమ్స్ అరిగపూడి, విజయ్‌కుమార్ గారికి, నిర్మాత, దర్శకులకు యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు.. కార్యక్రమంలో నిర్మాత శ్రీరామ్ దత్తి, రచయిత దర్శకుడు ప్రతాప్ భీమవరపు, పబ్లిసిటీ డిజైనర్ వివారెడ్డి, పర్యవేక్షకులు కాంచనపల్లి రాజేంద్రరాజు పాల్గొన్నారు.

## అదనపు ఉపాధ్యాయుడు అవసరమంటూ బిట్2 సర్పంచ్ విన్నపం

కొత్తూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరు బిట్2 పరిధిలో గల అడవికొత్తూరు మండల పరిషత్ పాఠశాలలో అదనపు ఉపాధ్యాయుడు అవసరమంటూ మెట్టూరు బిట్2 వంశధార నిర్వాసిత గ్రామ సర్పంచ్ యర్లంకి ధర్మారావు స్థానిక ఇన్‌చార్జ్ మండల విద్యాశాఖాధికారి బోయిన శ్రీధర్‌ను కోరుతూ బుధవారం మండల వనరుల కేంద్రంలో వినతిపత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలలో సుమారు 60 మంది విద్యార్థులు చదువుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎక్కువ మంది పిల్లలు ఉన్న పాఠశాల కావడంతో మీ పరిధిలో ఉన్న మిగులు ఉపాధ్యాయుల్లో ఒకరిని నియమించి పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం ఎంఆర్‌సి భవనంలో సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు.

## ఇంటింటికి సిరిపురం



పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

బుధవారం సీది, గంగుపేట, తీమర, తామర, భూరాగం, కాగువాడ, కొరసవాడ గ్రామాల్లో ఇంటింటికి సిరిపురం కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు పాల్గొని ఆయన యొక్క నినాదాన్ని వినిపించారు. సిరిపురం తేజేశ్వరరావు ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ కలిసి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని తేజేశ్వరరావుకు స్వాగతించారు. ఈ భారీ ర్యాలీలో పడాల షన్ముఖరావు, దారపు గోవిందనాయుడు, మామిడి చిన్నబాబు, పైల భాస్కరరావు, పడాల రాజారావు, గెద్దం తారకేశ్వరరావు, రాము, మామిడి మోహనరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో పాల్గొన్న కలమట సాగర్



పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

28, 31 వార్డుల్లో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. వార్డుల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు, అక్రమ మైనింగ్, ఇసుక, మద్యంపై చేసే దోపిడీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల టీడీపీ అధ్యక్షుడు సైలాడ సతీష్, నల్లి లక్ష్మణరావు, ఆర్.చలపతి, ఇప్పిలి సింహాచలం, బచ్చల వసంత్, నల్లి రాజా, వసంత్, చిన్న, శేఖర్, ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొరసవాడలో డిజిటల్ తరగతులు ప్రారంభించిన మంచు లక్ష్మి

పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సినీనటి మంచు లక్ష్మి డిజిటల్ తరగతులను మంగళవారం ప్రారంభించారు. మూ డు లక్షల రూపాయల విలువ చేసే పరికరాలతో విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. ముందుగా జాతీయ రహదారి గుండా ఓపెన్ టాప్ వాహనంపై నుంచి ఊరేగింపుగా సాగి పాఠశాలకు వచ్చారు. మంచు లక్ష్మిని చూసేందుకు యువకులు, గ్రామస్తులు తరలివచ్చారు.

## రౌతు లక్ష్మీపురం పంచాయతీలో 'ఇదేమీ ఖర్మ' కార్యక్రమం

పాతపట్నం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పాతపట్నం మండలం రౌతులక్ష్మీపురం పంచాయతీ రౌతుపురం గ్రామంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను, ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు, అక్రమ మైనింగ్, ఇసుక, మద్యంపై చేసే దోపిడీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంపోలు మధు, రవివర్మ, మార్కండేయరావు, రాజారత్నం, తిరుపతి, నెల్లి అచ్చుతరావు, నవీన్, కుమార్, మండల, గ్రామ తెదేపా నాయకులు పాల్గొన్నారు. అలాగే పాతపట్నంలోని కుమ్మరివీధిలో టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం మండల అధ్యక్షుడు పైల బాబ్జి ఆధ్వర్యంలో జరిగింది. ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఆరాచక పాలనను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నల్లి లక్ష్మణ, కనకల నారాయణ, బుల్లిబాబు, ఇప్పిలి రాజా, ఆర్.చలపతి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్

ఆమదాలవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాలో 7 డిసెంబర్ 2022 న జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ చేతుల మీదుగా సాయుధ దళాల పతాక దినోత్సవ వేడుకలు కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమయ్యాయి. తొలుత సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ఆయన చేతుల మీదుగా తనవంతు సహాయాన్ని వేశారు. ఈ నిధిని యుద్ధంలో గాయ పడిన మాజీ సైనికులకు, మాజీ సైనికుల వితంతువులకు, వీర మాతలకు మరియు వారి కుటుంబస్తులకు వివిధ రూపాల్లో తిరిగి వస్తుందని చెప్పారు. ఈ నిధికి అందరూ పెద్ద మనసుతో విరాళాలు ఇవ్వాలని కోరారు. ఈ నిధికి పెద్ద మొత్తంలో ఇస్తే ఇన్‌కంటాక్స్ నుంచి కూడా ఎక్సెంప్షన్ వుందని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ.శైలజ, సైనిక సంక్షేమ ఆఫీస్ స్టాఫ్ ఎస్.ఈశ్వరరావు, బి.సుధాకర్, శ్రీకాకుళం మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ పి.ఈశ్వరరావు, జిల్లా మాజీ సైనికుల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, కటకం, స్థానిక ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనాడు ఈఎఫ్ఎంతో రేడియో సిటీ భాగస్వామ్యం

అరసవిల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

భారతదేశంలో సుప్రసిద్ధ రేడియో నెట్‌వర్క్ రేడియోసిటీ తాము ప్రత్యేకమైన సేల్స్ స్ట్రాటజీ భాగస్వామ్యంను రామోజీ గ్రూప్ యొక్క ఈనాడు ఈఎఫ్ఎంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మార్కెట్‌ల కోసం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో రేడియో సిటీ మొత్తం ఆరు రేడియో స్టేషన్‌లను ఈ ప్రాంతంలో కలిగి ఉంది. వీటిలో రెండు ఇప్పటికే హైదరాబాద్, వైజాగ్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి మరియు వరంగల్‌లలో కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈ భాగస్వామ్యంతో ఈ ప్రాంతంలో అతిపెద్ద ఎఫ్ఎం నెట్‌వర్క్‌లలో ఒకటిగా రేడియో సిటీ నిలవడంతో పాటుగా ప్రేక్షకులతో అనుబంధం మరింత బలోపేతం చేసుకుంటూ వారికి సంబంధితమైన కంటెంట్‌ను మరింతగా అందించడం ద్వారా వారి జీవితాలకు సైతం అదనపు విలువను జోడించనుంది. తమ శ్రోతల అభిరుచులను అర్థం చేసుకోవడంలో రేడియో సిటీ ఎల్లప్పుడూ ముందే ఉంటుంది. మరియు విప్లవాత్మక కార్యక్రమాలు మరియు ఐపీలతో తనదైన ప్రత్యేకతను చాటుతుంది. రేడియో సిటీ ఇప్పుడు భారతేదశ వ్యాప్తంగా 39 నగరాలలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ భాగస్వామ్యంతో మరింతగా తమ రేడియోస్టేషన్‌ల ద్వారా చేరుకోవడం సాధ్యం కావడంతో పాటుగా విస్తృత స్థాయిలో ప్రేక్షకులను తమ కంటెంట్ డిస్ట్రిబ్యూషన్ బొకేను విస్తరించడం వీలవుతుంది.

## ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన

ఆమదాలవలస, డిసెంబర్ 7 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు బ్యాంక్ సౌజన్యంతో ఎఎస్‌టి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో సైబర్‌మోసాలు కొరకు టోల్ ఫ్రీ 1930, రిజర్వ్‌బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448 ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కె.గిరిజ శంకర్, పురుషోత్తపురం బ్యాంకు మేనేజర్ కె.మధు గణేష్ వార్డు అందాలు, గుండు మానస, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలస సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్ వెంకటేష్ నిర్వహించారు.

## క్రీడాకారులకి యూనిఫాం పంపిణీ

మందస, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలం లోహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు యూనిఫాం డ్రస్సులు కావాలని స్థానిక గ్రామపెద్దలు, యువకులు జుత్తు తాతారావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జేటిఆర్ యువసేన సభ్యులను పంపించి 8వేల రూపాయలు ఆ గ్రామ కబడ్డీ క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందస మండల తెలుగు యువత అధ్యక్షులు శివంగా వాసు, పాస నియోజకవర్గ యాదవ సామాజికవర్గ యూత్ అధ్యక్షులు సారా రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## సాంకేతిక ఆధారిత వ్యవసాయం పట్ల కోరమండల్ చిత్తశుద్ధి

బలగ, డిసెంబర్ 7 ప్రభాతవార్త

భారతదేశంలో అగ్రశ్రేణి వ్యవసాయ ఉత్పత్తుల సంస్థ అయిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బిఎస్ఇ 506395, ఎన్ఎస్ఇ కోరమాండల్) రైతులకు నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే కాకుండా సంపూర్ణ వ్యవసాయ పరిష్కారాలను అందించడానికి కృషి చేస్తుంది. మురుగప్ప గ్రూప్‌లో భాగంగా వ్యవసాయ రంగంలో సాంకేతికతను పెంపొందించడం మీద తన దృష్టిని నిరంతరం కేంద్రీకరిస్తోంది. వివిధ ప్రదేశాల్లో డ్రోన్ ప్రయోగాలను నిర్వహిస్తుంది. సాంకేతిక ఆధారిత వ్యవసాయంలో వ్యూహాత్మకమైన పెట్టుబడులను కోరమండల్ పెడుతోంది. సూక్ష్మ వ్యవసాయం చేపట్టడం ద్వారా రైతుల ఉత్పాదకతను పెంచడంలో రైతులకు అండగా నిలిచేందుకు అగ్రిటెక్ వినియోగం మీద దృష్టి పెట్టింది. సంస్థ ఒక విభిన్నమైన డ్రోన్ అంకుర సంస్థ అయిన దక్ష అన్‌మ్యాన్డ్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇటీవలే 20 కోట్ల రూపాయల పెట్టుబడులను కూడా పెట్టింది. కోరమాండల్ వారి వెంచర్ క్యాపిటల్ విభాగమైన డేర్ వెంచర్స్ ద్వారా ఈ పెట్టుబడి పెట్టడం జరిగిందని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అరుణ్ అళగప్పన్ చెప్పారు.

## గిరిజన గ్రామాల్లో పంట కోత ప్రయోగాలపై రైతులకు అవగాహన

కొత్తూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని కంఠమా నుగూడ, మహసింగిగూడ గ్రామా ల్లో స్థానిక ఎంపిపి ఎస్.సావిత్రి ఆధ్వర్యంలో పలువురు గిరిజన రైతులకు ప్రకృతి వ్యవసా యంలో పంటకోత ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఎపి సిఎన్ ఎఫ్ ప్రాజెక్టులో భాగంగా ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్, డ్రైవర్ ఎస్.సూర్యనారాయణలు సంయుక్తంగా మాట్లాడుతూ ఈక్రాప్ కటింగ్ వలన ప్రకృతి వ్యవసాయానికి, రసాయనిక వ్యవసాయానికి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోవచ్చున్నారు. తద్వారా మరింత ఎక్కువమంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వస్తారన్నారు. అనంతరం సవర కూర్మారావు అనే రైతు సిసిఇ 22.600 గ్రాముల దిగుబడి వచ్చినట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపిపి ఎస్.సావిత్రి, ఎస్‌డిఎ బాబాజీ మాస్టర్, డ్రైవర్ ఎస్.సూర్యనారాయణ, ఐసిఆర్‌పిలు చిన్నమ్మి కూర్మారావు, ముఖలింగం, గిరిజన రైతులు హాజరయ్యారు.

## నాగభూషణరావు కుటుంబసభ్యులను కలిసిన టీడీపీ నాయకులు

కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



కోటబొమ్మాళి ప్రధాన రోడ్డులోని అరుణ జ్యూయలరీ షాపు యజమాని తంగుడు నాగభూషణరావు కుటుంబ సభ్యులను తన గృహంలో పలువురు టీడీపీ నాయకులు కలుసుకున్నారు. ఇటీవల ఆ షాపులో బంగారం, వెండి, కొంత నగదు చోరీకి గురైన నేపథ్యంలో వీరంతా కలిసి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కలిసిన వారిలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, యువ నాయకులు బోయిన సత్య శ్రీనివాస్, సాసుమంతు ఆనందరావు, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గుండ లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావుతోపాటు పల్లి రాంబాబు, వాన లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## బరాటం రామశేషును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలోని గార మండల ఉపాధ్యక్షుడు బరాటం రామశేషును దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకూర్మంకు చెందిన బరాటం రామశేషు పంచాయతీ అభివృద్ధికి ఎంతో కృషిచేశారని అలాగే గార మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఆయనకు దారుణంగా హత్య చేసిన ఘటన కళింగ కోమటి సామాజిక వర్గంతో పాటు అన్ని సామాజిక వర్గాలకు తీవ్ర విషాదం నింపిందన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## దత్తపీఠంలో ఘనంగా అనఘాష్టమి వేడుకలు

మెళియాపుట్టి, డిసెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని పెద్దపద్మాపురం గ్రామంలో బుధవారం అనఘాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. అయిదు సంవత్సరాల క్రితం గణపతి సచ్చిదానంద స్వామిజీ ఈ పీఠాన్ని సందర్శించడంతో దత్త పీఠంగా పేరు గాంచిందని పలువురు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంటారు. స్వామిజీ గ్రామాన్ని సందర్శించిన నాటి నుంచి గ్రామంలో ఆధ్యాత్మికత పెరిగిందని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## పలాస మున్సిపాలిటీ పరిధిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పలాస, డిసెంబర్ 7 ప్రభాతవార్త

పలాస మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు తాళ్లభద్ర, ఉప్పరపేట, నీలాపురం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గౌతు శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ పెద్దలుపై పెనుభారం వేసి పన్నుల రూపేణా దోచుకుం టుందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబునాయుడుని గెలిపించి చంద్రబాబునాయుడును సిఎం చేయాలని ఇప్పటి నుంచే మనందరం కలిసి ముందుకు పోవాలని గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వజ్జ బాబూరావు, మున్సిపాలిటీ అధ్యక్షులు బిడ్డ నాగరాజు, సప్ప నవీన్, లోడగల కామేష్, గాలి కృష్ణమూర్తి, రవిశంకర్‌గుప్తా, శంకర్, పాండురంగారావు, సురేష్, నాబెల్లి శ్రీనివాస్, జోగమల్లి ఆత్మారావు, కుమ్మారి శివాజీ, చిన్న, పాలిన సూర్యనారాయణ, దట్టి సురేష్, బద్రి శంకర్, శాలిని వెంకట్, లావేటి శ్రీను, చింతల సూర్యనారాయణ, శాలిని ధనరాజ్,పిట్ట రాము, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

కొత్తూరు, డిసెంబర్ 7 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని టెక్కలి సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సోమరాజపురం సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సోమరాజుపురం సచివాలయంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే కొనుగోలు ప్రక్రియ మరింత వేగంగా జరగాలని వ్యవసాయశాఖ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. అలాగే గ్రామంలోని పలువురు రైతులతో మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మకాలు జరపాలని రైతులకు సూచించినట్లు తెలసింది. అలాగే నేరుగా మిల్లర్లతో కూడా చర్చలు జరిపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్రం ద్వారా ఇంత వరకు ముగ్గురు రైతుల నుంచి 25 టన్నులు విక్రయాలు జరిగినట్లు తెలిసింది. 80 కేజీల ధాన్యం బస్తా రూ.1626 చొప్పున కొనుగోళ్లు జరిగినట్లు తెలిసింది. గ్రామంలో ఇంకా సుమారు 20 మంది రైతులు అమ్మకాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో కొత్తూరు తహశీల్దార్ పాము బాల, ఎడి అగ్రికల్చర్ బొడ్డేపల్లి రాజగోపాలరావు, ఎఓ స్వర్ణలత, డెప్యూటీ ఎఓ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు బత్తిలి దీక్షిత్, సచివాలయ కార్యదర్శి సంతోష్‌కుమార్, విఆర్వో గొటివాడ శంకర్, రైతులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలు

సారవకోట, డిసెంబర్ 7 ప్రభాతవార్త

సారవకోటకు చెందిన రోడ్డు కళాశీ బొంటి రామారావు సారవకోట ప్రధాన రహదారి దాటుతుండగా పాతపట్నంనుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కాలు విరిగింది. ద్విచక్ర వాహనంపై వస్తున్న ఉత్తమ్‌కుమార్ శ్రీకాకుళంలో మొబైల్ షాపు వ్యాపారి. పాతపట్నం మొబైల్ షాపులకు డిస్ట్రిబ్యూటర్ పాతపట్నం వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. 108 వాహనంలో ఇరువురికి శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు



ఎల్ఎన్‌పేట,డిసెంబర్7ప్రభాతవార్త :

విధి నిర్వహణలో అధికారులు అలసత్వం వహిస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఎంపీపి రెడ్డి జ్యోతిలక్ష్మి,జడ్పీటీసి కిలారి త్రినాధులు అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపి రెడ్డి జ్యోతిలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కశాఖ పనితీరుపై వివరిస్తుండగా మండలంలో పలు గ్రామాల్లో పశువులసకాలంలో వైద్యం అందక వ్యాధిబారిన పడి తరచుగా మృతి చెందుతున్నాయని పలువురు సభ్యులు పశువైద్యాధికారిని నిలదీశారు.కరకవలస,దబ్బపాడు,చింతలబడవంజ తధితర పంచాయితీల పరిధిలో ఉన్న గ్రామాలకు త్రాగునీటి సమస్య ఉందని పలువురు సభ్యులు తెలిపారు. ట్రాన్స్‌కో ఏఈ పనితీరు సక్రమంగా లేదని పలువురు సభ్యులు ప్రశ్నించారు. మండలంలోని కోవిలాం,బొర్రమాంబపురం తధితర అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని, ఏ క్షణంలో చిన్నారులపై ఏ ప్రమాదం సంబవిస్తుందోనని పలువురు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. మూడునెలల కొకసారి జరుగుతున్న సర్వసభ్యసమావేశానికి అన్ని శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు హాజరు కావాల్సి ఉంది.అందుకు విరుద్ధంగా ఎల్ఎన్‌పేట మండల సర్వసభ్యసమావేశానికి ముఖ్య అధికారులు, ప్రజా ప్రతినిధులు సరిగ్గా హాజరుకాకపోవడంపై మండల సమావేశాలు గాడితప్పుతున్నాయని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యశాఖల అధికారులు సమావేశాలకు డుమ్మాకొట్టి దిగువస్థాయి సిబ్బందిని సమావేశాలకు పంపిస్తే సమస్యలు ఎలా పరిష్కారం జరుగుతాయని పలువురు సర్పంచ్‌లు,ఎంపీటీసిలు అసహనం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో వారిపై చర్యలు తీసుకునేందుకుసంబంధిత శాఖ జిల్లా అధికారులకు నివేధికలు పంపిస్తామని ఎంపీపి రెడ్డి జ్యోతిలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తధితరులు పాల్గొన్నారు.



## రత్తకన్న అంగన్వాడీ కేంద్రం పరిశీలన

ఇచ్ఛాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు రత్తకన్న అంగన్వాడీ కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి పరిశీలించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ, బాలమృతం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పోషక వివరాలు తెలుసుకుని చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూడాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచనలు చేశారు.

## అధిక వేగం ప్రమాదానికి మూలం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

అధిక వేగం ప్రమాదానికి మూలమని సిఐ డివివి సతీష్‌కుమార్ అన్నారు. బెల్లు పడ, ఈదుపురం జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. హెల్మెట్ లేకుండా ప్రయా ణిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఇటీవల జరుగుతున్న వరుసరోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేని వారు మృతి చెందినట్లు వివరించారు. మొదట విడతగా కౌన్సిలింగ్‌తో సరిపెడుతున్నామని, తదుపరి జరిమానాలు ఉంటాయని పదే పదే హెల్మెట్ లేకుండా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై గోవిందరావు పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎంపిసి విభాగంలో గుడియా జ్యోతి 9.64 గ్రేడు పాయింట్లు సాధించారు. అనపాన పూజ 8.24, బెహర కుసుమ 8.08, బిఎ (హెచ్‌ఇపి)లో కె.సోనియా 8.36, బిఎ (హెచ్‌ఓపి)లో లిమాయి స్నేహ 8.09, ఎన్.సోనియా బిజెడ్‌సిలో 7.16, సుచిత్ర పండా బికాంలో 7.7 పాయింట్లు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ ప్రోబిన్‌కుమార్ పాడి, లెక్చరర్లు రామకృష్ణ, సుశాంత్‌కుమార్ జెన్నా, సంతోష్‌కుమార్, దుర్యోధన, గణపతిరావు, నాగేశ్వరరావులు అభినందించారు.

## మండలంలో ఇదేం ఖర్మ రాష్ట్రషానికి




ఇచ్ఛాపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో గత మూడున్నరేళ్ల పాలనలో జరుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం డొంకూరులో నిర్వహించారు. మాజీ ఎఎంసి చైర్మన్ సాడి సహదేవరెడ్డి, లోపింటి పద్మనాభం, శేఖర్, శంకరనారాయణ, లోకనాథం, ఈశ్వరరావు, ప్రసాద్‌రెడ్డి, ధర్మరాజు, చంద్రశేఖర్, పైల రుక్మంగధరెడ్డి, వాసు, సత్యన్నారాయణ, బాబ్జీ, దుర్యోధనరెడ్డి, రామకృష్ణ, నరేంద్ర, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని 1వ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

8-12Pg10:Layout 1 12/8/22 11:43 PM Page 1



# టి20ప్రపంచకప్‌కోసం భారత్ మాకు వీసాలివ్వలేదు

## పాక్ బ్లైండ్‌క్రికెట్ అసోసియేషన్ ధ్వజం

**ఇస్లామాబాద్:** భారత్ పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డులమధ్య వైరం రోజురోజుకూ మరింతపెద్దది అవుతోంది. ఈ ఘర్షణలో తాజాగా పాకిస్థాన్ బ్లైండ్‌క్రికెట్‌కౌన్సిల్ (పిబిసిసి) కూడాచేరింది. టి20 ప్రపంచకప్‌లో ఆడాల్సినతమ క్రికెటర్లకు భారత ప్రభుత్వం వీసాలు ఇవ్వలేదని పిబిసిసి ఆరోపించింది. ఈనెల 5నుంచి 17వరకూ భారత్ వేదికాగా అంధుల టి20 ప్రపంచకప్ జరుగుతోంది. ఈ టోర్నీలోమొత్తం ఏడు జట్లు పాల్గొంటున్నాయి. వాటిలో కప్పు గెలిచే ఫేవరేట్లలో తమజట్టు ఒకటి అన్న పిబిసిసి రాజకీయాలను క్రీడలకు దూరంగా పెట్టాలన్న ఇంగితం కూడా భారత్‌కు లేదని మండిపడింది. దక్షిణాఫ్రికాతో పాక్‌జట్టు ఆడాల్సి ఉండగా వీసా సమస్యల కారణంగా భారత్‌కు తమ జట్టుచేరుకోలేదని తెలిపింది. రాజకీయకారణాలతో భారత్ తమకు వీసాలు ఇవ్వలేదని పిబిసిసి ఆరోపించింది. దివ్యాంగుల క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని, క్రీడలను రాజకీయాలను వేరువేరుగాచూడాలని కోరింది. ముఖ్యంగా దివ్యాంగుల క్రీడల్లో ఈవైఖరి భారత్‌కు తగదని ఆరోపించింది. ఈ సంఘటనను తాము కచ్చితంగా ప్రపంచ బ్లైండ్‌క్రికెట్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపింది.

# బిసిసిఐకి చిక్కులు తెచ్చిన టెస్ట్‌ఛాంపియన్ ఫైనల్స్




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌కోసం అన్ని ఏర్పాట్లుచేస్తున్న బిసిసిఐకి కొత్త చిక్కు వచ్చింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారత్ అర్హత సాధిస్తేఐపిఎల్‌నిర్వహణకు చిక్కులు వస్తాయి. ఇప్పటికే రిటెన్షన్ ముగించిన బిసిసిఐ ఈనెల 23న కొచ్చివేదికగా మినీ వేలంకూడా నిర్వహించనున్నది. రిజిస్ట్రేషన్ కూడా ముగిసింది. 991 మందిప్లేయర్లు ఉన్నారు. వీరిలో 714 మంది భారతీయులు,277మంది విదేశీప్లేయర్లుఉన్నారు. గరిష్టంగా 87 మంది ఆటగాళ్లను ఎంపికచేసుకోవాల్సి ఉంటుంది. మార్చి 31 లేదా ఏప్రిల్ ఒకటవ తేదీ ఐపిఎల్‌ను ప్రారంభిస్తారని అంచనా. ఏప్రిల్ ఒకటవ తేదీ శనివారం కావడంతో ఆరోజే లీగ్‌ప్రారంభించవచ్చు. అహ్మదాబాద్‌లోని మోతేరా స్టేడియంలోనే తొలిమ్యాచ్‌జరుగుతుంది. ఆరంభంలో ఇబ్బందులు లేకపోయినా ముగింపు బిసిసిఐకి చిక్కులు తెస్తోంది. మే 28 లేదా జూన్4వ తేదీ ఐపిఎల్‌ఫైనల్‌నిర్వహించాలనిచూస్తోంది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ను జూన్ తొలివారంలోనే నిర్వహిస్తారు. జట్టు ఫైనల్‌కు అర్హత సాధిస్తే బిసిసిఐ షెడ్యూలు సవరించుకోవాలి. లండన్‌లోని ది ఓవల్ స్టేడియంలో జూన్ ఏడు 11 తేదీలమధ్య టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ జరుగుతుంది. ప్రపంచ టెస్ట్‌ర్యాంకింగ్‌లో టీమిండియా ప్రస్తుతం నాలుగోస్థానంలో ఉంది.




# సిరీస్‌ను బంగ్లాకు అప్పగించిన భారత్

## బ్యాటింగ్, బౌలింగ్‌లో ఘోరంగా విఫలం

### రోహిత్ ఒక్కడే జట్టులో దూకుడు

**ఢాకా:** ఉత్కంఠభరితంగా చివరినిమిషంలోకూడా కొనసాగిన రెండో వన్డేలో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించింది. చివరిలో భారత కెప్టెన్ రోహిత్‌శర్మ సిక్సర్లతో కాసేపు వణికించినా విజయానికి కావాల్సిన పరుగులు సమకూరలేదు. ఈ విజయంతో బంగ్లాదేశ్ మ్యాచ్‌తోపాటు సిరీస్‌ను కూడా సాధించింది. మెహదీ హాసన్ మిరాజ్ సెంచరీతో రాణించి బంగ్లాకు విజయం అందించాడు. సెంచరీ చేయడమే కాకుండా రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుసాధించాడు. టీమిండియా సారథి చివరి ఓవర్‌లో బ్యాటింగ్‌కువచ్చి బంగ్లా జట్టును వణికించాడు. 20 పరుగులురావాల్సినస్థితిలో భారత్‌కు 14పరుగులే వచ్చాయి. ఈ ఓటమితో మ్యాచ్‌తోపాటు భారత్ సిరీస్‌కూడా నష్టపోయింది. బంతితో, బ్యాట్‌తో రాణించిన బంగ్లాజట్టు ట్యాలెంట్‌తో చెలరేగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లాజట్టు 19 ఓవర్లలో 96 పరుగులకే ఆరువికెట్లు కోల్పోయినా అద్భుతంగా పుంజుకుని 50 ఓవర్లలో 271 పరుగులుచేసింది. తొలివన్డేలోభారత్‌కు విజయం దూరంచేసిన మెహిదీహసన్ మిరాజ్ 100 పరుగులుచేసాడు. మరోసారి రాణించి ఒంటిచేత్తో మ్యాచ్‌స్వరూపం మార్చేసాడు. బ్యాట్, బంతితో రెండు వికెట్లుకూలగొట్టి రాణించిన మిరాజ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 272 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనేషాక్ తగిలింది.ఓపెనర్లు శిఖర్‌ధావన్, విరాట్‌కోహ్లీలు తక్కువ స్కోరుకే పెవిలియన్‌చేరారు. ఎబాడట్‌బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ ఐదు, పరుగులకే ఔట్ అయ్యాడు. బంతి ఎడ్జ్‌తీసుకుని వికెట్లను గిరాటేసింది. ముస్తాఫిజుర్‌బౌలింగ్‌లోశిఖర్‌దావన్ ఎనిమిదిపరుగులుచేసి మెహిదీకి క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. తర్వాత శ్రేయస్ అయ్యర్ 82 పరుగులు చేసాడు. అక్షర్‌పటేల్ 56 పరుగులుచేసాడు. భారత్ ఇన్నింగ్స్‌ను కొంతవరకూ చక్కదిద్దారు. అయితే బంగ్లా ఇక్కడే మ్యాచ్‌ను మలుపుతిప్పింది. బౌలింగ్ మార్చడంతో అటాకింగ్‌కువచ్చిన ఎబాడట్ భారీ షాట్లతో ఊపుమీదున్న అక్షర్‌పటేల్‌ను 56వద్ద ఔట్‌చేసాడు.షాట్ ఆడే క్రమంలో షకీబ్‌చేతికి క్యాచ్ ఇచ్చి అక్షర్‌పెవిలియన్‌చేరాడు. ఆ తర్వాత గాయం కారణంగా డగౌట్‌కు పరిమితమైన కెప్టెన్ రోహిత్‌శర్మ బ్యాటింగ్‌కువచ్చాడు. అక్షర్‌పటేల్ ఔట్ అయిన తర్వాత ఎనిమిదోస్థానంలో వచ్చిన రోహిత్‌సిక్సర్లతో బంగ్లా జట్టులో వణుకుపుట్టించాడు.



చివరిలో టెయిలెండర్ బ్యాటర్లనుంచి రోహిత్‌కు సరైన సహకారం లభించకపోవడంతో బంగ్లాను విజయం వరించింది. రోహిత్‌శర్మ 28 బంతుల్లో 51పరుగులు చేసాడు. ముందు టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేసిన బంగ్లాదేశ్ ఆరంభంలోనే టాపార్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఆస్థితిలో మెహిదీ హసన్‌మిరాజ్ మహ్మదుల్లా ఏడో వికెట్‌కు ఏకంగా 148 పరుగులుజోడించారు. దీనితో 19 ఓవర్లలో 96 పరుగులకే ఆరువికెట్లు నష్టంనుంచి బంగ్లాదేశ్ రికవరీ అయి నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 271 పరుగులుచేసింది. ఆరంభంలో భారత్‌పేసర్లు నిప్పులు కురిసే బంతులతో బంగ్లా బ్యాట్స్‌మాన్‌ను ముప్పుతిప్పలు పెట్టినా ఎప్పటిలాగే కీలకసమయంలో చేతులెత్తేసారు. ఫలితంగా 100 పరుగులే కష్టమని భావించిన మ్యాచ్‌లో బంగ్లాజట్టు ఏకంగా 271 పరుగులుచేసింది. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 10 ఓవర్లువేసి 37 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు. మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్ మాలిక్‌లు తలో రెండు వికెట్లుతీసారు. బంగ్లా బౌలర్లలో ఎబాడట్ మూడు వికెట్లు, మెహీదీ హసన్‌మిరాజ్‌రెండు, షకీబుల్‌హసన్‌రెండు,ముస్తాఫిజుర్,మహ్మదుల్లాలు చెరోవికెట్‌తీసారు.

# పెనాల్టీ షూటౌట్‌లో స్పెయిన్‌పై మొరాకో విజయం



## క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరిన జట్టు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌లో మరోసంచలనం నమోదయింది. నాకౌట్స్ మ్యాచ్‌లో బలమైన స్పెయిన్‌ను పసికూన మొరాకో ఓడించింది. ఎక్స్‌ట్రా టైమ్ ఇచ్చినా రెండుజట్లు కనీసం ఒక్కగోల్‌కూడా చేయలేకపోయాయి. దీనితో పెనాల్టీ షూటౌట్‌ద్వారా విజేతను నిర్ణయించాలని అంపైర్లు నిర్ణయించారు. తన అవకాశాలు స్పెయిన్ ఉపయోగించుకోలేకపోయింది. అదే సమయంలో మొరాకోజట్టు మూడు గోల్స్‌చేసి క్వార్టర్స్‌కు దూసుకువెళ్లింది. ఫస్టాఫ్‌లో 80శాతం బంతిని స్పెయిన్ తన కంట్రోల్‌లోనే కొనసాగించింది. గోల్స్‌మాత్రం చేయలేదు. మొదటి ఆఫ్‌ను రెండుజట్లు గోల్‌లేకుండానే ముగించాయి. సెకండాఫ్‌ను కూడా స్పెయిన్‌జోరుగా ఆరంభించింది. డిఫెన్స్‌లోపడినా కూడా మొరాకో గట్టిగా పోరాడింది. దీనితో రెండుజట్లు గోల్స్‌చేయలేకపోయాయి.పెనాల్టీ షూటౌట్‌లోనే ఎక్కువ పోటీపెరిగింది. ఈషూటవుట్‌లో స్పెయిన్ తన అవకాశాలన్నీ చేజార్చుకుంది. అదేసమయంలోమొరాకో జట్టుమూడు గోల్స్‌చేసి 3:0తో విజయం సాధించింది. దీనితో ఫుట్‌బాల్ చరిత్రలో తొలిసారి మొరాకో జట్టు క్వార్టర్స్‌కు చేరింది.

# 16 యేళ్ల తర్వాత క్వార్టర్స్‌కు చేరిన పోర్చుగల్!



**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో మెగాస్టార్ క్రిస్టియానో రొనాల్డో ఆడుతున్న పోర్చుగల్ జట్టు క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరింది. రౌండాఫ్ 16 మ్యాచ్‌లో స్విట్జర్లాండ్‌ను ఎదుర్కొన్న ఆజట్టు ఏకంగా 6:1తేడాతోప్రత్యర్థిని చిత్తుచేసింది. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు ప్రత్యామ్నాయంగా దిగిన గోంకాలో రామోస్ ఈకప్‌పోటీల్లో తొలి హ్యాట్రిక్ సాధించాడు. గ్రూప్‌హెచ్‌లో రెండు విక్టరీలు సాధించిన పోర్చుగల్ చివరిగ్రూప్‌మ్యాచ్‌లో దక్షిణకొరియా చేతిలో ఓటమి పాలయింది. గ్రూప్ టాపర్‌గానే నాకౌట్స్‌చేరింది. అదేసమయంలో స్విస్ జట్టు కూడా రెండు వజియాలు ఒక ఓటమితో గ్రూప్‌జిలో రెండోస్థానంలో నిలిచి నాకౌట్స్ చేరింది. ఈ రెండుజట్లు బలంగానే కనిపించడంతో మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుందని భావించారు. కానీ పోర్చుగల్ విజృంభణతో మ్యాచ్ మొత్తం ఏకపక్షంగానే కొనసాగింది. మ్యాచ్ తొలి హాఫ్‌లో బాల్‌కోసం రెండుజట్లు గట్టిగానే ప్రయత్నించాయి. రొనాల్డో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన గోంకాలో రామోస్ తొలిగోల్‌సచేసి పోర్చుగల్‌కు ఆధిక్యం తెచ్చాడు. 2:0 ఆధిక్యంతో ఫస్టాఫ్ ముగిసింది. సెకండాఫ్‌నను కూడా పోర్చుగల్ దూకుడుగానే ముగించింది. ఆటమొదలయిన ఆరోనిమిషంలోనే రామోస్ మరోగోల్ తన ఖాతాలో వేసుకున్నాడు. తర్వాత రామోస్ అందించిన ఆసిస్ట్‌ను రాఫెల్ గురారో చక్కనిగోల్‌గా మలచడంతో పోర్చుగల్ 4:0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈసమయంలో స్విస్‌ప్లేయర్ మాన్యూల్ అంకాజీఒక గోల్‌చేసి స్విట్జర్లాండ్ అభిమానులకు ఊరటనిచ్చాడు. రామోస్ మరోగోల్‌చేయడంతోపాటుచివరిలో వచ్చిన రఫేల్ లియోకూడా గోల్‌చేయడంతో పోర్చుల్ 6:1తేడాతో స్విట్జర్లాండ్‌ను చిత్తుచేసింది. 16 ఏళ్ల తర్వాతప్రపంచకప్ క్వార్టర్స్‌కు చేరడం పోర్చుగల్‌కు ఇదే మొదటిసారి.

# వాణిజ్యం

# ఆర్‌బిఐ రెపోరేట్ల పెంపు

**ముంబై, డిసెంబరు 7:** వాణిజ్య వర్గాలు, విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సారి వడ్డీరేట్లను 35 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 6.25 శాతానికి చేరింది. సోమవారం ప్రారంభమైన ద్రవ్య పరపతి కమిటీ సమావేశ నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్ బుధవారం ప్రకటించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే సంకేతాలు కనిపించడం, ఆర్థిక వృద్ధి నెమ్మదించడంతో రేట్ల పెంపు వేగాన్ని ఈ సారి ఆర్‌బిఐ కొంత తగ్గించింది. తాజా పెంపుతో అన్ని రకాల రునాలు మరింత భారం కానున్నాయి. ప్రస్తుతం రెపోరేటు 2018 ఆగస్టు నాటి స్థాయికి చేరింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని శక్తికాంత దాస్ తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థ పటిష్టంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిర పరిస్థితులు నెలకొన్న ఈ తరుణంలో భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం మెరుగైన స్థాయిలో ఉందని తెలిపారు. ద్రవ్యోల్బణ కట్టడి



లక్ష్యంగా కేంద్ర బ్యాంకు రెపోరేటను ఇప్పటి వరకు ఈ యేడాది 225 పాయింట్లు పెంచింది. దీంతో మే నెలలో 4.4 శాతంగా ఉన్న కీలక వడ్డీరేటు ఇప్పుడు 6.25 శాతానికి చేరింది. ద్రవ్యోల్బణం మరికొంత నిర్దేశించిన కాలం 4శాతానికి ఎగువనే ఉండనుందని శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తగ్గుముఖం పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా తమ పోరాటం మాత్రం ఇంకా ఆగలేదని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం 6.7శాతానికి ఎగువనే ఉం టుందని అంచనా వేశారు. 2022 అక్టోబరు–డిసెంబరు త్రైమాసికంలో 6.6శాతం, 2023 జనవరి–మార్చిలో 5.9శాతం, ఏప్రిల్–జూన్‌లో 5శాతం, జులై–సెప్టెంబరులో 5.4 శాతంగా ఉంటుందని లెక్కగట్టారు.

# వివోకు భారత్ షాక్!

**చైనా, డిసెంబరు 7:** చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థ వివోకు ఎదురుదెబ్బ తగిలింది. దేశీయంగా తయారు చేసిన స్మార్ట్ ఫోన్‌లను విదేశాలకు తరలించే ప్రయత్నం చేస్తుండగా కేంద్ర అధికారులు వారం రోజుల పాటు శ్రమించి సుమారు 27 వేల ఫోన్‌ల రవాణాను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. వివో కమ్యూనికేషన్స టెక్నాలజీ సంస్థ భారత్‌లో స్మార్ట్ ఫోన్‌లను తయారు చేసి స్థానికంగా విక్రయిస్తుంది. అయితే తాజాగా వివో తయారు చేసిన ఆ స్మార్ట్‌ఫోన్‌లను, వాటి విలువను తక్కువగా చూపెట్టి దేశ సరిహద్దులు దాటిస్తున్నారంటూ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ ఇంటెలిజెన్స్ యూనిట్ విభాగానికి సమాచారం అందింది. సమాచారం అందుకు ఇంటెలిజెన్స్ పోలీసుల న్యూఢిల్లీ విమానాశ్ర




యంలో ఫోన్‌లను సరఫరా చేస్తున్న నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ ఫోన్‌ల విలువ దాదాపు 15 మిలియన్‌లని తేలింది. ఈ సందర్భంగా వివోపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఇండియా సెల్యూలర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఛైర్మన్ పంకజ్ మొహింద్రూ డిసెంబర్ 2న ఐటి శాఖకు చెందిన ఉన్నతాధికారులకు లేఖ రాశారంటూ బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కేంద్ర సంస్థలు తమ మెరుగైన పనితీరుతో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ వస్తువులు తయారీ, ఎగుమతులను ప్రోత్సహించేందుకు దోహదం చేస్తాయని అన్నారు. 2020 వేసవిలో సరిహద్దు వద్ద దేశాలు ఘర్షణ పడిన తర్వాత భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో ఈ యేడాది జులైలో ఇడి అధికారులు చైనా సంస్థ వివోతో పాటు ఇతర సంస్థలకు చెందిన కార్యాలయాలకు చెందిన 44 ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. అదే సమయంలో వివో మోసాలను ఇడి గుర్తించింది. పన్నుల ఎగవేతపై కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా, వివో ఫోన్‌లను ఇతర దేశాలకు తరలించడం విశేషం. వివో తన మొదటి బ్యాచ్ ఇండియా మేడ్ స్మార్ట్‌ఫోన్‌లను నవంబర్ ప్రారంభంలో సౌదీ అరేబియా, థాయిలాండ్‌వంటి మార్కెట్‌లకు ఎగుమతి చేసింది. అయితే తాజా స్నాగ్ ప్రపంచంలోని రెండో అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో వివోభవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది.

# ఐపిఓకు వైభవ్ జెమ్స్, కంకార్డ్ బయోటెక్

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** విశాఖ కేంద్రంగా కార్యకలాపాలు విస్తరించిన వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్‌తోపాటు రేర్ ఎంటర్‌ప్రైజెస్‌కు పెట్టుబడులున్న కంకార్డ్ బయోటెక్ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందుకు వీలుగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టులో కంకార్డ్, సెప్టెంబర్‌లో వైభవ్ సెబీకి ప్రాథమిక ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేశాయి. బంగారు ఆభరణాల విక్రేత వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లర్స్ పబ్లిక్ ఇష్యూకి సెబి అనుమతించింది. ఐపిఒలో భాగంగా కంపెనీ రూ.210 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీచేయనుంది. వీటికి జతగా ప్రమోటర్ సంస్థ గ్రంధి భారత మల్లికా రత్న కుమారి (హెచ్‌యూఎఫ్) 43 లక్షల షేర్లను ఆఫర్ చేయనున్నట్లు ప్రాస్పెక్టస్‌లో పేర్కొంది. ఈక్విటీ జారీ నిధులలో రూ.12 కోట్లను 8 కొత్త షోరూమ్‌ల ఏర్పాటుకు వినియోగించనుంది. రెండేళ్లపాటు ఇన్వెంటరీ కొనుగోలుకి మరో రూ.160 కోట్ల కేటాయించనుంది. సాధారణ కార్పొరేట్ అవసరాలకు కూడా నిధులను వెచ్చించనుంది. బంగారం, వజ్రాలు, ప్లాటినం, వెండి ఆభరణాలను కంపెనీ విక్రయిస్తోంది. అంతేకాకుండా విశేష బ్రాండు ద్వారా ప్రీమియం జ్యుయెల్లరీని అందిస్తోంది. అదేవిధంగా ఫెర్మంటేషన్ ఆధారిత బయోఫార్మాస్యూటికల్ ఎపిఐల తయారీ కంపెనీ కంకార్డ్ బయోటెక్ పబ్లిక్ ఇష్యూకి సెబి అనుమతించింది. ఐపిఒలో భాగంగా పిఇ సంస్థ క్వాడ్రియా కేపిటల్‌కు చెందిన హెలిక్స్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ రూ.2.09 కోట్లకుపైగా విలువైన షేర్లను విక్రయానికి ఉంచనుంది. కంకార్డ్‌లో దివంగత రాకేశ్ ఝున్‌ఝున్‌వాటా,




ఆయన భార్య రేఖ ఏర్పాటుచేసిన రేర్ ఎంటర్‌ప్రైజెస్‌కు కూడా పెట్టుబడులున్నాయి. కంపెనీ ముఖ్యంగా అంకాలజీ, యాంటీఫంగల్, యాంటీబ్యాక్టీరియల్ తదితర ప్రత్యేక విభాగాలలో కార్యకలాపాలు విస్తరించింది.

# మైక్రోసాఫ్ట్‌లో లక్షమందికి ఉద్యోగాలు

**హైదరాబాద్, డిసెంబరు 7:** టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఒక లక్షకుపైగా భారతీయ సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు నెలరోజుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఫ్యూచర్ రెడీ చాంపియన్స్ ఆఫ్ కోడ్ కార్యక్రమం కింద నెల రోజుల శిక్షణతో పాటు అభ్యర్థులను ధృవీకరించనుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న డెవలపర్ కమ్యూనిటీలతో ఆవిష్కరణల కేంద్రంగా భారత్ మారిందని మైక్రోసాఫ్ట్ ఇండియా కస్టమర్ సక్సెస్ ఇడి అపర్ణ గుప్త అన్నారు. దేశ వృద్ధిని నడిపించే సాంకేతికత




అభివృద్ధిలో డెవలపర్ల సృజనాత్మకత, ఆవిష్కరణ, అభిరుచిని మైక్రోసాఫ్ట్ గుర్తిస్తుందని చెప్పారు.

# తగ్గిన చైనా వాణిజ్య లావాదేవీలు

**బీజింగ్, డిసెంబరు 7:** చైనా వాణిజ్య కార్యకలాపాలు నవంబర్ నెల్లో గణనీయంగా తగ్గిపోయాయి. విదేశీ గిరాకీ తగ్గడంతో పాటు దేశీయంగా కరోనా కట్టడి నిమిత్తం అమలు చేస్తున్న కఠిన ఆంక్షల నేపథ్యంలో ఎగుమతులు, దిగుమతులు భారీగా పడిపోయాయి. నవంబరులో ఎగుమతులు 8.7 శాతం తగ్గి 296 బిలియన్ డాలర్లకు చేరినట్లు చైనా 'జనరల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ కస్టమ్' బుధవారం వెల్లడించింది. మహమ్మారిని అదుపులోకి తేవడంలో భాగంగా ఏప్రిల్‌లో తొలిసారి షాంఘైలో చైనా ప్రభుత్వం ఆంక్షల్ని అమలు చేసింది. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా వాటిని విస్తరిస్తూ వస్తోంది. దీంతో ఆర్థిక వ్యవస్థ క్రమంగా దిగజారుతూ వచ్చింది. ప్రస్తుతం వాణిజ్య కార్యకలాపాలు తొలిసారి కరోనా లాక్‌డౌన్‌లు అమలు చేసిన 2020 ఫిబ్రవరి స్థాయికి దిగజారాయి. క్రిస్మస్‌తో పాటు




హాలిడే సీజన్ నేపథ్యంలో సాధారణంగా నవంబరు నెలలో ఎగుమతులు భారీగా పెరుగుతాయి. దిగుమతులు కూడా 10.6శాతం తగ్గడంతో వాణిజ్య మిగులు 69.8 బిలియన్ డాలర్లకు కుంగింది. గత రెండేళ్లుగా చైనా నిర్మాణ రంగం సంక్షోభంలో ఉంది. దీంతో దేశీయంగా గిరాకీ తగ్గింది. అయినప్పటికీ విదేశీ ఆర్డర్లతో కంపెనీలు కళకళలాడాయి.

# నాలుగో రోజూ మార్కెట్లకు నష్టాలే

**ముంబై, డిసెంబరు 7:** రెట్ల పెంపు, వృద్ధి అంచనాల్లో కోత వంటి ఆర్‌బిఐ ప్రకటనల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆర్‌బిఐ ద్వైమాసిక నిర్ణయాలతో క్రమంగా దిగజారుతూ వచ్చాయి. దీంతో వరుసగా నాలుగు రోజులుగా నష్టాలను మూటగట్టుకున్నట్లయింది. ద్రవ్యోల్బణం మరికొంత కాలం కొనసాగనుందన్న ఆరబిఐ వ్యాఖ్యలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు కూడా సూచీలను కిందకు దిగజార్చాయి. చివరికి సెన్సెక్స్ 215.68 పాయింట్ల నష్టంతో 62,410.68 పాయింట్ల వద్ద స్థిర పడింది. నిఫ్టీ కూడా 82.25 పాయింట్లు క్షీణించి 18,560.50 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.46 రూపాయల వద్ద స్థిరపడింది. ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్ సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో వంటి షేర్లు క్షీణించాయి.



# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల సవరణ

**ముంబై, డిసెంబరు 7:** దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుగా కొనసాగుతూ వస్తున్న హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రుణరేట్లను పెంచుతూ కస్టమర్లకు షాకిచ్చింది. బ్యాంకు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రుణ గ్రహీతలపై ప్రతికూల ప్రభావం




పడుతుందని చెప్పుకోవచ్చు. బ్యాంకు నుంచి తీసుకునే వాటిపై ఎఫెక్ట్ ఉంటుంది. ఇంకా ఇప్పటికే బ్యాంకు నుంచి లోన్ తీసుకున్న వారిపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. దేశీయ కేంద్ర బ్యాంకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా తాజాగా కీలక పాలసీ రేటును పెంచేసింది. రెపోరేటును 35 బేసిస్ పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు కూడా ఇదే దారిలో నడిచింది. హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకు తాజాగా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటును పెంచేసింది. రేటు పెంపు బుధవారం నుంచే అమల్లోకి వచ్చింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం చూస్తే ఎంసిఎల్‌ఆర్ రేటు 10 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇది వరకు 8.2శాతంగా ఉన్న ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ ఇప్పుడు 8.3శాతానికి చేరింది. నెల రోజుల ఎంసిఎల్‌ఆర్ అయితే 8.25శాతం నుంచి 8.3శాతానికి పెరిగింది. మూడు నెలలు, ఆరు నెలల ఎంసిఎల్‌ఆర్ రేటును గమనిస్తే ఇవి వరుసగా 8.35శాతానికి, 8.45 శాతానికి చేరాయి. యేడాది ఎంసిఎల్‌ఆర్ అయితే 8.6శాతానికి పెరిగింది. రెండేళ్ల ఎంసిఎల్‌ఆర్ 8.7శాతానికి చేరింది. మూడేళ్ల ఎంసిఎల్‌ఆర్ 8.8శాతంగా ఉంది. ఇది వరకు ఈ రేటు 8.75శాతంగా ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.